


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 6 జనవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 77

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం తదియ ఏ.11.34, ఆశ్లేష సా.4.12, వర్జ్యం తె.4.08 నుండి 5.43 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.31 వరకు తిరిగి రా.10.47 నుంచి 11.39 వరకు

## సర్‌పై అవసరమైతే
# సుప్రీంకు

- ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మమతా బెనర్జీ మండిపాటు
- సర్ ప్రక్రియను అమానవీయ ప్రవర్తన అని ఆగ్రహం
- గంగసాగర్, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం హర్షణీయం

బంగాల్లో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై) మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. సర్ ప్రక్రియను అమానవీయ ప్రవర్తనగా అభివర్ణించిన ఆమె, దీనిపై కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. అధికారుల వేధింపులు, భయంతో అనేక మంది మరణించడంతో పాటు ఆస్పత్రి పాలవుతున్నట్లు చెప్పారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మురిగంగాలో వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.



6లో

## అసెంబ్లీలో
# మేడారం సందడి

- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లుతోపాటు పలువురు మంత్రులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సరేఖ



2లో

తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్కఉసారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని మంత్రులు కోరారు.

## పోలవరం-నల్లమలను
# వ్యతిరేకిస్తున్నాం



2లో

పోలవరం-నల్లమల సాగర్‌ను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోలవరం-నల్లమల.. ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్టు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది. పోలవరం-నల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించాం.

# ఆశీర్వదించండి

- తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది
- వచ్చే ఎన్నికల్లో జాగృతి పోటీ చేస్తుంది
- విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా : మండలిలో కవిత



7లో

## వికసిత్ భారత్‌లో రేప్ కేసు
# నిందితులకు బెయిల్

వివరాలు-6లో



## ట్రంప్-మోడీ ఆలింగనం
# దేశానికి ఏం లాభం?

బలవంతపు కౌగిలింతలు, ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం

6లో

## విద్యుత్ శాఖలో చాలా
# సంస్కరణలు

- అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్
- పీఎం కుసుమ్‌కు రైతులు ఆసక్తి చూపించడం లేదు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2లో

రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కేరళతో పోటీ పడేలా
## తెలంగాణను తీర్చిదిద్దుతాం



2లో

- రానున్న రోజుల్లో పర్యాటకంలో కొత్తపుంతలు
- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి - సంక్షేమ పథకమే కాదు
# సామాజిక విప్లవం

- దీని వల్ల 20కిపైగా వ్యాపార రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నాం
- మహిళలు ఆర్థికంగా బలపడాలన్నదే సర్కార్ లక్ష్యం
- శాసన సభలో మంత్రి సీతక్క



2లో

తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు మహిళా సాధికారతకు, ప్రజా సంక్షమానికి గొప్ప ఉదాహరణ గా నిలుస్తున్నాయని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంచి సీతక్క సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవం, సమానత్వం లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఈ రోజు ఒక సంక్షమ పథకం కాదూ ఒక సామాజిక విప్లవంగా ముందుకు సాగుతోంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇక మీ ఆటలు
# సాగవు




3లో

- రాజ్యం మాదే..రాజ్యాధికారంలో మేజర్ వాటా మాదే
- బీసీల్లో చైతన్యం వచ్చింది తస్మాత్ జాగ్రత్త
- దీనిని పాలక, ప్రతిపక్షాలు గుర్తించడం బీసీల విజయమే
- బీసీల అభివృద్ధకి అడుగడుగునా అడ్డంకులే ఎందుకు
- జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య

## నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ
# పనులు వేగవంతం

- రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను మంత్రి కోమటిరెడ్డి పర్యవేక్షణ
- భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష
- వేగవంతం చేయాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌కు ఆదేశాలు



2లో

గోషామహల్‌లో నిర్మిస్తున్న నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 56 నిర్మాణాలను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిగా తొలగించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

## సంక్షేమానికి పెద్ద పీఠ
# వేస్తున్నాం

- గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షోభం వల్లే ఇబ్బందులు
- బీసీల అభివృద్ధికి రూ.11వేల కోట్లు కేటాయించగా..రూ.2,400 కోట్లు ఖర్చు
- గతంలో 300 మందికి ఇచ్చే విదేశీ విద్య స్కాలర్‌షిప్‌లు ఇప్పుడు 700 మందికి ఇస్తున్నాం
- శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పారు.



2లో




# విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు

● అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ● పీఎం కుసుమ్‌నకు రైతులు ఆసక్తి చూపించడం లేదు ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు.

పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు.

స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు.

'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 ఎస్పీడిసిఎల్ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు



# ఇందిరా మహిళా శక్తి

● ఇది సంక్షమ పథకమే కాదు ఒక సామాజిక విప్లవం ● దీని వల్ల 20కి పైగా వ్యాపార రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నాం ● మహిళలు ఆర్థికంగా బలపడాలన్నదే సర్కార్ లక్ష్యం ● శాసన సభలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు మహిళా సాధికారతకు, ప్రజా సంక్షమానికి గొప్ప ఉదాహరణ గా నిలుస్తున్నాయని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సీతక్క సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవం, సమానత్వం లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఈ రోజు ఒక సంక్షమ పథకం కాదౌ ఒక సామాజిక విప్లవంగా ముందుకు సాగుతోంది.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా 20కి పైగా వ్యాపార రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తూ, మా ప్రభుత్వం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. మహిళలు కేవలం సహాయకులుగా కాదౌ నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలన్నదే మా ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు తక్కువ ధరల్లో రుచికరమైన ఆహారం అందించే కేంద్రాలుగానే కాకుండా, మహిళల జీవితాల్లో వెలుగులు నింపే సాధనాలుగా మారాయి. ఎన్ని ఫైవ్‌స్టార్ హొటళ్ళు ఉన్నాౌఅమ్మ చేతి రుచి ఎక్కడా దొరకదు. అదే రుచి, అదే మమకారంతో వంటకాలు అందించేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వేదికలుగా నిలుస్తున్నాయి. రుచి, శుచి మాత్రమే కాదౌ మహిళల ఆత్మవిశ్వాసానికి, ఆత్మగౌరవానికి ఇవి ప్రతీకలుగా మారాయి. పాలనకు గుండెకాయ లాంటి డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదలైన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ప్రస్థానరౌఈ రోజు ఒక ఉద్యమంలా మారుమూల ప్రాంతాల వరకూ విస్తరిస్తోంది. కలెక్టరేట్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, పర్యాటక కేంద్రాలు, రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లు ప్రజలకు సేవలందిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 250 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మహిళలు నాణ్యమైన సేవలు అందించాలంటే శిక్షణ అవసరం. అందుకే క్యాంటీన్ల కోసం అవసరమైన షెఫ్ శిక్షణ, క్యాంటీన్ నిర్వహణపై ఒక్కొక్కరికి 22 వేల 300 రూపాయల (రూ.22,300) వ్యయంతో, మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు 10 రోజుల పాటు హైదరాబాద్‌లోని జాతీయ పర్యాటక, ఆతిథ్య నిర్వహణ సంస్థ (నిథం) ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు కోసం అవసరమైన పెట్టుబడిని రుణాల రూపంలో అందిస్తున్నాం. అత్యవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు, ప్రభుత్వ సంస్థల్లో ఉచితంగా స్థలాన్ని కేటాయిస్తున్నాం. దీంతో అద్దెలు, అప్పుల భారం లేకుండాౌ అక్కచెల్లెమ్మలు ధైర్యంగా తమ వ్యాపారాలను నిర్వహించగలుగుతున్నారు. ఈ క్యాంటీన్ల నిర్వహణను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించడం ద్వారా, వేలాది మహిళలకు ఉపాధి లభిస్తోంది. వంటగదిలో వారి నైపుణ్యాలకు గుర్తింపు లభించడంతో పాటు, స్థిరమైన ఆదాయం కూడా అందుతోంది. అనేక మంది అమహిళలు తొలిసారి స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతూ, కుటుంబ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో శుభ్రత, నాణ్యత, పోషక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. తక్కువ ధరలో రుచికరమైన, పోషకాహార భోజనం లభించడం వల్ల సామాన్యులు, విద్యార్థులు, పర్యాటకులు ఈ క్యాంటీన్లపై పూర్తి విశ్వాసం పెంచుకున్నారు. రోజూ వేల మందికి అందుబాటు ధరల్లో ఆకలి తీర్చే కేంద్రాలుగా ఇవి మారాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జీవన వ్యయం పెరుగుతున్న ఈ సమయంలోౌఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు పేదల జీవితాల్లో పెద్ద ఊరటగా నిలుస్తున్నాయి. మహిళా సాధికారత, ప్రజా సంక్షమం అనే రెండు లక్ష్యలను ఒకేసారి సాధిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు తెలంగాణ ప్రభుత్వ సంక్షమ పాలనకు స్పష్టమైన ప్రతీక గా నిలుస్తున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ఇవి మరిన్ని ప్రాంతాలకు విస్తరించి, మరింత మంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ, పేద ప్రజల ఆకలి తీరుస్తాయని మేము బలంగా నమ్ముతున్నాం. మహిళల అభివృద్దే దేశ అభివృద్ధి అన్న భారత రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ మహిళల ఆర్థిక బలోపేతం కోసం మా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది. మహిళ శక్తి ముందుకు సాగితే.. తెలంగాణ మరింత బలంగా నిలుస్తుంది. అదే మా ప్రభుత్వ సంకల్పం. అవసరం ఉన్న ప్రతిచోట ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తాం. నిన్ననే మేడారంలో వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మేడారంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# సంక్షమానికి పెద్ద పీఠ వేస్తున్నాం

● గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షభం వల్లే ఇబ్బందులు ● బీసీల అభివృద్ధికి రూ.11వేలు కోట్లు కేటాయించగా.. రూ.2,400కోట్లు ఖర్చు ● గతంలో 300 మందికి ఇచ్చేవిదేశీ విద్య స్కాలర్షిప్‌లు ఇప్పుడు 700 మందికి ఇస్తున్నాం ● శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం శాసన మండలిలో లిఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పారు. బలహీన వర్గాలకు సంబంధించి రూ.11 వేల కోట్లు కేటాయించినప్పటికీ రూ.2400 కోట్లు ఖర్చు అయింది.. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షభం వల్లే ఇప్పుడు ఇబ్బందులు ఉన్నాయి. దానిని అధిగమిస్తూ మిగిలిన పథకాలు కార్యక్రమాలు అమలు జరుగుతుంది. విదేశీ విద్య స్కాలర్షిప్ లు గతంలో 300 మందికి ఇచ్చేది ఇప్పుడు 700 మందికి ఇస్తున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వారికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. 100 నియోజకవర్గాల్లో ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు ఖర్చు చేస్తూ నిర్మాణం జరుగుతుంది. ఇందులో బలహీన వర్గాలకు సంబంధించి దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుడానికి రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చాం.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఇంకా అమలు చేయలేదు. గత 10 సంవత్సరాల్లో కనీసం 2400 కోట్లు ఖర్చు కూడా చేయలేదు. బలహీన వర్గాల సంబంధించిన కార్యాచరణ ,కార్యక్రమాల అమలు సంబంధించి బలహీన వర్గాల ప్రజా ప్రతినిధుల తో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. ఇంక్లూజీవ్ గ్రోత్ లో బలహీన వర్గాలది కీలక పాత్ర ఉంది. కళ్యాణ లక్ష్మ లబ్ధిదారులకు చెక్కులు అందించడం లో ఆలస్యం కావడం లేదు. జిల్లాల్లో కొంత వెరిఫికేషన్ ఆలస్యం అవుతుంది.. గ్రీన్ ఛానెల్ ద్వారా చెక్కులు అందిస్తున్నాం. గీతా వృత్తిదారులకు కాటమయ్య 10 వేల చొప్పున మూడు దశల్లో కిట్స్ అందించాం. బలహీన వర్గాల విద్య , ఉపాధి , రాజకీయ అవకాశాలు మెరుగుపర్చడానికి కుల సర్వే చేశాం.. అందులో నివేదిక ద్వారా అభివృద్ధి చేసుకుంటాం. విద్య పటిష్టంగా ఉంటేనే ఆ కుటుంబం సమాజం అభివృద్ధి జరుగుతుంది. గతంలో మెస్ చార్జీలు, అద్దె భవనాల పేమెంట్ ఆలస్యమెయ్యేది. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడానికి ఇప్పుడు మేము మెస్ చార్జీలు పెంచాం.. గురుకులాల హాస్టల్ అద్దెలు కూడా గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లిస్తున్నాం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించి ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బిల్లుల చెల్లింపు ఎక్కడ ఆలస్యం లేదని మంత్రి పొన్నం వివరణ ఇచ్చారు.

అలాగే ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, బండా ప్రకాష్ ,అంజిరెడ్డి లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం ఇచ్చారు. బలహీన వర్గాల అభివృద్ధికి న్యాయం చేయాలనే సంకల్పంతో పోతున్నాం. విదేశీ విద్య స్కాలర్షిప్ లు పెంచాం.. గత ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేసినప్పటికీ భవనాలు నిర్మించలేదు. వాటికి కిరాయి కట్టలేక ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడింది..

ఎప్పటికప్పుడు అద్దె చెల్లిస్తున్నాం.. విద్యార్థులకు 40 మెస్ చార్జీలు పెంచి అమలు చేస్తున్నాం వారికి నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. కాస్మొటిక్ చార్జీలను పెంచాం. బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తాం.. వాటికి కేటాయించిన నిధులు ఖర్చు చేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో బీసీ మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుడానికి కుట్టు మిషన్ లు అందిస్తాం.. ఇటీవల మధిర లో పైలెట్ ప్రాజెక్ట్ గా బీసీ మహిళలకు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పన జరిగింది.. త్వరలోనే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం.

ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి లను అహ్వానించి బీసీ ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తాం. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి బీజేపీ సభ్యులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.. బలహీన వర్గాలకు విద్యా ,ఉపాధి రాజకీయాల్లో న్యాయం జరుగుతుంది. కేంద్రంలో బలహీన వర్గాల మంత్రిత్వ శాఖ లేదు..అక్కడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న. ఒక ఎంజేపి లోనే లక్ష 50 వేల మంది చదువుతున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు లలో 10 లక్షల మంది విద్యార్థుల వరకు చదువుతున్నారు. బలహీన వర్గాలకు సంబంధించి ఏ కార్యక్రమం తీసుకోవాలన్న ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా కార్యాచరణ తీసుకుంటుంది అని మంత్రి పొన్నం ప్రబాకర్ తెలియజేశారు.

# నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం

● రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను మంత్రి కోమటిరెడ్డి పర్యవేక్షణ ● భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష ● వేగవంతం చేయాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌కు ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గోషామహల్‌లో నిర్మిస్తున్న నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని క్షత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 56 నిర్మాణాలను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిగా తొలగించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. దీనివల్ల ఆసుపత్రి నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతాయని వెల్లడించారు. ఇంతకు ముందు పోలీస్ శాఖ పరిధిలో ఉండి, అనంతరం వైద్య విద్యా సంచాలకత్వ శాఖ (డీఎంఈ)కి బదిలీ అయిన భూమికి సంబంధించి భూఉపయోగ మార్పు అంశంలో, ఎంఏ అండ్ యూడీ శాఖ నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) జారీ పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించారు. ప్రాజెక్టు కన్సల్టెంట్లు, 2026 జనవరి 10 నాటికి పూర్తి డ్రాయింగుల షెడ్యూల్‌ను సమర్పిస్తామని, ఆమోదించిన కాలపరిమితి ప్రకారం పనులు కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ఉ కాడ్ శాఖ సమర్పించిన ప్రస్తుత నాలా డిజైన్‌ను సమీక్షించిన అనంతరం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు వెంటనే పనులు ప్రారంభించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రోడ్డు మౌలిక సదుపాయాల విషయంలో ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబీ)కు తక్షణమే డిజైన్ సిద్ధం చేయాలని, ఆసుపత్రి ప్రవేశ రోడ్డులో ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన మ్యాన్‌హోల్‌ను సరిచేయాలని, పరిసర రోడ్ల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ వేగంగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను సమాంతరంగా చేపట్టాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

## రూ. 200 కోట్లతో మేడారం ఆధునీకరణ

● 200 సంవత్సరాలు నిలిచేలా రాతి కట్టడాలు
● కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు
● రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాలైన సమ్మక సారలమ్మ జాతర నేపథ్యంలో సుమారు 200 కోట్ల రూపాయిలకు పైగా ఖర్చుతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఇప్పటికీ దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం శాసనమండలిలో ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ .. కనీసం 200 సంవత్సరాలకు పైగా నిలిచేలా రాతి కట్టడాలతో ఆధునీకరణపనులు చేపట్టామని వివరించారు. ఈ మేడారం చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటికే ఆధునీకరణ పనుల కోసం 29 ఎకరాల భూమిని అధికారికంగా సేకరించామని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మరో 63 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించామని వెల్లడించారు. ఈనెల 29 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## కేరళతో పోటీ పడేలా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం

● రానున్న రోజుల్లో పర్యాటకంలో కొత్తపుంతలు ● శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, పాయల శంకర్, మీర్ జుల్ఫికర్ అలీ అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అనుకున్న రీతిలో పర్యాటకం అభివృద్ధి చెందలేకపోయిందని, రాష్ట్రంలో గతంలో పర్యాటక విధానం అంటూ లేకపోడవంతో ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నూతన పర్యాటక విధానాన్ని 2025-2030 తీసుకువచ్చామని వెల్లడించారు. పర్యాటక రంగాన్ని పీపీపీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్శించేందుకు రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదంలు భాగంగానే టూరిజం కానక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని, అనూహ్య స్పందన వచ్చిందని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆ రంగం వాటాను పెంచడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం నిబద్ధతో పని చేస్తుందని స్పష్టం చేశారు.

కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. కౌలస్ కోట, నాగన్నమెట్ల బావి అభివద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయం, డిచ్ పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి పర్యాటక పరంగా ఉన్న అవకాశాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేస్తాం. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియా టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సారెస్పీ రిజర్వాయర్ లో బోటింగ్ సదుపాయం, హరిత హోటల్ పునరుద్ధరణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.

ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని దేశంలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.

## పోలవరం-నల్లమలను వ్యతిరేకిస్తున్నాం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పోలవరం-నల్లమల సాగర్‌ను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోలవరం-నల్లమల.. ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్లు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది. పోలవరం-నల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించాం. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. రిట్ పిటిషన్‌లో కాదు, సూట్ పిటిషన్‌లో రావాలని మాకు సుప్రీంకోర్టు సూచించింది. వచ్చే విచారణకు నేను స్వయంగా హాజరవుతా. ఈ కేసులో స్టే ఇవ్వాలని కోర్టును కోరుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగింది. గతంలో ఆగి ఉండే భారాస ప్రభుత్వం ఎందుకు చెప్పలేదు? అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసింది. పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం తెచ్చారు"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## టీసీసీ పరీక్షల తేదీలు విడుదల

### జనవరి 10 నుంచి 13 వరకు పరీక్షలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ టెక్నికల్ సర్టిఫైట్ కోర్సు (టీసీసీ) పరీక్షల తేదీలు విడుదలయ్యాయి. తాజా ప్రకటన మేరకు ఈ పరీక్షలు జనవరి 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ పీవీ శ్రీహరి ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టిక్కట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన సూచించారు. అభ్యర్థులు ఈ మేరకు హాల్ టిక్కట్లను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.

## అసెంబ్లీలో మేడారం సందడి

● సీఎం రేవంత్, డి.సీఎం మల్లుతోపాటు పలువురు మంత్రులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సరేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్కఉసారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని మంత్రులు కోరారు.

ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. ఈ నెల 19న సమ్మక్కఉసారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు.

సరికొత్తగా అభివృద్ధి చేసిన మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా, పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మితమవుతోంది. సమ్మక్కఉసారలమ్మల త్యాగాలు, ఆదివాసీల చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసి సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం ముస్తాబైంది. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు మేడారాన్ని దర్శించుకుంటున్న నేపథ్యంలో, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రముఖులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అధికారికంగా అందజేశారు. ఆహ్వానం అందుకున్న ప్రముఖులు ఆదివాసి అతిపెద్ద జాతరకు తప్పకుండా హాజరవుతామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోంది

● బీఆర్ఎస్ బాటలోనే కొనసాగుతుంది
● జాతీయ నాయకత్వం సూచనతో కాంగ్రెస్‌పై బీజేపీ పోరాటం చేస్తుంది
● పతాధికారుల సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు నిర్వహించారు
● బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని, బిఆర్ఎస్ బాటలోనే కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్ రావు అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై, రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా దిశానిర్దేశం చేయడం చేశారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు తెలిపారు సోమవారం ఆయన బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ ముఖ్యంగా పాల్గొని, పార్టీ కార్యాచరణపై స్పష్టమైన మార్గనిర్దేశనం చేశారన్నారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ నాయకత్వం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడంతో పాటు, రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు, అలాగే జీహెచ్ఎంసీ విస్తరణ అనంతరం జరగబోయే ఎన్నికలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ప్రతి మున్సిపల్ ఏరియాలో ఇంచార్జ్‌లను నియమిస్తూ, ఎన్నికల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగినట్లుగానే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కమీషన్ల పాలన, ప్రజావ్యతిరేక విధానాలతో ముందుకు సాగుతోంది. ఈ విషయాలన్నింటినీ ప్రజల్లో స్పష్టంగా వివరించేలా, బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీతో పాటు జీవనోపాధిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) యాక్ట్2025పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వక్రీకరణ ప్రచారాన్ని తిప్పికొట్టాలని, ఆ పథకానికి సంబంధించిన వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక మీ ఆటలు సాగవు



● రాజ్యం మాదే..రాజ్యాధికారంలో వాటా మాదే ● బీసీల్లో చైతన్యం వచ్చింది తస్మాత్ జాగ్రత్త
● దీనిని పాలక, ప్రతిపక్షాలు గుర్తించడం బీసీల విజయమే ● బీసీల అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులే ఎందుకు?
● ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ లేదు..బీసీలకు ఎందుకు? ● బీసీలకు అన్ని రంగాల్లో వాటా ఇవ్వాల్సిందే
● పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి.. బీసీలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
● జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీసీల్లో చైతన్యం వచ్చిందని, దీనిని పాలక, ప్రతిపక్షలు గుర్తించడం బీసీల విజయమే అని జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఇక అగ్రకుల పాలకుల ఆటలు సాగవని, రాజ్యం మాదే..రాజ్యాధికారంలో వాటా మాదే అని స్పష్టం చేశారు. సోమవారం బషీర్‌బాగ్‌లో బీసీ ఉద్యోగుల సమావేశం జరిగింది. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న వరంగల్ తెలంగాణా విద్యుత్ బీసీ ఉద్యోగుల సదస్సు జరుగుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశానికి సంఘం అధ్యక్షులు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేసారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోదాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్దమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది.

అన్ని వైపుల నుంచి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని బలమైన సిఫార్సులున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధనను ఎత్తి వేయాలని డిమాన్ చేశారు. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి/ ఎస్టీ/ వికలాంగులు, ఎన్‌సిసి/ మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు? రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి. లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారం లో ఈ వర్గాల సామజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం–పర్థం లేని క్రిమిలేయర్ బి.సి. లకే ఎందుకు కల్పించడం అర్థం ఉందా!యని ప్రశ్నించారు. ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా? ప్రభుత్వాలు ఇంత చిన్న విషయం లో కూడా బి.సి లకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాజ్యాంగాన్ని సవరించాలి. బీసీలకు చట్టసభలైన అసెంబ్లీల్లో మరియు లోక సభలో 50% రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించాలి. బీసీలకు ఉద్యోగ, విద్యా రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలి. కేంద్రంలో బీసీ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.

బీసీ కులాలకు రాజ్యాంగ సవరణ ద్వారా జనాభా దామాషా పద్ధతిలో బడ్జెట్ ను కేటాయించాలి. జూన్ 2, 2014 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కార్పించాలి. మెరిట్ ప్రాతిపదికన సీనియారిటీలను ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన జెఎల్ఎం, ఏఈ, సబ్ ఇంజనీర్, జేఏవో, మిస్ట్, జూనియర్ అసిస్టెంట్ తదితర ఫీడర్ పోస్టుల అడ్‌హాక్ పదోన్నతులు సమీక్షించి రెగ్యులర్ పదోన్నతులు కల్పించాలి.

విద్యుత్ సంస్థల్లో 1999 నుండి 2004 వరకు ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచెయ్యాలి. విద్యుత్ సంస్థల్లో సుమారుగా 24 వేల మంది ఉద్యోగులను ఆర్టిజన్లుగా కొనసాగిస్తున్నారు వీరికి అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలి. విద్యుత్ సంస్థల్లో తేది:01-06-2023 నుండి చేరుతున్న ఉద్యోగులకు ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 15% సీలింగును ఎత్తివేసి వాస్తవ బేసిక్ ఉ డిఏ లపై ఈపీఎఫ్ సంస్థలో జమచేయ్యాలి అని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## నెలాఖరులోగా 10 సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన


● మూడు దశల్లో 94 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు
● శాసనమండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమర్ధవంతంగా సులువుగా పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసన మండలిలో సోమవారం నాడు ఎమ్మెల్సీ ఎ. వి. ఎన్ రెడ్డి గారు అడిగిన ప్రశ్న కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా జవాబు ఇచ్చారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించే పరిస్థితికి తెరదించుతున్నాం. సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వ్యవస్థ వలన అవినీతికి అడ్డుకట్టపడుతుంది. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను 94 అద్దె భవనాల్లో 50 ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడు దశల్లో వీటికి శాశ్వత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అత్యాధునికంగా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తున్నాం. మొదటి దశలో ఔటర్ రింగ్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి సమీకృత సబ్ రిజిస్ట్రార్ భవనాలు నిర్మిస్తున్నాం. ఈ 39 సబ్ రిజిస్టర్ కార్యాలయాల నుంచి 69 శాతం ఆదాయం వస్తుంది. గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) (ఆర్వో రంగారెడ్డి, గండిపేట్, శేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్) క్లస్టర్ గా విభజించడం జరిగింది, ఈ భవనానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నెల చివరి నాటికి మిగిలిన 10 సమీకృత భవనాలకు కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ప్రభుత్వ తరపున ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రైవేట్ బిల్డర్స్ ఈ భవనాలను నిర్మించేలా ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. ఒక్కో సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మూడు నుంచి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. రెండో దశలో జిల్లా కేంద్రాలలో, మూడోదశలో నియోజకవర్గాలలో భవనాలను నిర్మిస్తాం. మొదటి ఐదు సంవత్సరాలు ఈ భవనాల ను నిర్మించిన సంస్థ మెయింటెనెన్స్ చేస్తుందని ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా ఖర్చు కూడా లేదు. స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయం కూడా చాలావరకు తగ్గిందని ఒక్కో డాక్యుమెంట్కు 18 నుచి 21 నిమిషాల్లోనే పూర్తవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

### ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు
## ఏజెన్సీ విధానం రద్దు చేయాలి

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని కలిసిన జేపీసీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ఏజెన్సీ విధానం రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ని రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జేపీసీ చైర్మన్ మరియు అధ్యక్షులు పులి లక్ష్మయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ మమ్మద్, బాలకృష్ణారెడ్డి, అసోసియేటివ్ ప్రెసిడెంట్ గడ్డం జగదీష్ లు విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న రెండు లక్షల పైచిలుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలపై మునుముందు చేపట్టే ఉద్యమాలు, సమావేశాలపై కార్యాచరణ రూపొందించీ విన్నవిస్తామని చెప్పారు..రానున్న రోజుల్లో అందరూ ఒక్క తాటిపైకి వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని, . ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఫిబ్రవరి నెలలో రాష్ట్ర జేపీసీ బృందం ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్ర జేపీసీ నాయకత్వంలో ఐక్య పోరాటంతోనే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కులు సాధ్యమవుతుందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జేపీసీ చైర్మన్ మరియు అధ్యక్షులు పులి లక్ష్మయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ మమ్మద్ ఎమ్మెల్యేను కోరారు. కాగా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.

## విద్యుత్ కాంట్రాక్టర్ల సమస్యలు ప్రభుత్వానికి తెలుపుతాం

టిజి ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ కాంట్రాక్టర్ల సమస్యలు ప్రభుత్వానికి తెలుపుతాం అని టిజి ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ అన్నారు. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అయనును కలిసి వినతిపత్రం అంధజెసి నూతన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపి కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చలు జరిపారు. విద్యుత్ ఉద్యోగుల నియామకాల్లో సంస్కరణలు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోన విషయం తెలిసిందే. నూతన భర్తీ విధానాన్ని రూపొందించాలని ఇప్పటికే మొత్తం 4 విద్యుత్ సంస్థల (జెన్‌కో, ట్రాన్స్‌కో, రెండు డిస్కంలు) యాజమాన్యాలను ఆదేశించింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంబంధం లేకుండా ఈ సంస్థలు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీచేసి సొంతంగా ఉద్యోగాలను భర్తీ చేసుకునే విధానం ప్రస్తుతం కొనసాగుతోంది. దీనివల్ల సమస్యలు వస్తుండటంతో 4 సంస్థల ఉద్యోగాలకు కామన్ నోటిఫికేషన్ ఇవ్వాలని భావిస్తున్నారు. ముఖ్యంగా ఎల్సీల పైన, ఓసిలపైన సుదీర్ఘమైన అదేవిధంగా పెండింగ్‌లోని సమస్యల పైన తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ చర్చించింది. అనంతరం కమర్షియల్ డైరెక్టర్ చక్రపాణి ని కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వివిధ అంశాల పైన, కాంట్రాక్టర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చలు జరిపినట్టు తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు. జి సి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలూరు మహేందర్, చిన్న పుల్లారావు. రాష్ట్ర సలాదారుడు రాజు మహారాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కనుక చారి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ కుమార్. ఎం శ్రీనివాస్ రావు. శ్రీనివాసరావు. సురేష్, తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు, తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డ్ మాజీ సభ్యులు నక్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు ఎల్ ఐజి ఫ్లాట్లకు భారీ డిమాండ్



● గచ్చిబౌలిలో 111 ఫ్లాట్లకు 2685 దరఖాస్తులు
● ఫ్లాట్ల కేటాయింపునకు మంగళవారం లాటరీ నిర్వహణ ● యూట్యూబ్ ఇతర మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం
● స్థలాభావం రీత్యా లాటరీ కేంద్రంలోకి ప్రజలకు నో ఎంట్రీ ● హౌసింగ్ బోర్డు

హైదరాబాద్ , జనవరి 5ః అల్పాదాయ (ఎల్ ఐ జి ) వర్గాల కోసం హౌసింగ్ బోర్డు ప్రత్యేకంగా కేటాయించిన వివిధ ప్రాంతాల్లోని ఫ్లాట్ల కొనుగోలుకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. హైదరాబాద్ , వరంగల్, ఖమ్మం ప్రాంతాల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించిన ఫ్లాట్లను ఎల్ ఐ జి వర్గాలకు (6 లక్షల వార్షికాదాయం ఉన్న ప్రజల కోసం) విక్రయించడానికి, ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ హౌసింగ్ బోర్డు డిసెంబ ర్ 16 వ తేదీననోటిఫికేషన్ ఇచ్చింది. 3 వ తేదీ సాయంత్రం వరకు మొత్తం 3.096 దరఖాస్తులు వచ్చాయి.

ఒక్క హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని వివిధ అపార్ట్ మెంట్ లలో ఉన్న 111 ఫ్లాట్ల కోసం 2685 దరఖాస్తులు వచ్చాయి. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రాజెక్టులోని ఫ్లాట్ల కూడా 388 దరఖాస్తులు వచ్చాయి. కాగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఖమ్మం లోని ఫ్లాట్లకు దరఖాస్తుల స్వీకరణ తేదీని 8 వ తేదీ వరకు పొడిగించారు. వీటికి సంబంధించిన లాటరీ ప్రక్రయను పూర్తి పాదర్శకంగా నిర్వహించడానికి హౌసింగ్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. 6 వ తేదీన హైదరాబాద్, 8 వ తేదీన వరంగల్ , 10 వ తేదీన ఖమ్మం ప్రాంతంలోని ఫ్లాట్ల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని హౌసింగ్ బోర్డు ప్రజా సంబంధాల అధికారి (పిఆర్ ఓ) వి.వాసు ఒక ప్రకటనలో తెలిపారు.

గచ్చిబౌలిలో లాటరీ నిర్వహణ ప్రత్యక్ష ప్రసారం – కేంద్రంలోకి ప్రజలకు నో ఎంట్రీ హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీని నిర్మిత కేంద్ర వద్ద ముందుగా ప్రకటించినట్లుగానే జనవరి 6 వ తేదీన మంగళవారం నాడు ఉదయం , మధ్యాహ్నం రెండు విడతల్లో నిర్వహించున్నారు. ఉదయం పూట రాంకీ ప్రాజ క్టులోని 76 ఫ్లాట్లకు, మధ్యాహ్నం వసంత ప్రాజెక్టు లోని 35 ఫ్లాట్లకు ఈ లాటరీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఈ ఫ్లాట్ల కొనుగోలుకు భారీగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో, దరఖాస్తు దారులు, లాటరీ ప్రక్రియ చూడటానికి రావద్దనీ, ఈ ప్రక్రయ మొత్తం ఆన్ లైన్ లోనూ, యూట్యూబ్ తదితర మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లుగా హౌసింగ్ బోర్డు పిఆ ర్ ఒ ఒక ప్రకటనలో తెలిపారు.

అనూహ్యంగా, ఒక్కో ఫ్లాట్ కు సగటున 25 మంది వరకు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి లాటరీ నిర్వహించే ప్రాంగణంలోని స్థలాభావం,భద్రతా కారణాల రీత్యా లాటరీ ప్రక్రియ కు ప్రజలను అనుమతించబోవడం లేదని పిఆర్ వో వాసు తెలిపారు.

అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించే లాటరీ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేయడం తోపాటు, ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డు కూడా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంతే కాకుండా నిర్మిత కేంద్ర ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా లాటరీ నిర్వహణ ను చూడవచ్చని వివరించారు. దరఖాస్తులు దారులు లాటరీ ప్రక్రియను యూట్యూబ్ లింక్ ద్వారాను ఇతరత్రా మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూడవచ్చని , ఈలాటరీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు దరఖాస్తు దారులు సహకరించాలని ఆయ.న విజ్ఞప్తి చేశారు.

## భూభారతిలో హద్దులు గుర్తించే బాధ్యత లైసెన్స్ సర్వేయర్లకే

● మరో అడుగుతో ముందుకు సాగిన భూసమస్యల పరిష్కార ప్రక్రియ
● కొత్త చట్టం ప్రకారం సర్వేయర్లను నియమించిన ప్రభుత్వం ● రోవర్ పరికరాలతో సర్వే చేయనున్న లైసెన్స్ సర్వేయర్లు



హైదరాబాద్ : తెలంగాణ భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో భూసమస్యల పరిష్కార ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడనుంది. ఈ ఏడాదిలో భూసర్వే జరగనుంది. అప్పుడు ఎప్పుడో నిజాం కాలంలో చేపట్టిన భూసర్వే, మ్యాప్, నాటి రికార్డుల ఆధారంగా రెవెన్యూ కార్యకలాపాలు ఇప్పటి వరకు సాగుతున్నాయి. భూ కమతాలు పెరగటం, విస్తీర్ణాలు విభజనకు నోచుకోవటంతో హద్దులు మారిపోతున్నాయి. గ్రామాల్లో భూములకు సంబంధించిన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ భూములకు సర్వే చేయడంతోనే పరిష్కారమవుతుందని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే కొత్త చట్టం ప్రకారం సర్వేయర్లను నియమించింది.

భూసర్వే చేయడానికి సుమారు 2 వేల ఎకరాల విస్తీర్ణం గల గ్రామాలను గుర్తించింది. ఈ గ్రామాల్లో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి కొత్తగా రికార్డులు తయారు చేయనుంది. ఇందులో సర్వే నంబర్ వారీగా పటం రూపొందిస్తుంది. వీటిన్నింటినీ ఆన్లైన్లో పొందుపరుస్తుంది. అనంతరం భూధార్ నంబర్లను రైతులకు అందిస్తుంది.

ఇటీవల పైలెట్ ప్రాజెక్టో భాగంగా రెవెన్యూ రికార్డు అందుబాటులో లేని ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో రీసర్వే చేసి దస్త్రాలను తయారు చేసింది. ఈ ప్రక్రియ విజయవంతమవటంతో ఖమ్మం జిల్లాలో 70, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో భూముల ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని నిర్ణయించింది.

లైసెన్స్‌డ్ సర్వేయర్లకు బాధ్యతలు : ఖమ్మంలో 280 మంది, భద్రాద్రి జిల్లాలో 90 మంది లైసెన్స్ సర్వేయర్లు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టనున్నారు. ఒక్కో గ్రామానికి ఇద్దరు లైసెన్స్ సర్వేయర్లను అప్పగించి కనీసం నెల రోజుల్లో సర్వే చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. ఒక గ్రామంలో భూవిస్తీర్ణాన్ని నెల రోజుల్లో సర్వే చేసేందుకు రూ.40 వేలు, 2 వేల ఎకరాలు మించితే రూ.60వేలను సంబంధిత లైసెన్స్ సర్వేయర్లకు చెల్లించనుంది. ఈ లైసెన్స్ సర్వేయర్లు రోవర్ పరికరాలతో సర్వే చేస్తారు. ఒక్కో జిల్లాకు 3 నుంచి 6 రోవర్ను ప్రభుత్వం అదనంగా కేటాయించనుంది.

ఎంపిక చేసిన 70 గ్రామాల్లో త్వరలో ఎంజాయ్మెంట్ సర్వే చేపడుతున్నాం. ఖమ్మం జిల్లాలో మూడు రోవర్స్ ఉన్నాయి. మరో ఆరు రోవర్స్ రావొచ్చు. లైసెన్స్ సర్వేయర్లతో సర్వే చేయిస్తాం. మండల సర్వేయర్లు పర్యవేక్షిస్తారు. సర్వే పూర్తయ్యాక భూధార్ నంబర్లను రైతులకు అందజేస్తాం. – శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్

భూముల రీసర్వే : ధరణి పోర్టల్లో నమోదు చేసిన భూముల వివరాలు తప్పులుగా మారడంతో భూవివాదాలు సర్వ సాధారణమయ్యాయి. దీంతో వ్యవసాయ భూముల రీసర్వే కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒక్కో జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా 70 గ్రామాలను ఎంపిక చేసి గ్రామానికి ఇద్దరు లైసెన్స్ సర్వేయర్లను కేటాయించింది. మొదట 500 ఎకరాల్లోపు ఉన్న గ్రామాల్లో సర్వే చేపట్టనున్నారు. ఒక్కో గ్రామానికి ఇద్దరు లైసెన్స్ సర్వేయర్లను నియమించింది. ఇందులో ఒక్కో సర్వేయర్కు రూ. 20 వేలు చెల్లిస్తుంది. అయితే గ్రామం రీసర్వే చేయడానికి ఆయా గ్రామాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా 15 రోజుల నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.

అనుభవం ఉన్న సాంకేతిక నిపుణులతో శిక్షణ : భూసర్వే చేయడానికి ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్లను నియమించింది. వీరికి సుమారు మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చింది. ఈ సర్వేయర్లకు సర్వే విభాగంలో అనుభవం ఉన్న సాంకేతిక నిపుణులు, మండల సర్వేయర్లు డీజీపీఎస్ యంత్రాల సాయంతో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో కొలతలు, హద్దులు ఏర్పాటు, పటాల రూపకల్పన తదితర అంశాలపై అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ ట్రైనింగ్ తర్వాత ప్రస్తుతం లైసెన్స్‌లు తీసుకున్న సర్వేయర్లు భూభారతి అర్జీల పరిశీలన, భూసర్వేలో కీలకంగా వ్యవహరించనున్నారు.

## బాయ్‌కాట్ నిర్ణయంతో బీఆర్ఎస్ సెల్ఫ్‌గోల్

● స్పీకర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ● సమావేశాల్లో మూసీ నది సుందరీకరణ ప్రాజెక్ట్‌పై చర్చ ● ఎట్టకేలకు సభకు వచ్చిన కేసీఆర్ – 5 నిమిషాలలో ఇంటికి పయనం

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొదలైన రెండవ రోజే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నుంచి సమావేశాలను పూర్తిగా బాయ్ కాట్ చేసి వెళ్లిపోయారు. గులాబీ నేతలు తెలంగాణ అసెంబ్లీ వింటర్ సెషన్‌ను పూర్తిగా బహిష్కరించడం రాజకీయంగా చర్చినీయంశంగా మారింది. రాజకీయ వ్యూహంలో భాగంగానే బీఆర్ఎస్ బాయ్‌కాట్ చేసిందా.. ప్రభుత్వం వారు మాట్లాడటానికి తగినంత సమయం ఇస్తామని చేబుతున్నా.. బాయ్‌కాట్ నిర్ణయం తీసుకోవడంపై చర్చకు దారి తీస్తోంది.

చాలా కాలం తర్వాత ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చిన కేసీఆర్.. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలోనే ఎండగడతాం.. ఇప్పటి నుంచి లెక్క మారుతుందని హెచ్చరించారు కేసీఆర్. కేసీఆర్ యాక్షన్‌తో అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా జరుగుతాయని.. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జోరుగా నడుస్తుందని అందరూ భావించారు. అసెంబ్లీ వింటర్ సెషన్ ప్రారంభమైన తొలిరోజు మాజీ సీఎం సభకు వచ్చారు. నిముషాల వ్యవధిలోనే వెళ్లిపోయారు. ఆయన రూటులోనే సమావేశాలు మొదలైన రెండవ రోజే గులాబీ నేతలు వింటర్ సెషన్స్ ను పూర్తిగా బాయ్ కాట్ చేయడం అందరినీ షాక్ కు గురిచేసిందనే టాక్ నడుస్తోంది

ముఖ్యంగా సమావేశాల్లో మూసీ నది సుందరీకరణ ప్రాజెక్ట్‌పై చర్చ సమయంలో ఈ వివాదం మరింత ముదిరింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలు చెప్పే ప్రయత్నం చేసినా స్పీకర్ అనుమతి ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. అంతేకాదు, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కేసీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని.. అసలు అంశాలపై సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత దాడులకు దిగారని బీఆర్ఎస్ తీవ్రంగా అభ్యంతరం తెలుపుతుంది. దీంతో హరీష్ రావు నేతృత్వంలో సభ్యులు వాకౌట్ చేసి, గన్ పార్క్‌లో నిరసన చేపట్టి, మొత్తం సెషన్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

బీఆర్ఎస్ అసెంబ్లీని బాయ్‌కాట్ చేయడంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చే నడుస్తోంది. అయితే



బీఆర్ఎస్ డిఫెన్స్‌లో పడతామని వెనకడుగు వేయలేదని.. వ్యూహాత్మకంగా ఆనిర్ణయం తీసుకుందన్న టాక్ వినిపిస్తోంది. అసెంబ్లీలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, స్పీకర్ పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తూ అసెంబ్లీ వింటర్ సెషన్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. సభలో కూర్చొని ప్రభుత్వం నుంచి వచ్చే విమర్శలను భరించే బదులు.. బయటకు వచ్చి నిరసన తెలపడం ద్వారా ప్రజల్లో సానుభూతి పొందాలని ఆ పార్టీ భావిస్తోందనేది పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్.

రాజకీయంగా చూస్తే, ఇటీవల ఎన్నికల పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ తిరిగి బలపడే ప్రయత్నంలో ఉంది. అసెంబ్లీ లోపల అధికార పార్టీ అజెండాకే పరిమితం కావాల్సి వస్తుందని.. బయట పోరాటం చేస్తే మీడియా దృష్టిని ఆకర్షించి క్యాడర్‌ను ఉత్సాహపరచవచ్చని పార్టీ అంచనాగా కనిపిస్తోందంటున్నారు. అయితే దీర్ఘకాలం అసెంబ్లీకి దూరంగా ఉండటం వల్ల ప్రజల సమస్యలను నేరుగా సభలో లేవనెత్తే అవకాశం లేకుండా పోతుంది. దాంతో పార్టీ ప్రతిపక్ష బాధ్యతల నుంచి తప్పించుకుంటోందన్న విమర్శలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది.

బీఆర్ఎస్ అసెంబ్లీ బాయ్‌కాట్ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంతవరకు పాజిటివ్‌గా మారినట్టే అనే చర్చ జరుగుతోంది. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య వేదిక.. ప్రజల సమస్యలను అక్కడే చర్చించి పరిష్కరించాలని కాంగ్రెస్ వాదిస్తోంది. అయితే బీఆర్ఎస్ బాయ్‌కాట్ నిర్ణయంతో సెల్ఫ్‌గోల్ చేసుకుందంటున్నారు.

ప్రతిపక్షం సభకు రాకపోవడం వల్ల ప్రభుత్వానికి తమ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలాంటి అడ్డంకులు లేకుండా వివరించే అవకాశం లభిస్తుంది. అసెంబ్లీలో చర్చకు వచ్చే ధైర్యం లేకనే బీఆర్ఎష్ బాయ్‌కాట్ చేసిందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. సభలో కూర్చొని పోరాడకుండా బయట ఆందోళనలు చేస్తే ప్రయోజనం ఏమిటనే ప్రశ్నలు రావడం.. అధికార పక్షానికి బలం చేకూర్చినట్లు అవుతోంది.

మొత్తానికి ఈ బాయ్‌కాట్ బీఆర్ఎస్‌కు తాత్కాలికంగా రాజకీయ లాభం తీసుకు వచ్చినా.. భవిష్యత్తులో ఇది పార్టీ ఇమేజ్‌పై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని రాజకీయ నిపుణులు అంటున్నారు.

## పదవీ విరమణ ఉద్యోగుల బాకాయిలివ్వరా?

రేవంత్ ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని కలిసేందుకు అసెంబ్లీకి వచ్చిన రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను అరెస్ట్ చేయడాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ప్రకటన చేశారు. గోడు వెళ్లబోసుకుందామని వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులను అన్యాయంగా అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవ చేసిన రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బంది పెడతారా? అని అడిగారు. కడుపుకట్టుకుని దాచుకున్న సొమ్మును ప్రభుత్వం చెల్లించాలని కోరడం కూడా తప్పేనా? అని అన్నారు. సకాలంలో బకాయిలివ్వకపోవడంతో ఇప్పటికే వందలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారు. వేలాది మంది ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు డబ్బులేక ఇబ్బంది పడుతున్నారు.

AU SMALL FINANCE BANK LIMITED
(A Scheduled Commercial Bank)
(CIN:L36911RJ1996PLC011381)
రిజిస్టర్డ్ ఆఫీస్: 19-ఎ ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001

అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏలయనగా, నేను, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002లోని 54) ప్రకారం AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)** యొక్క అధీకృత అధికారిగా, మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని [రూల్ 3]తో కలిపి చదవబడిన సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, రుణగ్రహీతలు **కాలేశ్వరి గుజ్జేటి, బాల్ కిషన్ గుజ్జేటి, (లోన్ ఖాతా నెం. 2263000064830)**కి **1-జూలై-25** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశాను. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులలో పేర్కొన్న **రూ. 14,85,224/- (పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

ఏలయనగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క విలీన పథకం ప్రకారం, 1వ ఏప్రిల్ 2024 నుండి **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్,** AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**లో విలీనం చేయబడింది. ఈ విలీన పథకం ప్రకారం, పైన పేర్కొన్న రుణ ఖాతా, మంజూరు చేయబడిన సదరు క్రెడిట్/ఆర్థిక సహాయానికి సంబంధించి మీరందరూ చెల్లించవలసిన మొత్తం, తాకట్టు పెట్టిన ఆస్తికి సంబంధించిన అంతర్లీన సెక్యూరిటీ మరియు సెక్యూరిటీ వడ్డీతో సహా, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడింది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారుడు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఈ ప్రకటన ద్వారా రుణగ్రహీతకు/తాకట్టుదారుకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమేమనగా, దిగువ వివరించిన ఆస్తిని, **2025వ సంవత్సరం డిసెంబర్ 31వ** తేదీన, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, కింద సంతకం చేసినవారు స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారుడు మరియు సాధారణ ప్రజలు ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపవద్దని దీని ద్వారా హెచ్చరించడమైనది మరియు ఆ ఆస్తితో జరిపే ఏవైనా లావాదేవీలు, AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)** యొక్క **రూ. 14,85,224/- (పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) 30-జూన్-25** నాటి మొత్తానికి మరియు పూర్తి చెల్లింపు జరిగే వరకు దానిపై వడ్డీ మరియు ఖర్చులకు లోబడి ఉంటాయి.

(సురక్షిత ఆస్తులను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయం, అంటే ఈ సమాచారం అందిన తేదీ నుండి 30 రోజులకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) మరియు రూల్ 8 (6)లోని నిబంధనల వైపు రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది.

స్థిరాస్తి వివరణ

సర్వే నెం. 308/గీజు1లో ఉన్న, ఇంకా నిర్మాణం జరుగుతున్న ఇంటి (నంబర్ కేటాయించబడలేదు) యొక్క మొత్తం ఆస్తి, ఇది 149 చదరపు గజాల విస్తీర్ణంలో చిత్తాపూర్ గ్రామం, దుబ్బాక మండలం, సిద్దిపేట జిల్లాలో ఉంది మరియు దాని సరిహద్దులు ఈ విధంగా ఉన్నాయి: **తూర్పు: పెద్దా రామచంద్రారెడ్డి గారి ఖాళీ స్థలం, పడమర: 18 అడుగుల రహదారి, ఉత్తరం: విక్రేత యొక్క మిగిలిన ఖాళీ స్థలం, దక్షిణం: విక్రేత యొక్క మిగిలిన ఖాళీ స్థలం.**

తేది : 31/డిసెంబర్/2025
స్థలం : సిద్దిపేట్, తెలంగాణ

సం/-
అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## అగ్రరాజ్య అధ్యక్షుడి అరాచకం!

అంతర్జాతీయ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని బలగాలు వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అదుపులోకి తీసుకోవడం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ చర్య కేవలం ఒక దేశాధినేతను తొలగించడం మాత్రమే కాదు, ప్రపంచ వనరులపై తన పట్టును పెంచుకోవడానికి ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. మదురోను అమెరికాకు తరలించడం ద్వారా వెనిజులాలోని అపారమైన చమురు నిల్వలను నియంత్రించడమే ట్రంప్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

ఈ పరిణామం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం వెనిజులాలోని చమురు సంపదను అమెరికా కంపెనీల పరంచేయడమేనని స్పష్టమవుతోంది. వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ఈ చర్యను దుర్మార్గపు కిడ్నాప్‌గా అభివర్ణించారు. అయితే, ట్రంప్ మాత్రం ఆ దేశాన్ని సరిగ్గా నడపాల్సిన అవసరం ఉంది అని వ్యాఖ్యానిస్తూ, అవసరమైతే సైనిక బలగాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దించుతామని హెచ్చరించారు. ఇది ఒక దేశ సార్వభౌమత్వాన్ని కాలరాయడమే కాకుండా, అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేస్తూ ఒక డిక్టేటర్ తరహాలో వ్యవహరించడమేనన్న విమర్శలు వస్తున్నాయి.

మదురో అరెస్ట్ కేవలం వెనిజులాకే పరిమితం కాకుండా, ఇరాన్‌తో యుద్ధానికి దారితీసేలా ఉంది. వెనిజులా చమురుపై పట్టు సాధించడం ద్వారా, ఇరాన్‌తో యుద్ధం సంభవించి చమురు సరఫరా ఆగిపోయినా అమెరికాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవడం ట్రంప్ వ్యూహం. ఇస్రాయేల్ నాయకుడు యైర్ లాపిడ్ ఇప్పటికే హెచ్చరిస్తూ, వెనిజులాలో ఏం జరుగుతుందో ఇరాన్ గమనించాలి అని వ్యాఖ్యానించారు. అంటే, తన మాట వినని దేశాధినేతలను బలవంతంగా తొలగించే ప్రక్రియకు ట్రంప్ శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తోంది.

ట్రంప్ దృష్టి కేవలం చమురు పైనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కీలకమైన సహజ వనరులు మరియు అరుదైన ఖనిజాల పైన కూడా పడింది. గ్రీన్ ల్యాండ్‌ను కొనుగోలు చేస్తానని గతంలోనే ప్రకటించిన ఆయన, ఇప్పుడు ఆ ప్రాంతంలోని ఖనిజ సంపద కోసం డెన్మార్క్‌పై ఒత్తిడి తెస్తున్నారు. అలాగే ఆఫ్రికా మరియు ఆసియాలోని అనేక దేశాలలో ఉన్న గనులను అమెరికా నియంత్రణలోకి తేవడానికి ఆర్థిక ఆంక్షలు మరియు సైనిక చర్యలను ఆయుధాలుగా వాడుకుంటున్నారు. ఇలా ప్రపంచవ్యాప్త వనరులను తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూడటం వల్ల ఇతర శక్తివంతమైన దేశాలైన రష్యా మరియు చైనాతో తీవ్రమైన ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉంది. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలను పక్కనపెట్టి ట్రంప్ సాగిస్తున్న ఈ వనరుల వేట ప్రపంచాన్ని ఒక కొత్త అరాచక వ్యవస్థలోకి నెట్టేస్తోంది.

మదురో అపహరణ తర్వాత వెనిజులాలో ఉన్న పరిస్థితులు ఇంకా అస్థిరంగానే ఉన్నాయి, ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అమెరికా హెచ్చరికలను తోసిరాజని తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా ట్రంప్ ఆ దేశంపై మరింత కఠినమైన సైనిక చర్యలు ఉంటాయని బెదిరించడం ఆయన నియంతృత్వ ధోరణికి పరాకాష్ట. భవిష్యత్తులో ఏ దేశాధినేతనైనా అమెరికా తమ ప్రయోజనాల కోసం ఎప్పుడైనా తొలగించగలదనే సంకేతాన్ని ఈ చర్య ఇచ్చింది. వనరులపై గుత్తాధిపత్యం కోసం ట్రంప్ సాగిస్తున్న ఈ ప్రస్థానం ప్రపంచ శాంతికి మరియు దేశాల సార్వభౌమత్వానికి అతిపెద్ద సవాలుగా మారింది.

డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న ఈ దూకుడు చర్యలు కేవలం వెనిజులాకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఒక రకమైన వనరుల జాతీయవాదాన్ని అమెరికా గుప్పిట్లోకి తెచ్చేలా ఉన్నాయి. నికోలస్ మదురో అపహరణ తర్వాత, ట్రంప్ పరిపాలన ఇతర వనరులు ఉన్న దేశాల పట్ల కూడా ఇదే తరహా హెచ్చరికలు జారీ చేస్తోంది. ముఖ్యంగా ఇరాన్ విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహం అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇరాన్ తన అణు లేదా క్షిపణి కార్యక్రమాలను పునరుద్ధరిస్తే మదురోకు పట్టిన గతే పడుతుందని, ఆ దేశాన్ని నరకం చేస్తామని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. ఇది మధ్యప్రాచ్యంలో శాంతిని పూర్తిగా విచ్ఛిన్నం చేసి, మరో ప్రపంచ యుద్ధ మేఘాలను కమ్ముకొచ్చేలా చేస్తోంది.

ట్రంప్ యొక్క ఈ వనరుల వేట వెనుక ఉన్న మరో కోణం ఏమిటంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సరఫరా వ్యవస్థపై పూర్తి ఆధిపత్యం సాధించడం. వెనిజులా చమురుపై పట్టు సాధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలను అమెరికా తన ఇష్టానుసారం నియంత్రించగలదు. ఇది చైనా, రష్యా వంటి ప్రత్యర్థి దేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీయడానికి ట్రంప్ వాడుతున్న ఒక శక్తివంతమైన ఆయుధం. ఇందుకోసం ఆయన ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలను ఏమాత్రం లెక్కచేయకుండా, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. మదురోను ఒక నేరస్థుడిలా అపహరించి అమెరికాకు తీసుకురావడం అనేది ఇతర దేశాధినేతలలో భయాందోళనలను రేకెత్తిస్తోంది, ఇది ఒక ప్రజాస్వామ్య దేశం చేయాల్సిన పని కాదని, ఇది నియంతృత్వ ధోరణికి నిదర్శనమని అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం వెనిజులాలో మదురో స్థానంలో తాత్కాలిక బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగ్జ్, ఈ చర్య వెనుక ఇస్రాయేల్ హస్తం కూడా ఉందని ఆరోపించారు. దీనికి ప్రతిస్పందనగా ట్రంప్ ఆమెను కూడా బెదిరిస్తూ, అమెరికా డిమాండ్లకు లొంగకపోతే మదురో కంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ రకమైన బెదిరింపులు ట్రంప్ యొక్క అమెరికా ఫస్ట్ నినాదం ప్రపంచ దేశాల సార్వభౌమత్వానికి ఎంతటి ముప్పుగా మారిందో స్పష్టం చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ట్రంప్ తన దృష్టిని కొలంబియా, క్యూబా మరియు ఆఫ్రికాలోని ఖనిజ సంపద ఉన్న దేశాలపై మరింతగా కేంద్రీకరించే అవకాశం ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా కొత్త రాజకీయ అస్థిరతకు దారితీయవచ్చు.

ఒకప్పుడు ప్రజాస్వామ్య విలువలకు ప్రతినిధిగా ఉన్న అమెరికా, ట్రంప్ హయాంలో తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఏ స్థాయికైనా వెళ్ళే దేశంగా మారుతోందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మదురోను నిర్బంధించడం ద్వారా అంతర్జాతీయ సంబంధాల్లో ఒక కొత్త ప్రమాదకరమైన ఒరవడిని సృష్టించారు. భవిష్యత్తులో మరిన్ని వనరులు ఉన్న దేశాలు ట్రంప్ లక్ష్యంగా మారే అవకాశం ఉంది. ఇది కేవలం వనరుల వేట మాత్రమే కాదు, ప్రపంచంపై అమెరికా ఏకఛత్రాధిపత్యాన్ని చాటుకోవడానికి జరుగుతున్న ఒక రాజకీయ కుతంత్రం.

ఈ రకమైన చర్యలు ప్రపంచ దేశాల మధ్య ఉన్న దౌత్యపరమైన నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. మదురో వంటి దేశాధినేతను కిడ్నాప్ చేయడం ద్వారా, తనను వ్యతిరేకించే ఏ నాయకుడైనా ఇలాగే అదృశ్యం కావచ్చు అనే భయాన్ని ట్రంప్ సృష్టిస్తున్నారు. ఇది ప్రపంచ దేశాలను రెండు వర్గాలుగా విభజిస్తోందిఒకటి అమెరికాకు లొంగిపోయి తమ వనరులను ధారాదత్తం చేసే దేశాలు, రెండు రష్యా మరియు చైనాతో చేతులు కలిపి అమెరికా ఆధిపత్యాన్ని ఎదిరించే దేశాలు. ఈ ధోరణి వల్ల ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల ప్రాముఖ్యత తగ్గిపోయి, ప్రపంచం మళ్ళీ బలవంతుడిదే రాజ్యం అనే అడవి చట్టం వైపు వెళ్తోంది. ట్రంప్ హయాంలో అమెరికా ఒక ప్రజాస్వామ్య దేశంగా కాకుండా, తన ఆర్థిక సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి సైనిక శక్తిని వాడే ఒక సామ్రాజ్యవాద శక్తిగా రూపాంతరం చెందుతోంది.

చివరగా, ఈ వనరుల వేట భవిష్యత్తులో గ్లోబల్ ఎకానమీని తీవ్రమైన ఒడిదుడుకులకు గురిచేసే ప్రమాదం ఉంది. చమురు, గ్యాస్ మరియు ఖనిజాల సరఫరా ఒకే దేశం చేతిలో ఉంటే, అది మిగిలిన దేశాల అభివృద్ధిని అడ్డుకునే ఆయుధంగా మారుతుంది. ట్రంప్ వెనిజులాలో మదురోను తొలగించి, ఇరాన్‌ను బెదిరిస్తూ, క్యూబా మరియు కొలంబియాలపై ఒత్తిడి పెంచుతూ సాగిస్తున్న ఈ ప్రయాణం ప్రపంచ శాంతిని చిన్నాభిన్నం చేసేలా ఉంది. ఇది కేవలం వనరుల కోసమే కాదు, ప్రపంచం మొత్తం తన మాటే వినాలని ఆకాంక్షించే ఒక వ్యక్తి యొక్క అపరిమితమైన అధికార దాహానికి నిదర్శనం. రాబోయే కాలంలో ఈ వనరుల యుద్ధం ఎన్ని దేశాలను చిన్నాభిన్నం చేస్తుందో మరియు ఎన్ని ప్రజాస్వామ్యాలను కూలదోస్తుందో అన్నది ఇప్పుడు ప్రపంచ దేశాల ముందున్న అతిపెద్ద ఆందోళన.

# అప్పుల ఊబిలో భారత్‌పరిష్కారం ఏంటి?

- పొదుపు అలవాట్లే దేశ ఆర్థిక రంగానికి పటిష్ట పునాది
- స్థూల జాతీయోత్పత్తిలో గణనీయంగా పడిపోయిన గృహ పొదుపుల వాటా
- సులభ రుణాలతో పొదుపు మార్గం నుండి అప్పుల ఊబిలోకి సామాన్యుడు
- క్రెడిట్ కార్డులు- డిజిటల్ లోన్ల తో ప్రజలు తమ స్తోమతకు మించి అప్పులు
- గత దశాబ్ధ కాలంగా వచ్చిన మార్పులతో భారత ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావం



తేజస్విని
హైదరాబాద్

భారతదేశం నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందుతోంది. అయితే, ఈ మెరుస్తున్న గణాంకాల వెనుక ఒక ఆందోళనకరమైన నిశ్శబ్ద సంక్షోభం దాగి ఉంది. దశాబ్దాలుగా భారతీయ కుటుంబాలు తమ పొదుపు అలవాట్ల ద్వారా దేశ ఆర్థిక రంగానికి పటిష్టమైన పునాదిని అందించాయి. కానీ, గత పదేళ్లలో ఈ పునాది నెమ్మదిగా బలహీనపడుతోంది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో గృహ పొదుపుల వాటా గణనీయంగా పడిపోవడం మరియు అదే సమయంలో అప్పుల భారం పెరగడం ఆర్థిక నిపుణులను కలవరపెడుతోంది.

ఒక దేశం యొక్క ఆర్థిక సుస్థిరత ప్రజల దగ్గర ఉన్న మిగులు ధనంపై ఆధారపడి ఉంటుంది. ప్రజలు దాచుకున్న సొమ్ము బ్యాంకుల ద్వారా పరిశ్రమలకు పెట్టుబడిగా మారుతుంది. కానీ ప్రస్తుత కాలంలో వినియోగదారుల ప్రవర్తనలో వచ్చిన మార్పులు, పెరిగిన ధరలు మరియు సులభంగా దొరుకుతున్న రుణాలు సామాన్యుడిని పొదుపు మార్గం నుండి అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. గత దశాబ్ద కాలంలో ఈ మార్పులు ఏ విధంగా సంభవించాయి, దీనికి గల కారణాలు మరియు భవిష్యత్తులో కలగబోయే పరిణామాలను ఈ క్రింద వివరంగా చర్చిద్దాం.

**తగ్గుతున్న పొదుపుకి కారణాలు**

**1. వినియోగ సంస్కృతిలో మార్పు :**గతంలో భారతీయులు ముందు దాచుకో - తర్వాత ఖర్చు పెట్టు అనే సూత్రాన్ని పాటించేవారు. కానీ ప్రస్తుతం ముందు కొనుగోలు చేయి - తర్వాత చెల్లించు అనే ధోరణి పెరిగింది. 2020-21లో 15.4% ఉన్న పొదుపు 2023-24 నాటికి 11.4% కి పడిపోవడానికి ప్రజల అధిక ఖర్చులే ప్రధాన కారణం.ఆదాయం పెరగకపోయినా, సమాజంలో హోదా కోసం లేదా సోషల్ మీడియా ప్రభావంతో ఖరీదైన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో పొదుపు చేయాల్సిన సొమ్ము కూడా విలాసాలకే ఖర్చవుతోంది. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాల వద్ద అత్యవసర సమయాల్లో వాడుకోవడానికి తగినంత నగదు నిల్వలు ఉండటం లేదు.

**2. సులభమైన రుణ లభ్యత:** బ్యాంకులు , ఫిన్‌టెక్ యాప్‌లు పర్సనల్ లోన్లను చాలా సులభంగా మంజూరు చేస్తున్నాయి. 2020-21లో జీడీపీలో కేవలం 3.7% ఉన్న అప్పులు, 2023-24 నాటికి 6.2% కి పెరగడానికి ఇదే ప్రధాన కారణం. క్రెడిట్ కార్డులు మరియు డిజిటల్ లోన్ల వల్ల ప్రజలు తమ స్తోమతకు మించి అప్పులు చేస్తున్నారు.అప్పు తీసుకోవడం అనేది ఇప్పుడు ఒక సామాజిక అవసరంగా మారిపోయింది. ఒకప్పుడు కేవలం ఇల్లు లేదా చదువు కోసం అప్పు చేసేవారు, ఇప్పుడు ప్రయాణాలకు మరియు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల కోసం కూడా లోన్లు తీసుకుంటున్నారు. ఈ సులభమైన రుణ ప్రక్రియ వల్ల ప్రజలు అప్పుల ఊబిలోకి తెలియకుండానే జారిపోతున్నారు.

**3. పెరిగిన జీవన వ్యయం :**ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువులు, విద్య మరియు వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఆదాయం స్థిరంగా ఉన్నా, ఖర్చులు పెరగడం వల్ల సామాన్యుడి చేతిలో పొదుపు చేయడానికి మిగులు ఉండటం లేదు. 2022-23లో పొదుపు రేటు 10.9% కి పడిపోవడం ఈ పెరిగిన వ్యయాలకు నిదర్శనం.ముఖ్యంగా మెట్రో నగరాల్లో అద్దెలు మరియు రవాణా ఖర్చులు మధ్యతరగతి ఆదాయంలో సింహభాగాన్ని హరిస్తున్నాయి. దీనివల్ల నెల చివరలో మిగిలేది ఏమీ లేకపోవడంతో, చిన్న అవసరాలకు కూడా అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది క్రమంగా గృహాల అప్పుల శాతాన్ని పెంచుతోంది.

**4. తక్కువ వడ్డీరేట్లు - ఆకర్షణ లేని పొదుపు పథకాలు:**చాలా కాలం పాటు బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ రేట్లు తక్కువగా ఉండటం వల్ల ప్రజలు పొదుపు పట్ల ఆసక్తి కోల్పోయారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే అప్పులు తీసుకుని ఆస్తులు కొనడం లేదా ఖర్చు చేయడం మేలని భావిస్తున్నారు. 2024-25లో పొదుపు కేవలం 10.8% కే పరిమితమవుతుందని డేటా సూచిస్తోంది.సాంప్రదాయ పొదుపు మార్గాలైన పీపీఎఫ్ వంటి వాటిపై రాబడి కూడా ద్రవ్యోల్బణంతో పోలిస్తే తక్కువగా ఉండటం ప్రజలను నిరుత్సాహపరుస్తోంది. దీనివల్ల నగదును దాచుకోవడానికి బదులు, తక్షణ అవసరాలకు ఖర్చు చేయడం లేదా అప్పులు తీర్చడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**5. కరోనా అనంతర ఖర్చుల పెరుగుదల:**
2020-21లో లాక్‌డౌన్ వల్ల ప్రజల పొదుపు 15.4% కి పెరిగింది. కానీ పరిస్థితులు చక్కబడ్డాక, రెండేళ్ల పాటు ఆగిపోయిన ఖర్చులన్నీ ఒక్కసారిగా పెరిగాయి. దీనిని రివెంజ్ స్పెండింగ్ అని పిలుస్తారు. దీనివల్ల 2022-23 నాటికి అప్పులు 5.9% కి పెరిగిపోయాయి.పెళ్లిళ్లు, విహారయాత్రలు మరియు ఫంక్షన్ల కోసం ప్రజలు భారీగా ఖర్చు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో కరోనా సమయంలో దాచుకున్న సొమ్ము కరిగిపోవడమే కాకుండా, కొత్తగా అప్పులు చేయడం కూడా పెరిగింది. ఇది మొత్తం జీడీపీలో అప్పుల వాటాను 6.2% కి చేర్చింది

**పరిణామాలు:**

**1. దేశీయ పెట్టుబడుల తగ్గుదల:**గృహాల పొదుపులే బ్యాంకుల ద్వారా పరిశ్రమలకు పెట్టుబడిగా అందుతాయి. పొదుపు 11.4% లేదా అంతకంటే తక్కువకు పడిపోవడం వల్ల, బ్యాంకుల వద్ద ఇచ్చేందుకు తగినంత నగదు ఉండదు. ఇది దేశీయ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.పెట్టుబడులు తగ్గితే కొత్త పరిశ్రమలు రావు, తద్వారా ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయి. దేశం తన అవసరాల కోసం విదేశీ అప్పులపై లేదా విదేశీ పెట్టుబడులపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది ఇది దీర్ఘకాలంలో దేశఆర్థిక సార్వభౌమత్వానికిముప్పుగా మారవచ్చు.

**2. కుటుంబాల ఆర్థిక అస్థిరత :** అప్పుల శాతం 3.7% నుండి 6.2% కి పెరగడం అంటే సామాన్యుడిపై వడ్డీ భారం పెరగడమే. ఏదైనా ఆర్థిక సంక్షోభం వస్తే లేదా ఉద్యోగం పోతే, ఈ అప్పులు తీర్చలేక కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉంది. పొదుపులు లేకపోవడం వల్ల అత్యవసర వైద్య ఖర్చులకు కూడా అప్పులే దిక్కవుతాయి. ఇది మానసిక ఒత్తిడికి మరియు సామాజిక సమస్యలకు దారితీస్తుంది. అప్పుల ఊబిలో చిక్కుకున్న కుటుంబాలు తమ పిల్లల చదువుపై లేదా పౌష్టికాహారం పై రాజీ పడాల్సి వస్తుంది. ఫలితంగా సమాజంలోని మానవ వనరుల నాణ్యత తగ్గిపోతుంది.

| అంశం | జీడీపీలో పొదుపు శాతం | జీడీపీలో అప్పుల శాతం |
|---|---|---|
| 2020-21 | 15.4 | 3.7 |
| 2021-22 | 11.1 | 3.8 |
| 2022-23 | 10.9 | 5.9 |
| 2023-24 | 11.4 | 6.2 |

**3. వడ్డీరేట్ల పెరుగుదల :**డిపాజిట్లు తగ్గితే, బ్యాంకులు నగదును సేకరించడానికి డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచాల్సి ఉంటుంది. ఇది చివరకు రుణాల పై వడ్డీ రేట్ల పెరుగుదలకు దారితీస్తుంది. అంటే, ఇప్పటికే అప్పుల్లో ఉన్న ప్రజలు మరింత ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.వడ్డీ రేట్లు పెరగడం వల్ల కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారు వెనుకాడుతారు. ఇది ఆర్థిక వ్యవస్థలో నగదు చలామణిని తగ్గించి, వృద్ధి రేటును మందగింపజేస్తుంది. సామాన్యుడి కొనుగోలు శక్తి కూడా దీనివల్ల క్రమంగా క్షీణిస్తుంది.

**4. భవిష్యత్తు సామాజిక భద్రత ప్రశ్నార్థకం :**భారతదేశంలో మెజారిటీ ప్రజలకు పెన్షన్ సౌకర్యం ఉండదు. వారు తమ పొదుపులనే వృద్ధాప్యంలో నమ్ముకుంటారు. పొదుపు రేటు 10.8% కి పడిపోవడం అంటే, రాబోయే తరానికి వృద్ధాప్యంలో ఆర్థిక రక్షణ లేకపోవడమే.అప్పులు 6.2% కి చేరడం వల్ల, పదవీ విరమణ చేసే సమయానికి కూడా అప్పులు తీరని పరిస్థితి నెలకొంటుంది. ఇది ప్రభుత్వంపై భారాన్ని పెంచుతుంది, ఎందుకంటే వృద్ధులకు సహాయం చేయడానికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాల్సి వస్తుంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై ఒత్తిడి పెరుగుతుంది.

**5. జీడీపీ వృద్ధి మందగించే ప్రమాదం :**ప్రజల వద్ద పొదుపు తగ్గి, అప్పులు పెరిగితే వారు భవిష్యత్తులో వస్తువులను కొనుగోలు చేయడం తగ్గిస్తారు. డిమాండ్ తగ్గితే కంపెనీల ఉత్పత్తి తగ్గి, జీడీపీ వృద్ధి రేటు దెబ్బతింటుంది. 2024-25లో పొదుపు పడిపోవడం ఆర్థిక వ్యవస్థకు హెచ్చరిక లాంటిది.ఆర్థిక వ్యవస్థ చక్రం తిరగాలంటే ప్రజల వద్ద ఖర్చు చేయడానికి మరియు దాచుకోవడానికి సమానంగా నగదు ఉండాలి. కానీ ప్రస్తుత గణాంకాలు అప్పుల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఈ అసమతుల్యత కొనసాగితే, దేశం రుణ సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**చేపట్టాల్సిన సంస్కరణలు**

**1. పొదుపుపై ప్రోత్సాహకాలు ,పన్ను రాయితీలు:** ప్రజలు తమ ఆదాయాన్ని ఖర్చు చేయకుండా దాచుకునేలా చేయడమే మొదటి ప్రాధాన్యత కావాలి. ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను చట్టం (సెక్షన్ 80సి వంటివి) కింద పొదుపు పరిమితిని పెంచడం ద్వారా మధ్యతరగతి ప్రజలు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పీపీఎఫ్ వంటి సురక్షిత మార్గాల్లో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించవచ్చు.

బ్యాంకు డిపాజిట్లపై ఇచ్చే వడ్డీ రేట్లను ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెంచాలి. అప్పుడే ప్రజలు నగదును ఖర్చు చేయడానికి బదులు బ్యాంకుల్లో దాచుకోవడానికి మొగ్గు చూపుతారు. ఇది దేశీయ పెట్టుబడులకు మార్గాన్ని సుగమం చేస్తుంది మరియు విదేశీ అప్పులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళల పేరుతో చేసే పొదుపు పథకాలకు ప్రత్యేక వడ్డీ రేట్లు కల్పించాలి. దీనివల్ల గృహాల నికర పొదుపు రేటు, ప్రస్తుతం ఉన్న 10.8% - 11.4% స్థాయి నుండి మెరుగుపడే అవకాశం ఉంటుంది.

**2. అసురక్షిత రుణాల నియంత్రణ :**జీడీపీలో అప్పుల శాతం 6.2% కి చేరడం ఆందోళనకరం కాబట్టి, ఆర్బీఐ రుణాల మంజూరుపై కఠినమైన నిబంధనలు తీసుకురావాలి. ముఖ్యంగా పర్సనల్ లోన్లు, క్రెడిట్ కార్డు రుణాలు వంటి అసురక్షిత రుణాల విషయంలో బ్యాంకుల వద్ద ఉండాల్సిన రిస్క్ వెయిటేజీని పెంచాలి.

ఫిన్‌టెక్ యాప్‌లు మరియు డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ఇచ్చే చిన్న మొత్తాల రుణాలను నియంత్రించడానికి ఒక ప్రత్యేక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి. కేవలం నిమిషాల్లో అప్పు ఇచ్చే ప్రక్రియ ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టకుండా, రుణగ్రహీత తిరిగి చెల్లించే సామర్థ్యాన్నిఖచ్చితంగా తనిఖీ చేసేలా నిబంధనలు ఉండాలి.రుణాల వడ్డీ రేట్ల విషయంలో పారదర్శకత ఉండాలి. ప్రజలు తమ ఆదాయంలో ఎంత శాతం ఈ ఎం ఐ ల రూపంలో చెల్లించవచ్చనే దానిపై గరిష్ట పరిమితిని బ్యాంకులు అనుసరించేలా చేయడం ద్వారా గృహాల రుణ భారం పెరగకుండా చూడవచ్చు.

**3. ఆర్థిక అక్షరాస్యత -కౌన్సెలింగ్ :**కేవలం చట్టాలు చేస్తే సరిపోదు, ప్రజల్లో ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన పెంచడం ఒక సామాజిక సంస్కరణగా చేపట్టాలి. పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక నిర్వహణ గురించి బోధించాలి. పొదుపు యొక్క ప్రాముఖ్యత మరియు అప్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ జాతీయ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అప్పుల ఊబిలో చిక్కుకున్న వారు ఆ సంక్షోభం నుండి ఎలా బయటపడాలి మరియు తమకున్న ఆదాయంలో ఎలా పొదుపు చేయాలో నిపుణులు సూచించాలి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజలకు సులభమైన ఆర్థిక పాఠాలు అందించాలి.

ఇప్పుడే కొనండి - తర్వాత చెల్లించండి వంటి పథకాల వల్ల కలిగే దీర్ఘకాలిక వడ్డీ భారంపై ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రజలు తమ సంపాదనలో కనీసం 20% పొదుపు చేసేలా ప్రోత్సహించే జాతీయ స్థాయి ప్రచారాలను నిర్వహించడం ద్వారా పొదుపు అలవాటును మళ్ళీ పునరుద్ధరించవచ్చు.

4. ఉపాధి కల్పన - స్థిర ఆదాయ వృద్ధి:

ఖర్చులు పెరగడం వల్ల పొదుపు తగ్గుతోంది కాబట్టి, ప్రజల ఆదాయ మార్గాలను మెరుగుపరచడం చాలా ముఖ్యం. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలి. ఆదాయం పెరిగితేనే, ప్రజలు ఖర్చులకు పోను మిగిలిన సొమ్మును పొదుపు చేయగలుగుతారు.

చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం ద్వారా స్థానిక ఉపాధిని పెంచవచ్చు. దీనివల్ల వలసలు తగ్గి, కుటుంబాల జీవన వ్యయం తగ్గుతుంది. తద్వారా వారు తమ ఆదాయంలో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం దాచుకునే అవకాశం ఏర్పడుతుంది.

ద్రవ్యోల్బణాన్నినియంత్రించడం కూడా ఒక కీలక సంస్కరణ. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటేనే, సామాన్యుడి బడ్జెట్ అస్తవ్యస్తం కాకుండా ఉంటుంది. ధరల స్థిరత్వం ఉంటేనే ప్రజలు దీర్ఘకాలిక పొదుపు పథకాలైన ఎఫ్.డి లేదా ఎల్.ఐ.సి వంటి వాటిలో పెట్టుబడి పెట్టడానికి ధైర్యం చేస్తారు.

5. సామాజిక భద్రతా జాలం బలోపేతం :

ప్రజలు అత్యవసర వైద్య ఖర్చుల కోసమే ఎక్కువగా అప్పులు చేస్తున్నారు. ప్రభుత్వం ఆరోగ్య బీమా పథకాలను (ఉదా: ఆయుష్మాన్ భారత్ వంటివి) మరింత విస్తృతం చేయడం ద్వారా, సామాన్యులు తమ పొదుపు మొత్తాలను వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు.వృద్ధాప్యంలో రక్షణ కల్పించే పెన్షన్ పథకాలను ఆకర్షణీయంగా మార్చాలి. ప్రభుత్వం తన వంతు వాటాను పెంచడం ద్వారా లేదా అధిక వడ్డీని కల్పించడం ద్వారా ప్రజలు తమ చురుకైన పని కాలంలో పెన్షన్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేలా చేయాలి.

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో ఉన్నప్పటికీ, గృహాల పొదుపు 15.4% నుండి 11.4% కి పడిపోవడం మరియు అప్పులు 3.7% నుండి 6.2% కి పెరగడం అనేది ఒక గంభీరమైన హెచ్చరిక. ఆదాయం కంటే ఖర్చులు మరియు రుణాల భారం వేగంగా పెరుగుతుండటం వల్ల సామాన్యుడి ఆర్థిక భద్రత ముప్పులో పడే అవకాశం ఉంది. దేశ ఆర్థిక పునాది బలంగా ఉండాలంటే కేవలం జీడీపీ అంకెలు పెరగడమే కాకుండా, ప్రతి కుటుంబం మళ్ళీ పొదుపు బాట పట్టి, అప్పుల ఊబి నుండి బయటపడటం అత్యవసరం. ప్రభుత్వం తక్షణమే పొదుపును ప్రోత్సహించే సంస్కరణలు చేపట్టడం మరియు సామాన్యులు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారానే ఈ అసమతుల్యతను సరిదిద్ది, సుస్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోగలము.

# పంచాయతీ ఎన్నికల్లో బహుజనుల నిశబ్ధ విప్లవం

- రిజర్వేషన్ పరిమితిని అధిగమించి అనూహ్య విజయాలు
- అణచివేతకు ప్రతిఘటన, బహుజన పునరాగమన శంఖారావం
- ఎన్నికల రాజకీయ చరిత్రలో ఒక సామాజిక విప్లవం
- స్వాభిమానం సత్తా ఏపాటిదో చాటిన బడుగు జనం
- బీసీ ఎస్సీ ఎస్టీ బలగాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి దిశగా అడుగులు

సంపతి రమేష్ మహారాజ్
7989579428

ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు కేంద్ర బిందువు గ్రామపంచాయతీ ఎన్నికలు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయ చరిత్రలో ఒక సామాజిక విప్లవంగా నిలిచాయి. ఈ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తమ రిజర్వేషన్ పరిమితిని అధిగమించి రిజర్వ్ కాని స్థానాల్లో కూడా గెలుపొందడం కేవలం ఓటు ఫలితం కాదు, ఇది స్వాభిమాన మార్మోగింపు, అణచివేతకు ప్రతిఘటన, బహుజన పునరాగమన శంఖారావం. భారతదేశ సగటు కన్నా తెలంగాణలో అత్యధిక శాతం బీసీ జనాభా ఉంది, వారి రాజకీయ ప్రాతినిధ్యం దశాబ్దాలుగా అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ సర్వే జరిపింది. అనంతరం బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ విద్య ,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఇవ్వడానికి రాష్ట్ర అసెంబ్లీ బిల్లు, ఆర్డినె న్స్ తీసుకొచ్చినప్పటికీ రాష్ట్రపతి ఆమోదం లభించక పెండింగ్ లోనే ఉండిపో యింది. బీసీ రిజర్వేషన్స్ స్థానిక సంస్థల్లో అమలుకై జీవో 9 తెచ్చినప్పటికీ హైకోర్టు లో బ్రేక్ పడింది. ప్రభుత్వం ఇలాంటి తూతూ మంత్రపు చర్యలతో సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నట్టు భ్రమింపచేసారు. దీంతో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఎన్నడులేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో బీసీ, దళిత వర్గాల మధ్య ఒక కొత్త రాజకీయ చైతన్యం పెరిగి, పల్లె పోరులో అగ్రకులాలకు అభిముఖంగా స్థానిక ఎన్నికల సమరంలో పోరాడారు. బహుజనుల సామాజిక చైతన్యం ఒక నిశబ్ద రాజకీయ విప్లవానికి పునాది వేసింది.

**చరిత్రలో బహుజనుల అరుదైన గెలుపు:** పంచాయతీ రిజర్వేషన్లు మొత్తం 50 శాతం వరకే పరిమితం చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను కొత్తగా కేటాయిస్తూ జీఓ 46 జారీ చేసింది. ఇందులో కూడా గతంలో కన్నా ప్రత్యేకించి సర్పంచ్ కోటాను 17 శాతానికి తగ్గడంతో బీసీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఒక వైపు చట్టపరమైన 50 శాతం పరిమితి విధింపు, మరో వైపు గతంలో కన్నా బీసీల రిజర్వేషన్ శాతం తగ్గించినప్పటికీ...జనరల్ స్థానాల్లో బీసీ ఎస్సీ ఎస్టీలు పోటీచేసి తమ రిజర్వేషన్లకు అతీతంగా విజయకేతనం ఎగరవేశారు. గణాంకాల పరంగా పరిశీలించినట్లయితే రాష్ట్రంలో ఈ సర్పంచి ఎన్నికల్లో 86.4 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వారే విజయం సాధించారు. 13.6 శాతం మంది మాత్రమే జనరల్ అభ్యర్థులు గెలిచారని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. విజేతలైన 12,702 మందికిగానూ 36.9 శాతం మంది బీసీలు కాగా, ఎస్టీలు 29.3 శాతం, ఎస్సీలు 18.2 శాతం మందికాగా 13.6 శాతం మంది జనరల్ కేటగిరీ నుంచి ఎన్నిక య్యారనీ ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో ముఖ్యంగా జనరల్ స్థానంలో బీసీలు 50 శాతంపైగా గెలవడం బీసీ వర్గాలల్లో స్పష్టమైన మార్పుకు నిదర్శనం. ఈ ఎన్నికల్లో గ్రామస్థాయి రాజకీయాల్లో వచ్చిన ప్రధాన మార్పులను పరిశీలిస్తే...1. లక్షల్లో డబ్బులు ఖర్చుపెట్టిన అగ్రకుల పార్టీలకు అనుబంధంగా ఉన్న నాయకులపై సాధారణ బీసీ, ఎస్సీ నిలబడి గెలిచారు, 2. అసలే డబ్బులు ఖర్చుచేయని అట్టడుగు కుల నాయకులు సైతం అగ్రకుల నాయకులపైన గెలుపొందారు, 3. ఇప్పటివరకు జనరల్ స్థానాల్లో పోటీ చేయని బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఈసారి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.4. గతంలో గ్రామాల్లో రిజర్వేషన్ స్థానాల్లో సైతం అగ్రకులాలకు చెంచాలుగా వ్యవహరించిన బహుజన నాయకులు మాత్రమే ఎన్నికల బరిలో నిలబడేవారు, కానీ ఈ సారి స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందారు, 5. విదేశాల్లో ఉన్న ఎన్నారైలు ధనప్రవాహంతో ఎన్నికల్లో గెలిచి గ్రామాధిపత్యాన్ని చేలాయించాలనుకునే వారిని దళిత బహుజనులు కలిసి ఓడించారు, 6. ఇన్నాళ్లు రాజకీయంగా దూరంగా ఉన్న బీసీ, ఎస్సీ కులాలు పరస్పరం అవగాహనతో అభ్యర్థుల గెలుపు కోసం ఉమ్మడిగా పోరాడారు, 7. రాజకీయ కంపుకు దూరంగా ఉండే బహుజన యువత ఈసారి అత్యధిక స్థానాల్లో నిలబడి గెలిచారు. మచ్చుకు కొన్ని ఉదాహరణలు పరిశీలిస్తే...వనపర్తి జిల్లాలో జనరల్ స్థానాల్లో 5 గురు బహుజన వర్గాల నుంచి సర్పంచులుగా గెలిచారు. ఎదుల్ల మండల కేంద్రంలో పరశురాం యాదవ్, పోలికపాడు గ్రామంలో బంగారి యాదవ్, చిన్నంబావి మండలం బెగడపల్లి గ్రామంలో పరశురాం యాదవ్ బీసీ కులానికి చెందిన వారు కాగా, వనపర్తి మండలం, వెంటపల్లి గ్రామంలో రాములు మహారాజ్ ,గోపాల్ పేట మండలం కేంద్రంలో జనరల్ మహిళా స్థానంలో స్వప్న- భాస్కర్ మాదిగ కులం నుంచి గెలుపొందారు. జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలం, సిరికొండ గ్రామంలో బీసీ కులానికి చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన పంచిత ధర్మరాజు అత్యధిక డబ్బులు పంపిణీ చేసిన అగ్రకుల ఓ పార్టీ నాయకునిపై ఒక ఓటు తేడాతో గెలిచాడు. గెలుపొందిన ఈ అభ్యర్థి తెలంగాణ వ్యాప్తంగా రాజకీయ చైతన్యాన్ని రగిలిస్తున్న డాక్టర్ విశారదన్ మహారాజ్ వీడియోలతో ప్రేరణ పొందాడని, వాటిని ఎలక్షన్ ప్రచారంలో వినిపిస్తూ ప్రజల మనసు గెలుచుకున్నాడని రుజువైంది. తెలంగాణలో ఓ గ్రామంలో అయితే వార్డు మెంబర్లు, సర్పంచ్ మొత్తంగా ఎస్సీలు గెలుపొంది సరికొత్త రికార్డు సృష్టించారు. ఇలా తెలంగాణలో పలు గ్రామాల్లో సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీల అరుదైన గెలుపు తెలంగాణ రాజకీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చింది.





**ఉమ్మడి పోరాటాలతో రాజ్యాధికారం:** ప్రస్తుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వేల కోట్లు డబ్బులు ఖర్చుపెట్టిన అగ్రకుల పార్టీలకు అభిముఖంగా బహుజనులు గెలుపొందడం తెలంగాణ చరిత్రలో మొదటిసారి. ఈ మార్పుకు ప్రధాన కారణం రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న నికార్సైన బహుజన ఉద్యమాలే కారణం. తెలంగాణలో బహుజన వర్గాలంతా తరతరాలుగా అగ్రకుల పాలకుల దోపిడికి గురయ్యారు. ఈ క్రమంలో 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ బలగాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి కలిగించాలి. ఇందుకై వారిని పూలే, అంబేడ్కర్, కాన్సిరాం దారిలో నడిపించడానికి డాక్టర్ విశారదన్ మహరాజ్ గారి ఆలోచన నుంచీ మార్చు 31, 2025న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బిసి,ఎస్సీ,ఎస్టీల ఐక్య కార్యాచరణ సమితి(జాక్) ఆవిర్భవించింది. దీనికి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు టి.చిరంజీవులు, జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ హాజరై దిశా నిర్దేశం చేశారు. వీరి ఆధ్వర్యంలోనే 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఏర్పడింది. ఈ సమితి బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్ లో చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేసింది. బావాజాలవ్యాప్తికి రాజ్యాంగబద్ధంగా పలు కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా అక్టోబర్ 24న జరిగింది. ఈ ధర్నా బీసీ ఉద్యమానికి ఆరంభ సంకేతంగా నిలిచింది. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి వేదికగానే చారిత్రకమైన బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. అదే వేదికగా నవంబర్ 15న బీసీల ఆక్రోష సభ జరిగింది. ఈ వరుస కార్యక్రమాలకు బీసీ ఎస్సీ ఎస్టీలు ఉమ్మడిగా కలిసిరావడంతో ఆ వర్గాల్లో రాజకీయ చైతన్యం ప్రారంభమైనవి. ఒకవైపు జాక్ రథ యాత్ర, మరొకవైపు బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పోరాటం నేటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనుల విజయానికి కారణమైనది. ఈ ఫలితాలను ప్రధాన అగ్రకుల రాజకీయ పార్టీలు సైతం జీర్ణించుకోలేకపోతున్నాయి. భవిష్యత్తు బహుజన రాజ్యాధికార విజయానికి ఈ ఎన్నికలు తార్కాణం. ఇదీ ఇంతటితో ఆగకుండా మరింత రెట్టింపుతో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు ఉప్పెనలాగా ఎగిసిపడే అవకాశం లేకపోలేదు.

# బిజినెస్

## అనధికార సంగీత వినియోగంపై నిషేధాజ్ఞ ఉన్నత న్యాయస్థానం

బాంబే ఉన్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన ఉత్తర్వుల్లో పీపీఎల్ ఇండియా హక్కులను సమర్థిస్తూ, పీపీఎల్ ఇండియా లైసెన్సు లేకుండా స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తమ ప్రాంగణాల్లో ధ్వని రికార్డులను ప్రజలకు ప్రసారం చేయడాన్ని నిషేధించింది. గతంలో లైసెన్సు తీసుకున్న అంశం పీపీఎల్ ఇండియా హక్కులపై ప్రాథమిక అంగీకారమని న్యాయస్థానం పేర్కొని, లైసెన్సు లేకుండా జరిగిన వినియోగం ఉల్లంఘనగా తేల్చింది. ఆధారాలు మరియు దృశ్య సాక్ష్యలను స్వీకరించిన న్యాయస్థానం అనధికార వినియోగాన్ని ఆపే తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. కాపీరైట్ చట్టం ప్రకారం ప్రజా ప్రసారానికి లైసెన్సు తప్పనిసరి అని స్పష్టం చేస్తూ, పీపీఎల్ ఇండియా చేపట్టిన అమలు చర్యలు అవధ్ క్లబ్, వీ మార్ట్, ఎస్పైర్ హాస్పిటాలిటీ, గ్రాండ్ ఆర్ష్ వంటి సంస్థలపై కూడా కొనసాగుతున్నాయని, ఆదేశాల అవమానంపై కఠిన చర్యలు తీసుకుంటామని న్యాయస్థానం హెచ్చరించింది.

## వృద్ధుడికి ప్రాణాలు కాపాడిన ఆధునిక చికిత్స



హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో ఎనభై ఏడు సంవత్సరాల వృద్ధుడు తీవ్రమైన గుండె సమస్యలతో స్పృహ కోల్పోయే పరిస్థితిలో చేరగా, వైద్యులు అత్యాధునిక వైర్‌లేని చిన్న పేస్‌మేకర్‌ను విజయవంతంగా అమర్చారు. అసమాన హృదయ స్పందన, ప్రమాదకరంగా నెమ్మదైన నాడి మరియు గుండె ఆగిపోయే లక్షణాలతో పాటు మూత్రపిండాల దీర్ఘకాలిక వ్యాధి ఉండటంతో సాధారణ శస్త్రచికిత్స ప్రమాదకరమని భావించారు. శస్త్రచికిత్స అవసరం లేకుండా, సంక్రమణ ప్రమాదం తక్కువగా ఉండే, అవసరమైతే తొలగించగల ఈ పరికరం ద్వారా రోగి హృదయ స్పందనను నిరంతరం పర్యవేక్షించి అవసరమైనప్పుడు విద్యుత్ సంకేతం పంపేలా ఏర్పాటు చేశారు. చికిత్స పూర్తిగా విజయవంతమై, రోగి త్వరగా కోలుకుని స్పృహ కోల్పోయే సమస్యల నుంచి విముక్తి పొందాడు. ఈ ఘటన వయస్సు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా ఆధునిక సాంకేతికతతో సురక్షతమైన ప్రాణరక్షక చికిత్సలు సాధ్యమని నిరూపించింది.

## ఉచిత వైద్య శిబిరం ఘనంగా విజయవంతం



హైదరాబాద్‌లోని చూడీ బజార్ సనాతన ధర్మ భవన్‌లో సత్య సుందర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మెడిసిటీ ఆసుపత్రి సహకారంతో రెండు రోజుల పాటు నిర్వహించిన రెండో ఉచిత మెగా వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. తొలి రోజే వెయ్యికి పైగా ప్రజలు హాజరై ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సాధారణ వైద్యం, శస్త్రచికిత్స, చెవి ముక్కు గొంతు, పిల్లల వైద్యం, కంటి వైద్యం, ఎముకల వైద్యం, ఊపిరితిత్తుల వైద్యం, చర్మ, స్త్రీ మరియు క్యాన్సర్ సంబంధిత సేవలతో పాటు రక్తపరీక్షలు, గుండె పరీక్షలు, స్కాన్లు వంటి ఉచిత నిర్ధారణ సదుపాయాలు అందించారు. అధునాతన చికిత్సలు అవసరమైన రోగులను గుర్తించి, ఆసుపత్రికి ఉచిత రవాణా, వసతి మరియు భోజన సౌకర్యాలతో పాటు తదుపరి చికిత్సలు అందించే ఏర్పాట్లు చేశారు. ఈ శిబిరం సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సమన్వయ ప్రయత్నాల ప్రాధాన్యతను మరోసారి చాటింది.

## హైదరాబాద్‌లో విస్తరించిన రివర్ మొబిలిటీ స్టోర్లు



తెలంగాణలో తమ ఉనికిని మరింత బలోపేతం చేస్తూ రివర్ మొబిలిటీ హైదరాబాద్‌లో అత్తాపూర్, ఆర్ సీ పురం మరియు హైటెక్ సిటీ ప్రాంతాల్లో మూడు కొత్త స్టోర్లను ప్రారంభించింది. ఈ స్టోర్ల ద్వారా నగరంలోని నివాస, పశ్చిమ మరియు సమాచార సాంకేతిక ప్రాంతాల ప్రజలకు విద్యుత్ స్కూటర్ ఇండీతో పాటు ఉపకరణాలు మరియు జీవనశైలి ఉత్పత్తులు సులభంగా అందుబాటులోకి వచ్చాయి. సన్‌రైజ్ మోటోహైవ్ భాగస్వామ్యంతో ప్రారంభమైన ఈ కేంద్రాలు అమ్మకాలతో పాటు సేవల సౌకర్యాలను కూడా కల్పిస్తున్నాయి. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా మారిందని సంస్థ ప్రతినిధులు పేర్కొనగా, పనితీరు మరియు వినియోగ సౌలభ్యాన్ని కోరుకునే ప్రయాణికులకు ఈ విస్తరణ ఉపయోగపడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తరణ వ్యూహంలో భాగంగా చేపట్టిన ఈ చర్య ద్వారా నగరంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించాలన్న లక్ష్యాన్ని సంస్థ వెల్లడించింది.

## యమహా ఆర్ పదిహేను ప్రత్యేక ధరలు



యమహా మోటార్ సంస్థ డెబ్బయ్యవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భారతదేశంలో ఆర్ పదిహేను మోటార్‌సైకిల్ శ్రేణిపై ప్రత్యేక ధర తగ్గింపును ప్రకటించింది. జనవరి ఐదో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఆఫర్‌తో ఆర్ పదిహేను శ్రేణి ప్రారంభ ధర మరింత అందుబాటులోకి వచ్చింది. రేసింగ్ ప్రేరణతో రూపొందిన ఆకృతి, ఆధునిక సాంకేతికత మరియు రోజువారీ వినియోగానికి సరిపడే పనితీరుతో ఈ మోడల్ యువతలో విశేష ఆదరణ పొందింది. నూరు యాభై అయిదు ఘనసెంటీమీటర్ల ద్రవ శీతలీకరణ ఇంజిన్, ఆధునిక ఫ్రేమ్ నిర్మాణం, ట్రాక్షన్ నియంత్రణ, స్లిప్పర్ క్లచ్ వంటి లక్షణాలతో ఈ వాహనం పనితీరు మరియు నియంత్రణలో ముందంజలో నిలుస్తోంది. ఈ ప్రత్యేక ధరలతో యమహా తన క్రీడాత్మక మోటార్‌సైకిళ్లను మరింత విస్తృత వినియోగదారులకు చేరువ చేయాలన్న లక్ష్యాన్ని స్పష్టం చేసింది.

## భారత ఔషధ ఎగుమతులకు పటిష్ట ప్రణాళిక



భారత ఔషధ ఎగుమతుల వృద్ధిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఔషధ ఎగుమతి ప్రోత్సాహక మండలి నాయకత్వం కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో కీలక సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాల్లో విధాన సమన్వయం, అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణ, సూక్ష్మ మధ్య తరహా సంస్థల భాగస్వామ్యం, పరిశ్రమఉవిద్యా సంస్థల సహకారం, నైపుణ్యాభివృద్ధి మరియు నవీనతపై విస్తృతంగా చర్చించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఔషధ ఎగుమతులు గణనీయంగా పెరిగినట్లు వివరించి, రాబోయే కాలంలో మరింత వృద్ధి సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశీయ ఔషధ మార్కెట్ విస్తరణతో పాటు ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన, చౌకైన ఔషధాల సరఫరాదారుగా భారతదేశం తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా ఈ సమావేశాలు కీలక అడుగుగా నిలిచాయి.

# ప్రధాన స్టాక్స్‌లో భారీ అమ్మకాలు

భారత స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. సూచీలు ఉదయం స్థిరంగా ప్రారంభమైనప్పటికీ, మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ముఖ్యంగా ఐటీ, ఆయిల్ మరియు గ్యాస్ రంగంలోని షేర్లు బలమైన ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై సుంకాలు పెంచే హెచ్చరిక చేయడం మార్కెట్ భావనపై ప్రతికూల ప్రభావం చూపింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రధాన షేర్లలో పతనం ఎక్కువగా కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 85,640 పాయింట్ల వద్ద ప్రారంభమై, కొంతకాలం లాభాల్లోకి వెళ్లినా,



మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారిపోయింది. ఇంట్రాడేలో సూచీ 85,315 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. మార్కెట్ చివరికి 322 పాయింట్ల నష్టంతో 85,439 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.28 గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ ధర 60.76 డాలర్లు, బంగారం 4,435 డాలర్ల వద్ద కొనసాగింది.


సెన్సెక్స్‌లో టాప్ గెయినర్లు బీఈఎల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్‌గా ఉన్నారు. టాప్ లూజర్స్‌గా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ గుర్తించబడ్డాయి.

# సాధారణ బీమా విస్తరణలో టెక్నాలజీ కీలకం

భారతీయ సాధారణ బీమా పరిశ్రమ 2025లో స్థిరమైన వృద్ధిని సాధించింది. మొత్తం ప్రీమియంలు 6.2 శాతంతో పెరిగి రూ. 3.08 లక్షల కోట్లకు చేరాయి. జీవితబీమాయేతర ఇన్సూరెన్స్ విస్తృతి సుమారు 1 శాతం మాత్రమే ఉండటంతో, పరిశ్రమలో ఇంకా విస్తరణ అవకాశాలు అధికంగా ఉన్నాయి. ప్రీమియంలలో మూడవ భాగం వృద్ధికి ఆరోగ్య బీమా కీలక పాత్ర పోషించింది, ఇది కరోనా తర్వాత ఆర్థిక భద్రత అవసరాల పెరుగుదలతో, వైద్య వ్యయాల ద్రవ్యోల్బణం కారణంగా వచ్చిన ఫలితం.

2026లో వృద్ధి 8-13 శాతానికి చేరే అవకాశం ఉందని పరిశ్రమ అంచనా వేస్తోంది. బీమాపై అవగాహన పెరుగుతూ, సేవలు అందని ప్రాంతాల్లో విస్తరణ, హెల్త్ మరియు కమర్షియల్ బీమాకు స్థిరమైన డిమాండ్ వృద్ధికి దోహదపడతాయి. ఏఐ ఆధారిత అండర్‌రైటింగ్, టెలిమ్యాటిక్స్ ఆధారిత వాహన బీమా పథకాలు, బీమా సుగం వంటి ప్లాట్‌ఫార్ము కస్టమర్లకు సౌకర్యం, పారదర్శకత, మెరుగైన అనుభూతిని అందిస్తాయి. 2025లో డిజిటల్ వినియోగం 30 శాతానికి పైగా పెరిగింది, ఇది విశ్వసనీయతను పెంపొందించడంలో సహాయపడింది.

కానీ డిజిటలీకరణ కొత్త సవాళ్లను కూడా తెచ్చింది. బీమా మోసాల వల్ల ప్రతి సంవత్సరం సుమారు రూ. 50,000 కోట్ల నష్టం ఎదు-




రయ్యింది. 2024లో సైబర్‌సెక్యూరిటీ సమస్యలు 2.04 మిలియన్లుగా నమోదయ్యాయి, ఫిషింగ్ దాడులు 175 శాతంతో, డీప్‌ఫేక్ స్కాములు 280 శాతంతో పెరిగాయి. ఏఐ ఆధారిత ఫ్రాడ్ అనలిటిక్స్, ప్రెడిక్టివ్ రిస్క్ స్కోరింగ్, పటిష్టమైన సైబర్‌సెక్యూరిటీ వ్యవస్థలు పరిశ్రమ విశ్వసనీయత మరియు సమగ్రతను కాపాడడంలో కీలకంగా మారాయి.

2026లో పరిశ్రమ యొక్క దృష్టి: విశ్వసనీయతను పెంపొందించడం, కస్టమర్లకు మెరుగైన అనుభూతిని ఇవ్వడం, సమ్మిళిత రక్షణను విస్తరించడం. పంపిణీ, అండర్‌రైటింగ్, క్లెయిమ్స్ అన్ని డిజిటల్-ఫస్ట్ విధానంలో ఉండాలి. టెక్నాలజీ సహకారం, పారదర్శకత, సౌకర్యాన్ని అందించడం ద్వారా "అందరికీ బీమా" లక్ష్యానికి చేరుకోవడం, భవిష్యత్తులో సుస్థిర అభివృద్ధిని సాధించడం పరిశ్రమ ప్రాధాన్యతగా ఉంది.

భవిష్యత్తులో కొత్త సొల్యూషన్స్ పరిశ్రమలో కీలకంగా మారతాయి. పారామెట్రిక్ ఇన్సూరెన్స్, ఆధునాతన క్లైమేట్ రిస్క్ మోడలింగ్ వంటి ఉత్పత్తులు వాతావరణపరమైన, ఆర్థిక ప్రమాదాలను తగ్గించడంలో సాయం చేస్తాయి. 2024లో తీవ్రమైన వాతావరణ ఘటనల వల్ల 10 బిలియన్ డాలర్లకు పైగా నష్టం నమోదు అయిన నేపథ్యంలో, ఈ ఆధునిక పద్ధతులు భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా ఉంటాయి. క్లైమేట్ రిస్క్, డిజిటల్ ఫ్రాడ్, సైబర్ ముప్పులు వంటి సవాళ్లకు సమాధానంగా, పరిశ్రమ స్మార్ట్, సురక్షత మరియు సమగ్ర విధానాలను అమలు చేయడం తప్పనిసరి.

ప్రవాహం, పారదర్శకత, వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించడం పరిశ్రమ ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. డిజిటల్ వేదికలు, కస్టమర్-సెంట్రిక్ సొల్యూషన్స్, ఏఐ ఆధారిత విశ్లేషణల సహకారంతో, ప్రతి వ్యక్తి, వ్యాపారం సులభంగా, సమర్థవంతంగా బీమా పొందగలవు. సమ్మిళిత విధానాలు, సాంకేతికత, విశ్వసనీయత కలిసే క్రమంలో, భారతీయ సాధారణ బీమా పరిశ్రమ 2026లో కొత్త ఎత్తులను అందుకుంటుంది, భవిష్యత్తులో అందరి ఆర్థిక భద్రతను మేము పటిష్టం చేస్తూ, సుస్థిర అభివృద్ధి సాధించగలుగుతుందని నమ్మకం.

# పీఎఫ్ ఖాతా నుంచి ఎల్ఐసి చెల్లింపు

ఆర్థిక నష్టాలు వచ్చినప్పటికీ జీవిత బీమా చెల్లింపులు నిలవకూడదని నిపుణులు సూచిస్తున్నారు. బీమా పాలసీ ల్యాప్ అవకుండా ఉంచడం కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుంది. అయితే, కొన్ని సందర్భాల్లో ప్రీమియం చెల్లించడం కష్టం కావచ్చు. అలాంటి సందర్భాల్లో ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతా నుంచి ఎల్ఐసి ప్రీమియం చెల్లించే అవకాశం ఈపీఎఫ్ఓ ద్వారా కల్పించబడింది. ఇది తాత్కాలిక ఆర్థిక కష్టాల సమయంలో పాలసీ కొనసాగించడానికి ఉపయోగపడుతుంది.

ఈపీఎఫ్ స్కీమ్ ప్రకారం కొత్త ఎల్ఐసి పాలసీ కొనుగోలు లేదా వార్షిక ప్రీమియం చెల్లింపులకు పీఎఫ్ నిల్వలను ఉపయోగించవచ్చు. ఈ ఆప్షన్




వినియోగించడానికి యాక్టివ్ పీఎఫ్ ఖాతా ఉండాలి. రెండు నెలల వేతనానికి సమానమైన నిల్వలు అవసరం. ప్రీమియం చెల్లించదలచిన పాలసీ చందాదారుడి పేరులో ఉండాలి. జీవిత భాగస్వామి లేదా పిల్లల పేరులో ఉన్న పాలసీకి ఈ అవకాశం వర్తించదు.

వారి వెబ్‌సైట్‌లో ఫారం-14ని డౌన్లోడ్ చేసుకుని, యూఏఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ కావాలి. కేవైసీ సెక్షన్‌లో ఎల్ఐసి ఆప్షన్ ఎంపిక చేసి పాలసీ వివరాలు సమర్పించాలి. వివరాలు లింక్ అయిన తర్వాత ప్రీమియం మొత్తం ఆటోమేటిక్‌గా పీఎఫ్ ఖాతా నుంచి డెబిట్ అవుతుంది. ఇది ప్రీమియం తేదీ మిస్ అవకుండా చెల్లింపులు కొనసాగించడానికి ఉపయోగపడుతుంది.

ఈ ఆప్షన్ ఉపయోగించడం వల్ల బయట రుణం తీసుకోవాల్సిన అవసరం ఉండదు. అయితే, రిటైర్మెంట్ కోసం ఉద్దేశించిన పీఎఫ్ నిల్వలు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆర్థిక కష్టాలు ఎదురైనప్పుడు మాత్రమే ఈ ఆప్షన్ వినియోగించడం సిఫార్సు చేయబడింది.

# డిసెంబర్‌లో సోనాలికా ట్రాక్టర్ల రికార్డ్ విక్రయాలు

న్యూఢిల్లీ, 3 జనవరిః26: భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ 2025 క్యాలెండర్ సంవత్సరాన్ని శక్తివంతమైన గరిష్ట స్థాయిలో ముగించింది, ఎందుకంటే బ్రాండ్ డిసెంబర్ నెలలో ఇప్పటివరకు అత్యధికంగా 12,392 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేసింది. కొత్త పనితీరు శిఖరం రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు మరియు కొత్త మైలురాళ్ల ద్వారా నిర్వచించబడిన మైలురాయి సంవత్సరానికి పరిపూర్ణ ముగింపుగా సూచిస్తుంది.

ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, ꠸డిసెంబర్‌లో ఇప్పటివరకు అత్యధికంగా 12,392 ట్రాక్టర్ల అమ్మకాలతో మా కొత్త విజయం విభిన్న వ్యవసాయ పరిస్థితులలో మా వినూత్న ట్రాక్టర్లతో దమ్ము అందించడంపై మా దీర్ఘకాల దృష్టిని బలోపేతం చేస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే రబీలో విత్తే ప్రాంతం గణనీయంగా పెరగడంతో రైతుల మనోభావాలు



ఉత్సాహంగా కొనసాగుతున్నాయి, ఇది ఆశాజనకమైన పంట భవిష్యత్తు మరియు వినూత్న యంత్రాల ద్వారా నడిచే స్థిరమైన వృద్ధిని సూచిస్తుంది. 2026 నూతన సంవత్సరంలో మనం ముందుకు సాగుతున్నప్పుడు, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో రైతులకు శక్తినిచ్చే సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ వృద్ధిని నడిపించడానికి మనమందరం సిద్ధంగా ఉన్నాము.꠸

సోనాలికా యొక్క తాజా పనితీరు, విభిన్న భారతీయ వ్యవసాయ పరిస్థితుల కోసం రూపొందించబడిన పనితీరు ఆధారిత పరిష్కారాలను అందించడంలో బ్రాండ్ యొక్క స్థిరమైన దృష్టిని హైలైట్ చేస్తుంది. కొత్త యుగ సాంకేతికతలు మరియు డిజైన్‌తో పూర్తిగా లోడ్ చేయబడిన ప్రతి సోనాలికా ట్రాక్టర్ రైతులకు కార్యాచరణ విశ్వసనీయత మరియు దీర్ఘకాలిక విలువను అందించే బలమైన నాణ్యతకు చిహ్నం. సంవత్సరాలుగా, సోనాలికా భారీ-డ్యూటీ ట్రాక్టర్లను తయారు చేయడంలో గర్వకారణమైన వారసత్వాన్ని మరియు బలమైన ఖ్యాతిని నిర్మించుకుంది, ఇవి వివరణాత్మక రైతు అంతర్దృష్టుల ప్రకారం రూపొందించబడ్డాయి - ఈ విధానం 18o లక్షల మంది రైతులకు ఉజ్వల భవిష్యత్తును నిర్ధారిస్తుంది. హోషియార్‌పూర్‌లోని ప్రపంచంలోనే నంబర్ 1 ప్లాంట్‌లో కంపెనీ తయారీ సామర్థ్యం విశాలమైన ఛానల్ భాగస్వామి నెట్‌వర్క్‌తో కలిసి, ఆన్-ఫీల్డ్ సామర్థ్యాన్ని పెంచే అధునాతన ట్రాక్టర్ల సకాలంలో లభ్యతను నిర్ధారిస్తుంది.

# నేషనల్ పెన్షన్ స్కీమ్ కొత్త ఓటీపీ రూల్

కేంద్ర ప్రభుత్వం నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కొత్త నియమాలను ప్రవేశపెట్టింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథరిటీ ప్రకారం, ఇకపై ఆన్‌లైన్ ద్వారా ఎన్‌పిఎస్ ఖాతా తెరవాలనుకుంటున్న వారు వన్-టైమ్ పాస్‌వర్డ్ మరియు ఇ-సిగ్నేచర్ ద్వారా తప్పనిసరిగా ప్రామాణీకరణ చేయించుకోవాలి. ఈ కొత్త రూల్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్ ఫారం సబ్మిట్ చేయడం, అకౌంట్ ఓపెనింగ్ పూర్తవ్వడం సాధ్యం అవుతుంది.

ఈ మార్పు పీఎఫ్ఆర్‌డీఏ/2020/23 సర్క్యులర్ ద్వారా 2020 జూన్ 15 నుండి పాక్షక సవరణలుగా ప్రవేశపెట్టబడింది. కొత్త నియమాల ప్రకారం, సభ్యులు తమ మొబైల్ నంబర్ ద్వారా వచ్చే ఓటీపీ లేదా ఇ-సైన్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి. జీవితచరిత, ఫోటో, పాన్, అడ్రస్, బ్యాంక్ వివరాలు వంటి అవసరమైన డాక్యుమెంట్లు అందించాల్సిన విధానం కొనసాగుతోంది.

సర్క్యులర్ ప్రకారం, సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీలు, పాయింట్స్ ఆఫ్ ప్రెజెన్స్ వంటి సంబంధిత సంస్థలు తమ సిస్టమ్స్‌లో ఈ కొత్త నియమాల ప్రకారం మార్పులు చేయాలి. కొత్త సభ్యుల ఆన్‌బోర్డింగ్ కూడా ఈ కొత్త విధానాన్నిబట్టి పూర్తి చేయబడాలి. ఇది పెన్షన్ స్కీమ్‌ను మరింత సురక్షతంగా, పారదర్శకంగా చేయడానికి కేంద్రం తీసుకున్న కీలక నిర్ణయం.

ఎన్‌పిఎస్ స్వచ్ఛంద పెన్షన్ పథకం. వ్యక్తులు ఉద్యోగ జీవితంలో వ్యక్తిగత ఖాతాకు విరాళాలు ఇస్తూ పదవీ విరమణ తరువాత పెద్ద మొత్తంలో పెన్షన్ కార్పస్ సృష్టించవచ్చు. కొత్త రూల్ ద్వారా ఖాతా తెరవడం సులభంగా కాకుండా, ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం, ఆన్‌లైన్ సౌకర్యం, భద్రత అన్నీ పరిరక్షించబడతాయి.

# ఇన్వెస్టర్లకు సావెరిన్ గోల్డ్ బాండ్లపై భారీ లాభాలు

సావెరిన్ గోల్డ్ బాండ్లు 2020-21 సిరీస్ 9 ఇన్వెస్టర్లకు పెద్ద లాభాలను అందించాయి. ఒక్క గ్రాము బంగారంపై రూ. 8431కి పైగా లాభం వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ప్రారంభంలో గ్రాముకు రూ.4,950 రూపాయలకే బాండ్లు లభించాయి, కానీ ప్రీమెచ్యూర్ రిడంప్షన్ సమయంలో ధర రూ.13,381కి చేరింది, అంటే 170 శాతం పైగా రాబడి.

ఈ బాండ్లకు అదనంగా వార్షికంగా 2.50 శాతం వడ్డీ కూడా లభిస్తుంది. వడ్డీ ప్రతి ఆరు నెలలకు ఒకసారి జమ అవుతూ ఉంటుంది, చివరి ఇన్‌స్టాల్మెంట్ మెచ్యూరిటీ సమయంలో చెల్లించబడుతుంది. ఇన్వెస్టర్లు ఒక్క సారిగా మాత్రమే బంగారం ధర పెరుగుదల ద్వారా లాభాలను పొందరు, వడ్డీ కూడా వాటికి చేరుతుంది.సావెరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఆధ్వర్యంలో నడుపబడుతుంది. భౌతిక బంగారం కొనుగోలుతో పోలిస్తే, ఇది సురక్షతమైన, విశ్వసనీయ పెట్టుబడి మార్గాన్ని ఇస్తుంది. ఇన్వెస్టర్లు దోపిడీ, భద్రత సమస్యల గురించి ఆందోళన చెందనక్కర్లేదు.ఈ బాండ్లకు సాధారణ మెచ్యూరిటీ కాలం 8 సంవత్సరాలు, కానీ 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ముందస్తుగా రిడంప్షన్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ప్రకటించిన ప్రీమెచ్యూర్ ధరల ప్రకారం, ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిపై విపరీతమైన లాభాలు పొందవచ్చు.బాండ్ల లాభాలు ప్రధానంగా బంగారం ధర పెరుగుదలపై ఆధారపడి ఉంటాయి. గత కొన్ని సంవత్సరాల్లో బంగారం ధరలు స్థిరంగా పెరగడం వలన, మొదటికే పెట్టుబడి 5 సంవత్సరాల్లో భారీ రాబడులు ఇచ్చింది. ఇన్వెస్టర్లు తమ డబ్బును భద్రంగా పెంచుకోవడానికి, భౌతిక బంగారం కొనుగోలుతో పోలిస్తే ఈ బాండ్లలో పెట్టుబడి చేయడం సౌకర్యంగా ఉంది.ప్రీమెచ్యూర్ రిడంప్షన్ ప్రక్రియ పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తేదీని ప్రకటించింది. ఈ విధానం ద్వారా ఇన్వెస్టర్లు తమ బాండ్లను ముందస్తుగా విత్ డ్రా చేసుకోవచ్చు. ప్రీమెచ్యూర్ సమయంలో, గత మూడు రోజుల క్లోసింగ్ గోల్డ్ రేట్ల సగటు ధరను బట్టి రిడంప్షన్ ధర నిర్ణయించబడుతుంది.ఇవన్నీ కలిపి సావెరిన్ గోల్డ్ బాండ్లు చిన్న మొత్తపు పెట్టుబడిదారులకూ, పెద్ద పెట్టుబడిదార్లకూ సమాన లాభాలను అందించే పథకంగా మారాయి.

## ప్రపంచ ప్రథమ శుద్ధి కేంద్రంలో ఫీడ్ ప్రారంభం

LARSEN & TOUBRO www.larsentoubro.com

**L&T Press Release**
Issued by Corporate Brand Management & Communications

L&T House
Ballard Estate, Mumbai 400 001
Tel: 91 22 6752 5656
CIN: L99999MH1946PLC004768

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ రిఫైనరీలో ప్రపంచంలోనే తొలిసారిగా అమలైన అత్యాధునిక అవశేష శుద్ధి కేంద్రంలో ఫీడ్ ప్రారంభాన్ని ఎల్ అండ్ టీ విజయవంతంగా సాధించింది. ఈ కేంద్రం దేశీయ ముడిచమురులో మిగిలే అవశేషాల నుంచి అధిక విలువైన ఇంధన ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు కఠిన ఉద్గార ప్రమాణాలకు అనుగుణమైన ఇంధనాన్ని అందిస్తుంది. జాతీయ శక్తి స్వావలంబన కార్యక్రమంలో కీలక భాగంగా నిలిచిన ఈ ప్రాజెక్టు అత్యంత సంక్లిష్ట సాంకేతికతలతో నిర్మించబడింది. మహమ్మారి కాలం, సరఫరా అంతరాయాలు మరియు పరిమిత స్థలంలో నిర్మాణ సవాళ్లను అధిగమిస్తూ, ఆధునిక మాడ్యులర్ నిర్మాణ పద్ధతులు మరియు అత్యుత్తమ భద్రతా ప్రమాణాలతో ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా దేశ ఇంజినీరింగ్ రంగంలో ఎల్ అండ్ టీ మరో మైలురాయిని నెలకొల్పింది.

## సింబయోసిస్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ప్రారంభం




సింబయోసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం తన పూర్తి కాల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం ప్రవేశ పరీక్షల దరఖాస్తులను ప్రారంభించింది. నిర్వహణ, కంప్యూటర్ అనువర్తనాలు, కళలు, శాస్త్రం మరియు ఇంజినీరింగ్ విభాగాల్లో పలు కోర్సులకు ఈ పరీక్షలు ద్వారానే ప్రవేశం కల్పించనున్నారు. కంప్యూటర్ ఆధారిత విధానంలో జరిగే ఈ పరీక్షలకు విద్యార్థులు రెండు అవకాశాలు వినియోగించుకోవచ్చు. నిర్దిష్ట అర్హతలు కలిగిన విద్యార్థులు ఏప్రిల్ పదిహేనవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే నెలలో పరీక్షలు నిర్వహించి ఫలితాలను ప్రకటించనుండగా, దేశంలోని పలు నగరాల్లో ఉన్న సింబయోసిస్ సంస్థలలో చదువుకునే అవకాశాన్ని ఈ ప్రవేశ ప్రక్రియ కల్పిస్తోంది.

## కృత్రిమ మేధతో జీవన సహచరుడు సామ్‌సంగ్




ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక ప్రదర్శనలో సామ్‌సంగ్ తన కృత్రిమ మేధ ఆధారిత భవిష్యత్ దృక్పథన్ని ప్రదర్శిస్తూ, రోజువారీ జీవితానికి సహచరుడిగా మారే పరికరాలు మరియు అనుభవాలను పరిచయం చేసింది. వినోదం, గృహోపకరణాలు, ఆరోగ్యం మరియు అనుసంధానిత జీవన విధానంలో కృత్రిమ మేధను కేంద్రంగా ఉంచి, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పనిచేసే సమగ్ర వ్యవస్థను సంస్థ వెల్లడించింది. అధునాతన దృశ్య ప్రదర్శన పరికరాలు, స్మార్ట్ గృహోపకరణాలు, ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు ఒకే వేదికపై సమన్వయంతో పనిచేసేలా రూపొందించబడ్డాయి. వినియోగదారుల జీవనాన్ని సులభతరం చేయడం, ముందస్తు సంరక్షణను ప్రోత్సహించడం మరియు భద్రతతో కూడిన వ్యక్తిగత అనుభవాన్ని అందించడమే ఈ ఆవిష్కరణల లక్ష్యమని సామ్‌సంగ్ స్పష్టం చేసింది.

## భావాల వ్యక్తీకరణకు నఖాలే నాంది ఉద్యమం




భారతదేశానికి చెందిన ప్రముఖ ప్రత్యక్ష విక్రయ సంస్థ వెస్టేజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నఖాల ద్వారా స్వీయ వ్యక్తీకరణకు ప్రాధాన్యం ఇచ్చే 'నెయిల్ యువర్ మూడ్' అనే కొత్త అందాల ఉద్యమాన్ని ప్రారంభించింది. వెల్లినో స్టార్లిట్ నెయిల్ కిట్లు మరియు మిస్ట్రాల్ ఆఫ్ మిలాన్ క్రీమ్ మ్యాట్ లిప్‌స్టిక్‌లతో ఈ కార్యక్రమం వ్యక్తిగత భావాలు, మనోభావాల మార్పులకు అనుగుణంగా అందాన్ని వ్యక్తపరచే అవకాశాన్ని అందిస్తోంది. భిన్నమైన భావాలు, సందర్భాలకు సరిపోయేలా రూపొందించిన నఖాల రంగుల సమాహారాలు వినియోగదారులకు స్వేచ్ఛాయుతమైన వ్యక్తీకరణను కల్పిస్తుండగా, లిప్‌స్టిక్ రంగులు ఆ భావాన్ని మరింత బలంగా ప్రతిబింబిస్తాయి. అందం అనేది ధరించే వస్తువుగా కాకుండా వ్యక్తిత్వానికి ప్రతిబింబంగా మారాలని ఈ కార్యక్రమం ద్వారా సంస్థ తన నిబద్ధతను చాటింది.

## తెలంగాణ హ్యాకథన్ బ్రాండ్ అధికారాలు రాపర్తికి



హ్యాకథన్ బ్రాండ్ యజమాని సుందీప్ కుమార్ మక్తాలా 2026 సంవత్సరానికి తెలంగాణలో హ్యాకథన్ బ్రాండ్ వాడకం, నిర్వహణ మరియు కార్యక్రమాలు అమలు చేయడానికి అధికారాలను రాపర్తి హరి సాయిగౌడ్‌కి అధికారపూర్వకంగా మంజూరు చేశారు. ఈ అధికారంలో తెలంగాణలో జరిగే అన్ని హ్యాకథన్ సంబంధిత కార్యక్రమాలువినూత్నత సవాళ్లు, సాంకేతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రేరణ కార్యక్రమాలు, స్టార్టప్ పథకాలు మరియు ఇతర సంబంధిత వేదికలుహరి సాయిగౌడ్ నాయకత్వంలో, బ్రాండ్ మార్గదర్శకత్వం, నమ్మకపాత్రత మరియు గమ్యనిర్దేశాల ప్రకారం నిర్వహించబడతాయి. సుందీప్ కుమార్ మక్తాలా ప్రకారం, హ్యాకథన్ బ్రాండ వినూత్నత, నమ్మకం మరియు దీర్ఘకాలిక ప్రభావానికి ప్రతీక, మరియు బ్రాండ్ అధికారం కేవలం అనుమతులు ఇవ్వడమే కాక, బాధ్యతాయుతమైన నాయకత్వం మరియు వ్యవస్థాపిత నిర్వాహణ ద్వారా బ్రాండ్ విలువలు, నమ్మకపాత్రత మరియు లక్ష్యలను పరిరక్షించడం ముఖ్యమని తెలిపారు. రాపర్తి హరి సాయిగౌడ్ ఈ బాధ్యతను స్వీకరించి, తెలంగాణలో హ్యాకథన్ బ్రాండ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్టార్టప్‌లు మరియు ఇతర భాగస్వామ్య వర్గాల కోసం ప్రామాణిక, సమగ్ర మరియు కొలిచే ఫలితాలతో కూడిన వేదికలను సృష్టించడానికి, నిజమైన విలువను అందించడానికి కట్టుబడి ఉన్నారు.

## వారీ ఎలక్ట్రిక్ స్టోరేజ్ ఫ్యాక్టరీ స్థాపన

వారీ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 20 జిడబ్ల్యుహెచ్ సామర్థ్యమున్న ఆధునిక లిథియం-ఐయాన్ సెల్ మరియు బ్యాటరీ ప్యాక్ తయారీకేంద్రాన్ని నిర్మించడానికి సుమారు 1,003 కోట్ల రూపాయల విస్తృత పెట్టుబడిని సేకరించింది. ఈ ఫ్యాక్టరీ ఉపయోగకరమైన విద్యుత్ నిల్వ వ్యవస్థలు, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు విస్తరించిన ఎనర్జీ అనువర్తనాల కోసం అత్యాధునిక ఉత్పత్తులను తయారుచేస్తుంది. ఇది భారతదేశంలో స్వదేశీ ఎనర్జీ నిల్వ ఉత్పత్తుల సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, శుద్ధమైన విద్యుత్ మార్పిడి, గ్రిడ్ స్థిరత్వం, ఉపాధి, మరియు సాంకేతిక నూతనతను ప్రోత్సహించడానికి ముఖ్యమైన పథకం అవుతుంది.

## ఇండియా మధ్యస్థాయి కంపెనీలకు ప్రైవేట్ క్రెడిట్

ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్సి) మరియు హెచ్డీఎఫ్సీ ఎఎంసీ మిడ్-మార్కెట్ ఇండియా కంపెనీలకు ప్రైవేట్ క్రెడిట్ సులభతరం చేయడానికి భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐఎఫ్సి, హెచ్డీఎఫ్సీ నిర్మాణాత్మక క్రెడిట్ ఫండ్-I లో అంకర్ పెట్టుబడిదారు గా సుమారు ₹220 కోట్లు పెట్టుబడి ఇస్తూ, మధ్యస్థాయి కంపెనీలకు బలమైన, అనుకూల రుణాలను అందించడానికి మద్దతు ఇస్తుంది. ఈ ఫండ్ ఇప్పటికే ₹1,290 కోట్ల కమిట్‌మెంట్లు సమకూర్చింది మరియు ₹1,500 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని భావిస్తోంది. ఫండ్ 4ఉ6 సంవత్సరాల కాలంలో సెక్టార్-నిర్విశేష సురక్షత రుణ పరికరాలలో పెట్టుబడులు పెట్టి మిడ్-టీన్ల రిటర్న్ ఇవ్వడానికి లక్ష్యం పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం మధ్యస్థాయి కంపెనీల వృద్ధికి, ఉద్యోగ సృష్టికి, వినూత్నతకు, స్థానిక మరియు దేశీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలకంగా ఉంటుందని, హెచ్డీఎఫ్సీ ఎఎంసీ మరియు ఐఎఫ్సి ప్రపంచ ప్రమాణాల పాలన, రిస్క్ ఫ్రేమ్‌వర్క్‌లు మరియు పరిశ్రమ నిపుణతను కలిపి మధ్యస్థాయి కంపెనీలకు కస్టమైజ్డ్ ఫైనాన్సింగ్ అందించగలదని తెలిపారు.



# ట్రంప్- మోడీ ఆలింగనం
# దేశానికి ఏం లాభం?

● బలవంతపు కౌగిలింతలు,ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం
● భారత్‌కు ఏం మేలు జరగలేదని కాంగ్రెస్ ఆరోపణలు

న్యూఢిల్లీ : భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ట్రంప్ మెప్పు పొందేందుకు మోదీ చేసిన పనుల వల్ల ఎలాంటి మేలు జరగలేదని తీవ్ర విమర్శలు చేసింది. బలవంతపు కౌగిలింతలు, ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులు భారత్కు చాల తక్కువ మేలు చేశాయని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్లో పోస్ట్ చేశారు. ‹వైట్హౌస్లో ప్రధానమంత్రి మోదీకి ఉన్న మంచి స్నేహితుడు భారత్ పట్ల తన అస్థిర విధానాన్ని కొనసాగిస్తున్నాడు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపకపోతే భారతదేశం నుంచి అమెరికా దిగుమతులపై సుంకాలను పెంచుతామని ఆయన మరోసారి బెదిరించారు. నమస్తే ట్రంప్, హౌడీ మోదీ కార్యక్రమాలు, బలవంతపు కౌగిలింతలు, అమెరికా అధ్యక్షుడిని ప్రశంసిస్తూ చేసిన సోషల్ మీడియా పోస్ట్ల వల్ల ఎలాంటి మేలు జరగలేదు.› అని అన్నారు. ః అయినా ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదుఃమరోవైపు భారత్పై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథె మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ గౌరవాన్ని కాపాడలేకపోతుందని విమర్శించారు. ‹ట్రంప్ భారతదేశాన్ని అవమానిస్తూ, ఎగతాళి చేస్తున్నారు. అమెరికా ఒత్తిడితో తనను సంతోషపెట్టడానికి రష్యా చమురు దిగుమతిని ప్రధాని మోదీ తగ్గించారని ట్రంప్ అన్నారు. ఇలాంటి వారు నా దేశాన్ని ఎగతాళి చేస్తున్నారు. అయినా కానీ ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదు. భారత గౌరవాన్ని కాపాడేందుకు వీరిని ఎదిరించలేని మోదీ ఓ బలహీనమైన, పిరికివాడు.› అని ఆమె ఎక్స్లో పోస్ట్ చేశారు.

రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతానని ట్రంప్ వార్నింగ్ అంతకుముందు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా చమురు అంశంలో భారత్ తమకు సహకరించకపోతే సుంకాలను పెంచుతానని బెదిరింపులకు దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ చాలా మంచి వ్యక్తి అని, తాను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనను సంతోషపెట్టడం చాలా ముఖ్యమని, రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతానని ట్రంప్ హెచ్చరించారు. అది భారత్కు మంచిది కాదన్నారు. ఈ మేరకు ట్రంప్ మాట్లాడిన ఆడియో క్లిప్పు శ్వేతసౌధం సామాజిక మాధ్యమం ఎక్స్లో షేర్ చేసింది. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ టారిఫ్ల పెంచుతానని ట్రంప్ బెదిరింపులు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొన్ని నెలల కిందట మోదీ తనతో మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటించి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తాజాగా బెదిరింపులకు దిగారు.

రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ వాదన

కాగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ సమర్థించుకుంటూనే వస్తోంది. దేశీయ ఇంధన అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం తప్పనిసరని ఢిల్లీ స్పష్టం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ రాయితీ ధరలకు చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే దీనిపై వాషింగ్టన్లో అసంతృప్తి పెరుగుతోంది. భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

# వికసిత్ భారత్‌లో రేప్ కేసు నిందితులకు బెయిల్

● ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్కు సుప్రీం బెయిల్ నిరాకరణ
● కాంగ్రెస్ నేత ఖర్గే కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్ల కేసులో అరెస్టైన ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్కు సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించడంపై కాంగ్రెస్ నాయకుడు, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే అసహనం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్లో అత్యాచార నిందితులకు బెయిల్ మంజూరు చేస్తారని ఆరోపించారు. కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించినవారికి బెయిల్ లభించదని అన్నారు.

అత్యాచార కేసుల్లో నిందితులుగా ఉన్న కుల్దీప్ సింగ్ సెంగార్, ఆశారాం బాపు, గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వంటివారికి వికసిత్ భారత్లో బెయిల్ మంజూరు అయ్యిందని ప్రియాంక్ ఖర్గే ఎద్దేవా చేశారు. ప్రజల కోసం గళం వినిపించిన ఉమర్ ఖాలీద్, సోనమ్ వాంగ్ చుక్, సాగర్ ఘోర్కె, రమేశ్ గైచోర్ వంటి వారు జైలు పాలయ్యారని ఎక్స్ పోస్ట్లో పేర్కొన్నారు.

బీజేపీ ఏమందంటే?

మరోవైపు, ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్కు దేశ అత్యున్నత న్యాయస్థానం బెయిల్ నిరాకరించడంపై బీజేపీ స్పందించింది. ‹ఉమర్ ఖాలీద్, శర్జీల్ ఇమామ్ కాంగ్రెస్, దాని ఎకో సిస్టమ్ నుంచి సానుభూతిని పొందారు. అంతేకాకుండా విదేశాల నుంచి కూడా లేఖలు అందుకున్నారు. అయితే వారికి సుప్రీంకోర్టు బెయిల్ తిరస్కరించింది. వీరిద్దరూ ఉగ్రవాదం, ఢిల్లీని తగలబెట్టడం వంటి నేరాలు చేసేందుకు ప్రయత్నించారని సుప్రీంకోర్టు కూడా గమనించింది› అని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు.

ఃఈ తీర్పు కాంగ్రెస్, రాహుల్ గాంధీకి చెంపపెట్టు లాంటిదిః ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్కు బెయిల్ నిరాకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి చెంపపెట్టులాంటిదని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన జాతీయ వ్యతిరేక తుక్డే తుక్డే బ్రిగేడ్ ఉమర్ ఖాలీద్, శర్జీల్ ఇమామ్కు సుప్రీంకోర్టు బెయిల్ తిరస్కరించిందని విమర్శించారు. నిందితులందర్నీ ఒకే ప్రాతిపదికన పరిగణించలేమని పేర్కొన్నారు.

దురదృష్టకరమన్న ఉమర్ ఖాలిద్ తండ్రి : మరోవైపు, తన కుమారుడికి సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించడంపై ఉమర్ ఖాలిద్ తండ్రి ఇలియాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఖాలిద్కు సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించడం దురదృష్టకమన్నారు. ‹నో కామెంట్స్. ఈ తీర్పు దురదృష్టకరం. నేను చెప్పడానికి ఏమీ లేదు› అని ఇలియాస్ పేర్కొన్నారు.అలాగే ఢిల్లీ అల్లర్ల కేసులో ఐదుగురికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఉమర్ ఖాలిద్ స్నేహితురాలు బనోజ్యోత్స్న కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అల్లర్ల కేసులో ఇతరులకు బెయిల్ లభించినందుకు ఉమర్ సంతోషంగా ఉన్నారని ఆమె చెప్పారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. ‹ఃఢిల్లీ అల్లర్ల కేసులో ఐదుగురికి బెయిల్ లభించినందుకు నేను సంతోషంగా ఉన్నాను! చాలా ఉపశమనం కలిగిందిః అని ఉమర్ నాతో చెప్పారు. ఃనేను ములాఖత్ కోసం రేపు (మంగళవారం) వస్తానుః అని ఉమర్కు నేను బదులిచ్చాను› అని బనోజ్యోత్స్న స్పష్టం చేశారు.

అసలేం జరిగిందంటే?

పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా 2020 ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగిన హింసాత్మక నిరసనలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఆ అల్లర్లలో 53 మంది మరణించారు. మరో 700 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. దీంతో ఈ అల్లర్లకు సంబంధించి 15 మందిని నిందితులుగా పేర్కొంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం (ఉపా) కింద ఛార్జిషీటు నమోదైంది. వీరిలో కొందరికి గతంలో బెయిల్ మంజూరైంది. అయితే ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ సహా ఏడుగురి నిందితులకు గతేడాది సెప్టెంబరులో ఢిల్లీ హైకోర్టు షాకిచ్చింది. వారికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ చ్చుదురైంది. తాజాగా ఖాలిద్, ఇమామ్కు బెయిల్ నిరాకరిస్తూ తీర్పు వెల్లడించింది. మరో ఐదుగురు నిందితులు గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్, షిఫా ఉర్ రహమాన్, మహ్మద్ సలీమ్ ఖాన్, షాదాబ్ అహ్మద్కు కోర్టు ఊపశమనం ఇచ్చింది. వారికి బెయిల్ మంజూరు చేసింది.



# సర్‌పై అవసరమైతే సుప్రీంకోర్టుకు

● ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మమతా బెనర్జీ మండిపాటు ● సర్ ప్రక్రియను అమానవీయ ప్రవర్తన అని ఆగ్రహం
● గంగసాగర్, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం హర్షణీయం

కోల్కతా : బంగాల్లో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ) మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. సర్ ప్రక్రియను అమానవీయ ప్రవర్తనగా అభివర్ణించిన ఆమె, దీనిపై కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. అధికారుల వేధింపులు, భయంతో అనేక మంది మరణించడంతో పాటు ఆస్పత్రి పాలవుతున్నట్లు చెప్పారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మురిగంగాలో వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా వ్యక్తిగతంగా పిటిషన్ దాఖలు చేస్తారా లేకా ప్రభుత్వ పరంగా అన్న విషయాన్ని మమతా బెనర్జీ వివరించలేదు.

సర్ ప్రక్రియలో భాగంగా అనుసరిస్తున్న అమానవీయ ప్రవర్తన వల్ల అనేక మంది మరణిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా మంగళవారం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్లి సాధారణ పౌరురాలిగా వాదిస్తా. ఇంకా నేను శిక్షణ పొందిన న్యాయవాదిని కూడా. గంగాసాగర్ సేతు డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. ఈ క్రమంలోనే గంగసాగర్, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది. దీని టెండర్ ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించాం. ఈ రోజు శంకుస్థాపన చేశాం. వచ్చే 2–3 ఏళ్లలో ఈ వంతెన పూర్తి అవుతుందని ఆశిస్తున్నాం. ఈ అత్యాధునిక బ్రిడ్జికి సుమారు రూ. 1700 కోట్లు ఖర్చు అవుతుంది.

బంగాల్ ముఖ్యమంత్రి --మమతా బెనర్జీ అన్నారు

అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు తమ ఓటు హక్కును పొందేందుకు తప్పనిసరిగా లైన్లలో నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే బీజేపీపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బంగాలీలో మాట్లాడుతున్న వలస కార్మికులపై దాడులు చేస్తూ హింసకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. తనను చంపినా సరే, బంగాలీలో మాట్లాడడాన్ని ఆపివేయనని స్పష్టం చేశారు. ‹ఒకవేళ బీజేపీకి చెందిన నేతల తల్లిదండ్రుల వారి ఓటు హక్కును, గుర్తింపును పొందేందుకు ఇలా లైన్లలో నిలబడితే వారికి ఎలా ఉంటుంది? ఎస్ఐర్ ప్రక్రియ మొదలైన నాటి నుంచి అనేక మంది భయంతో చనిపోతున్నారు. బీజేపీకి ఏ మతంపై కూడా నమ్మకం లేదు. అది కేవలం అబద్ధాలను ప్రచారం చేయడంపైనే నమ్మకం పెట్టుకుంది. ఎన్నికల ముందు వారు రూ. 10,000 ఇస్తారు. కానీ, ఎన్నికల ముగిసిన తర్వాత బుల్డోజర్లు తీసుకువస్తారు.› అని అన్నారు.

బంగాల్లో ూ×= నిలిపివేయాలని ఈసీకి విజ్ఞప్తి

అంతకుముందు ఎన్నికల సంఘంపై బంగాల్ సీఎం మమత బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఏకపక్షంగా, లోపభూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు (ూ×=)ను బంగాల్లో నిలిపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశు క్మార్కు విజ్ఞప్తిచేశారు. ప్రస్తుత రూపంలో సర్ను కొనసాగిస్తే అనేకమంది తమ ఓటుహక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునాదులపై ఇదొక దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు ఘాటైన పదజాలంతో సీఈసీకి లేఖ రాశారు. ఏమాత్రం ప్రణాళిక, సన్నద్ధత లేకుండా తాత్కాలిక పద్ధతుల్లో, తీవ్ర అవకతవకలతో, విధాన ఉల్లంఘనలతో సర్ను ఈసీ కొనసాగిస్తోందని విరుచుకుపడ్డారు. ఇప్పటికే రెండు లేఖలు రాసిన విషయాన్ని గుర్తుచేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులు నానాటికీ క్షణిస్తున్నాయని పేర్కొన్నారు. సరిదిద్దలేనంత నష్టం జరగడానికి ముందే ఈ కసరత్తును ఆపాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయిలో సర్ లక్ష్యలేమిటో తెలియని స్థితిలో ఈసీ ఉందని మమత విమర్శించారు. ఐటీ వ్యవస్థల్ని దుర్వినియోగం చేసి ఓటర్ల పేర్లను తొలగిస్తున్న దాఖలాలు ఉన్నాయని, దీనంతటికీ ఈసీయే జవాబుదారీ కావాలన్నారు.

# రూ.180 కోట్ల సైబర్ మోసాల నెట్వర్క్

● ఛేదించిన ఢిల్లీ పోలీసులు ● ముఠాతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

న్యూఢిల్లీ : సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతూ ఢిల్లీ పోలీసులు శనివారం ఒక భారీ సైబర్ ఫ్రాడ్ నెట్వర్క్ను ఛేదించారు. ఃఆపరేషన్ సై–హాక్ః పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో, నకిలీ కంపెనీలు, మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా అక్రమ సొమ్మును చలామణి చేస్తున్న ఇద్దరు కీలక నిందితులను ఢిల్లీ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముఠాకు సుమారు రూ.180 కోట్ల విలువైన 176 సైబర్ మోసాలతో సంబంధం ఉన్నట్లు తేలింది.

ఆపరేషన్ సై–హాక్ వ్యూహం : వ్యవస్థీకృత సైబర్ నేరాలను వేళ్లతో సహా పెకిలించడమే లక్ష్యంగా ఃఆపరేషన్ సై–హాక్ఃను ప్రారంభించినట్లు ఢిల్లీ డీసీపీ దేవేష్ కుమార్ మహ్లా తెలిపారు. సైబర్ మోసాల ద్వారా సంపాదించిన సొమ్మును సేకరించడం, బదిలీ చేయడం, దాచిపెట్టడం లాంటి కార్యకలాపాలను అరికట్టడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

సైబర్ ఫ్రాడ్ నెట్వర్క్ను ఛేదించారిలా!

ఈ ఆపరేషన్ చేస్తున్నప్పుడు ఢిల్లీలోనే పలు అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు పోలీసుల దృష్టికి వచ్చాయి. దీనిపై లోతుగా విచారణ జరపగా, ఒక ప్రైవేట్ బ్యాంకు ఖాతాలోకి సైబర్ మోసాల ద్వారా సంపాదించిన సొమ్ము క్రమం తప్పకుండా జమ అవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక ప్రైవేట్ కంపెనీ పేరిట తెరిచిన ఈ ఖాతాను ఃమ్యూల్ అకౌంట్ః (నిధుల మళ్లింపు ఖాతా)గా వాడుతున్నట్లు తెలుసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు మనీ లాండరింగ్ కోసం ఏకంగా 20 నకిలీ కంపెనీలను సృష్టించి, ఎలాంటి అనుమానం రాకుండా పలు దశల్లో నిధులను మళ్లించినట్లు గుర్తించారు.

దేశవ్యాప్తంగా 176 కేసులు : దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన సైబర్ మోసాల సొమ్మును ఈ షెల్ కంపెనీల ద్వారా బదిలీ చేసేవారు. తద్వారా అసలు మూలాలను, ఖాతాదారులు (బెనిఫీషియరీ) వివరాలను గుర్తించడం కష్టతరం చేసేవారని పోలీసులు తెలిపారు. ఎన్సీఆర్పీ (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్) డేటా విశ్లేషణ ప్రకారం, ఈ ఖాతాలకు 176 సైబర్ మోసాల కేసులతో సంబంధం ఉందని, వీటి విలువ సుమారు రూ.180 కోట్లు ఉంటుందని చతెలిపారు.

దర్యాప్తు ముమ్మరం : ఈ సైబర్ ఫ్రాడ్ నెట్వర్క్లో ఒక వ్యక్తిని ముందుంచి నకిలీ



కంపెనీల పేరిట ఖాతాలు తెరిపించి, తెర వెనుక నుంచి అసలు సూత్రధారులు కార్యకలాపాలు సాగించేవారని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తునకు సహకరించకపోవడంతో పాటు సాక్ష్యలను తారుమారు చేసేందుకు ప్రయత్నించిన సుశీల్ చావ్లా, రాజేష్ కుమార్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను, బ్యాంక్ ఖాతా వివరాలను దేశవ్యాప్తంగా నమోదైన ఇతర కేసులతో సరిపోల్చడానికి ఃఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ః (×4జ)కి పంపామన్నారు. ఈ ముఠాలోని ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పేర్కొన్నారు.



# అమెరికా మాట వినకుంటే భారీ మూల్యం తప్పదు

వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ వార్నింగ్

వాఃఇంగ్టన్ : వెనెజువెలై తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగ్జ్కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అమెరికా మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.ఃదీన్ని మేం సహించేది లేదు. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది. వెనెజువెలాపై అమెరికా నియంత్రణకు ఆమె అంగీకరించాల్సిందే. అప్పుడే వెనెజువెలాను మేం పునర్ నిర్మించగలం. మేం కోరుకున్నది ఆమె చేయాలి. అలా అయితేనే వెనెజువెలాలో మా బలగాలను మోహరించబోంః అని ట్రంప్ హెచ్చరించారు.నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించడంపై ట్రంప్ స్పందించారు, వెనెజువెలాలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందని తెలిపారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె అమెరికా చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు. డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాతో కలిసి పనిచేయండి: డెల్సీ మరోవైపు వెనెజువెలాతో కలిసి పని చేసేందుకు అమెరికా ప్రభుత్వానికి డెల్సీ ఆహ్వానం పంపించారు. శాంతిస్థాపనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. వెలుపలి నుంచి ఎలాంటి ముప్పు లేకుండా అంతర్జాతీయ సహకారంతో గౌరవప్రదంగా జీవించాలని తమ దేశం కోరుకుంటోందని తెలిపారు. ప్రతి దేశంలో శాంతియుత పరిస్థితులు ఉన్నప్పుడే ప్రపంచశాంతి నెలకొంటుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికాతో పాటు అన్ని దేశాలతో మర్యాదపూర్వక, సమతుల్య సంబంధాలు నెలకొల్పడానికి మేం ప్రాధాన్యమిస్తామని తెలిపారు. దేశ పురోగతి కోసం తమతో కలిసి పని చేసేందుకు అమెరికాను ఆహ్వానిస్తున్నామని అని పోస్ట్ చేశారు.

మదురోపై చైనా ఆగ్రహం : మరోవైపు మదురోను నిర్భదించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది. వెనెజువెలా పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించిందని, బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని విదేశాంగ మంత్రి వాంగ్ యీ అన్నారు. ఓ దేశం తమ ఇష్టాలను ఇంకో దేశంపై బలవంతంగా రుద్దకూడదని పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది.

తెరపైకి గ్రీన్ల్యాండ్ వ్యవహారం

ఇదిలా ఉండగా, డెన్మార్క్కు చెందిన గ్రీన్ల్యాండ్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. ఆర్కిటిక్లో విశాలమైన, ఖనిజ వనరులు కలిగిన గ్రీన్లాండ్పై ట్రంప్ కన్ను ఉంది. ఈ నేపథ్యంలో గ్రీన్ల్యాండ్ కూడా త్వరలో అమెరికాలో భాగం అవుతుందంటూ ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ సతీమణి కేటీ మిల్లర్ చేసిన ఓ పోస్టు కలకలం రేపుతోంది. ట్రంప్ తొలిహయాంలో హోంశాఖ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీగా పని చేసిన కేటీ మిల్లర్ అమెరికా జెండా రంగుల్లో ఉన్న గ్రీన్లాండ్ మ్యాప్ను సోషల్ మీడియాలో పోస్టుచేశారు. దానికి త్వరలో అంటూ పదాన్ని జోడించారు. కేటీ మిల్లర్ పోస్టు వేళ డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ తీవ్రంగా స్పందించారు. బెదిరింపులు ఆపాలని, కాదని ఆమె అన్నారు .




# డ్రగ్ అక్రమ రవాణా, చమురు దోపిడీ

వెనెజువెలాపై చర్యలను సమర్థించిన జేడీ వాన్స్



వాషింగ్టన్ : వెనెజువెలాపై అమెరికా చేపట్టిన సైనిక చర్యను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. వెనెజువెలా అంతర్జాతీయ డ్రగ్ రవాణాలో కీలక పాత్ర పోషిస్తోందని విమర్శించారు. అలాగే గతంలో స్వాధీనం చేసుకున్న చమురు ఆస్తులను ఉపయోగించి నార్కో–టెర్రరిస్ట్ కార్యకలాపాలకు నిధులు సమకూర్చిందని ఆరోపించారు. వెనెజువెలాకు డ్రగ్ వ్యాపారంతో పెద్దగా సంబంధం లేదని వస్తున్న విమర్శలకు వాన్స్ ఎక్స్లో ఈ మేరకు స్పందించారు.ఃవెనెజువెలాకు డ్రగ్ వ్యాపారంతో పెద్దగా సంబంధం లేదని కొందరు చేస్తున్న వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవే. ఫెంటనిల్ ఎక్కువగా ఇతర దేశాల నుంచి వస్తుందని చెబుతూ, వెనెజువెలాకు డ్రగ్స్తో సంబంధం లేదని చాలా మంది అంటున్నారు. మొదటిగా, ఫెంటనిల్ మాత్రమే ప్రపంచంలో ఉన్న ఏకైక డ్రగ్ కాదు. రెండవది, ఫెంటనిల్ వెనెజువెలా నుంచి కూడా వస్తోంది. వెనెజువెలా నుంచి ఎక్కువగా రవాణా అవుతున్న డ్రగ్ కొకైన్. లాటిన్ అమెరికా డ్రగ్ కార్టెళ్లకు ఇది ప్రధాన ఆదాయ వనరని చెప్పారు. కొకైన్ ద్వారా వచ్చే డబ్బును తగ్గించినా లేదా పూర్తిగా ఆపేసినా, డ్రగ్ కార్టెళ్ల బలం గణనీయంగా తగ్గిపోతుంది. కొకైన్ కూడా **హానికరమైన డ్రగ్ః** అని జేడీ వాన్స్ వ్యాఖ్యానించారు.మెక్సికో నుంచి ఫెంటనిల్ అక్రమ రవాణాపై వచ్చిన ప్రశ్నలకు కూడా వాన్స్ స్పందించారు. మెక్సికో నుంచి అమెరికాకు ఫెంటనిల్ అక్రమ రవాణాపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఫెంటనిల్ భారీగా మెక్సికో నుంచి వస్తోందని, అందుకే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి రోజే సరిహద్దును మూసివేశారని అన్నారు.

ట్రంప్ నాయకత్వంలో మహాశక్తిగా అమెరికా : జేడీ వాన్స్ అమెరికా చర్య వెనుక చమురు ప్రయోజనాలే కారణమన్న విమర్శలపై జేడీ వాన్స్ స్పందించారు. ఃవెనెజువెలా దాదాపు 20 సంవత్సరాల క్రితం అమెరికా చమురు ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆ దొంగిలించిన ఆస్తులతోనే సంపాదించి, నార్కో–టెర్రరిస్ట్ కార్యకలాపాలకు నిధులు సమకూర్చింది. సైనిక చర్యపై ప్రజల్లో ఆందోళన ఉందని అంగీకరించినప్పటికీ, దృఢమైన ప్రతిస్పందన అవసరం. ఒక కమ్యూనిస్ట్ మా ఆస్తులను దొంగిలిస్తే, మేం ఏమీ చేయకుండా చూస్తూ ఉండాలా? మహాశక్తులు అలా ప్రవర్తించవు. డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా మళ్లీ ఒక మహాశక్తిగా నిలిచిందిః అని వాన్స్ పేర్కొన్నారు.

అమెరికా చర్యను నిరసిస్తూ ఆందోళనలు : ఇదిలా ఉండగా, వెనెజువెలాపై అమెరికా దాడులను నిరసిస్తూ పలు దేశాల్లో ఆందోళనలు చేపట్టారు. అమెరికాతోపాటు తుర్కియే, నెదర్లాండ్స్, భారత్, పాకిస్థాన్ తదితర దేశాల్లో నిరసనలు జరిగాయి. చమురు కోసం రక్తం చిందించొద్దని ఆందోళనకారులు నినాదాలు చేశారు. నెదర్లాండ్స్లోని ఆమ్స్టర్డామ్లో వెనెజువెలా జెండాలతో నిరసన తెలిపారు. ఃఅమెరికా సామ్రాజ్యవాదాన్ని ఆపాలి. చమురు కోసం రక్తం చిందించొద్దు. ట్రంప్ ఉగ్రవాదిః అనే ప్లకార్డులను ప్రదర్శించారు. తుర్కియేలో జరిగిన ఆందోళనల్లో భారీగా జనం పాల్గొన్నారు.

తాత్కాలికంగా వెనిజువెలాను అమెరికానే పాలిస్తుంది : ట్రంప్ వెనెజువెలాపై చేపట్టిన సైనిక చర్య అమెరికా చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన ఆపరేషన్ అని ట్రంప్ అన్నారు. ఃశాంతి, న్యాయం, సురక్షిత అధికార మార్పు జరిగే వరకు తాత్కాలికంగా వెనెజువెలాను అమెరికానే నడిపిస్తుంది. దేశం సురక్షితమని భావించే వరకూ, సరైన, న్యాయమైన అధికారాల బదిలీ జరిగే వరకూ మా పాలనే కొనసాగుతుంది. వెనెజువెలా ప్రజలకు శాంతి, న్యాయం, స్వేచ్ఛ కావాలి. వేరెవరో అధికారం చేపట్టి ప్రజల శ్రేయస్సును పట్టించుకోకపోతే, అలా జరగనివ్వం. ప్రస్తుతం మేం అక్కడే ఉన్నాం. సరైన మార్పు జరిగే వరకు అక్కడే కొనసాగుతాం. అసలు ఆ దశ వచ్చే వరకు దేశాన్ని మేమే నడిపిస్తాంః అని ట్రంప్ స్పష్టం చేశారు.

చెన్నై : త్వరలో తమిళనాడు, బంగాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం తమిళనాడులోని పుదుక్కోట్టైలో జరిగిన బీజేపీ ర్యాలీలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. హరియాణాలో వరుసగా మూడోసారి విజయం సాధించామని, ఇప్పుడు తమిళనాడు, బంగాల్ వంతు వచ్చిందని పేర్కొన్నారు.అధికార డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఃఅవినీతి మంత్రుల సైన్యంతో రాష్ట్రం పురోగమించగలదా?ః అని అమిత్ షా ప్రశ్నించారు. డీఎంకే వంశపారంపర్య పాలనను శాశ్వతంగా కొనసాగించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని, కానీ ఆ కల నెరవేరదని పేర్కొన్నారు. తమిళనాడులో కుటుంబ రాజకీయాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మరోవైపు బీజేపీతో జతకట్టిన అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి కె.పళనిస్వామి కూడా ర్యాలీలో ప్రసంగించారు.

# దేవుడినీ వదిలిపెట్టలేదు

శబరిమల కేసులో సుప్రీం వ్యాఖ్యలు



తిరువనంతపురం: శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్దాస్ పిటిషన్ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది.కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ (విద్యుత్ సాయంతో బంగారు పూత పూయడం) కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.

సోమనాథ్.. అచంచల విశ్వాస ప్రతీక : ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్దాస్పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్ను తోసిపుచ్చింది.ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

# పీవోకేను భారత్‌లో విలీనం చేయాలి

బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్ మన్ కీలక వ్యాఖ్యలు

బ్రిటన్ : జమ్మూ కశ్మీర్పై బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేను భారత్లో విలీనం చేయాలని భారత ప్రభుత్వానికి సూచించారు. కశ్మీర్ను పాక్ ఆక్రమించడాన్ని తాను గతంలోనూ వ్యతిరేకించానని.. ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానన్నారు. ఆర్టికల్ 370 రద్దును ఇప్పుడు కాకుండా 1992లో కశ్మీరీ పండితుల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైపుర్లో జరిగిన హై టీ కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.అక్రమంగా ఆక్రమించడమే కాకుండా.. పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరిస్తుండం సరైన చర్య కాదని బాబ్ బ్లాక్మన్ అన్నారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్లో పరిస్థితులు మెరుగుపడుతుండడంతో అక్కడ శాంతి నెలకొందని తాను భావించానని.. కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు. భారత సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురయ్యే అవకాశం ఉంటుందని.. పాక్కు హెచ్చరించారు.

## మద్యం తయారీ ఈఎన్‌ఏపై
# జీఎస్‌టీ మినహాయింపు

● శాసనసభలో రాష్ట్ర జీఎస్‌టీ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి జూపల్లి
● కేంద్ర చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర చట్టంలో మార్పులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో వస్తు సేవల పన్ను నిబంధనలను మరింత సరళతరం చేస్తూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన తెలంగాణ వస్తు, సేవల పన్ను (సవరణ) బిల్లు–2026ను ప్రభుత్వం సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తరపున పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ బిల్లును సభ ముందు ఉంచారు. గత ఏడాది నవంబరులో జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ నూతన బిల్లును తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. జాతీయ విధానానికి అనుగుణంగా.. జీఎస్‌టీ కౌన్సిల్ 51 నుంచి 55వ సమావేశాల వరకు చేసిన సిఫార్సుల మేరకు దేశవ్యాప్తంగా ఒకే రకమైన పన్ను విధానం ఉండాలనే ఉద్దేశంతో ఈ సవరణలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తన పరిధిలోని ఐజీఎస్‌టీ, సీజీఎస్‌టీ చట్టాలను సవరించిందని, దానికి అనుగుణంగా రాష్ట్ర జీఎస్‌టీ చట్టంలో మార్పులు చేయడం తప్పనిసరి అయిందని పేర్కొన్నారు. 2025 సెప్టెంబరు నాటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నందున, అప్పట్లో అత్యవసరంగా ఆర్డినెన్స్ జారీ చేశామని, ఇప్పుడు దానికి సభ ఆమోదం కోరుతున్నామని చెప్పారు.

బిల్లులోని కీలక మార్పులు ఇవే:

సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ.. మానవ వినియోగం కోసం తయారు చేసే మద్యం (లిక్కర్)లో వాడే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ ను జీఎస్‌టీ పరిధి నుంచి మినహాయించారు. దీని కోసం సెక్షన్ 9ను సవరించారు. పన్ను ఎగవేత కేసుల విచారణలో మరింత పారదర్శకత కోసం సెక్షన్ 74ను చేర్చారు. దీనివల్ల సాధారణ తప్పులుగా నమోదైన కేసులను విచారణాధారంగా మోసం కిందకు, అలాగే మోసం కింద ఉన్న కేసులను సాధారణ తప్పుల కిందకు మార్చే వెసులుబాటు కలుగుతుంది. గతంలో ఉన్న ప్లాంట్ లేదా మెషినరీ అనే పదాన్ని ఇకపై ప్లాంట్ మరియు మెషినరీగా మార్చారు. సఫారీ రిట్రీట్స్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల తలెత్తిన సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు ఈ మార్పు చేశారు. పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తుల తయారీదారులు పన్ను ఎగవేతకు పాల్పడకుండా ప్రత్యేక రిజిస్ట్రేషన్, నిబంధనలను ప్రవేశపెట్టారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పంపిణీలో స్పష్టతనిస్తూనే.. మున్సిపల్ ఫండ్, లోకల్ ఫండ్ వంటి నిర్వచనాలను సవరించారు. దీనివల్ల స్థానిక సంస్థలకు సంబంధించిన పన్ను వ్యవహారాల్లో గందరగోళం తొలగిపోనుంది. జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఏర్పాటు, ఈ–కామర్స్ కార్యకలాపాలు, వోచర్ల పైన పన్ను విధింపు వంటి అంశాల్లోనూ ఈ బిల్లు ద్వారా స్పష్టత చేకూరనుందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

## తెలంగాణలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలి

● అందుకు ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు ఏకం కావాలి ● తెలంగాణ బార్ కౌన్సిలుకి పోటీ చేస్తున్న పి అశోక్ కుమార్‌ని గెలిపించాలి ● ఆల్ ఇండియా ఎస్సి. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మన్. సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ బార్ కౌన్సిల్ కి అధ్యక్ష సభ్యులు గా పోటీ చేసిన పి. అశోక్ కుమార్ ని మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని అల్ ఇండియా ఎస్సి. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మన్. సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి. కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. సోమవారం బార్ కౌన్సిల్ పోటీ చేసిన పి. అశోక్ కుమార్ ప్రచార బృందం హైదరాబాద్ లోని పరివర్తన లా ఛాంబర్స్ లోని ఫోరం చైర్మన్ వడ్లమూరి. కృష్ణ స్వరూప్ ని కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శీ లోని అన్నీ కోర్టు ల్లో ఉన్న ఎస్సి. ఎస్టీ న్యాయవాదులు అంతా పి. అశోక్ కుమార్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవడానికి సిద్ధం గా ఉన్నారని ప్రకటించారు. అశోక్ కుమార్ గెలిస్తే.. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తెలంగాణ అసెంబ్లీ లో తీసుకోని రావడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పైన వత్తిడి తీసికొని వస్తారని ఆశభావశీ వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ. హై కోర్టు అడ్వకేట్స్ పి. మోహన్ రావు. సామ్రాట్ నరేందర్. తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు

విచారణ 12కి వాయిదా



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. "ఏపీ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోంది. కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదు. ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయి. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించింది" అని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. "భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు – నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు" అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు

# ఆశీర్వదించండి

● తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది ● వచ్చే ఎన్నికల్లో జాగృతి పోటీ చేస్తుంది ● విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా ● అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా ● బీఆర్ఎస్ నన్ను ఘోరంగా అవమానించింది.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తా ● మండలిలో కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. బీఆర్ఎస్‌లో ఏ బాధ్యత ఇచ్చినా మనస్ఫూర్తిగా పనిచేశా. పార్టీలో ప్రశ్నిస్తే నాపై కక్షగట్టారు. అక్కడే అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోతే రాష్ట్రంలో ఎలా ఉంటుంది? పార్టీ నన్ను ఘోరంగా అవమానించింది. ఈడీ, సీబీఐలతో పోరాడేటప్పుడు నాకు అండగా నిలవలేదు. కేసీఆర్‌పై కక్షతో బీజేపీ నన్ను జైలులో పెట్టించింది. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను"అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. "ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. నాది ఆస్తుల పంచాయతీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా" అని కవిత వ్యాఖ్యానించారు

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం కృషి

● ప్రధాని మోడీ పేదలకు ఎంతో చేస్తున్నారు ● వికసిత్ భారత్‌లో భాగంగా గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ యాక్ట్ 2025 ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) యాక్ట్–2025పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని, భారతీయ జనతా పార్టీని విమర్శించడమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పతాధికారుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర రథసారథి ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తదితర పదాధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీతో పాటు జీవనోపాధిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) యాక్ట్–2025పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని, భారతీయ జనతా పార్టీని విమర్శించడమే లక్ష్యంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేయడంతో పాటు, ఈ చట్టంపై అవాస్తవాలను వ్యాప్తి చేస్తూ ప్రజల్లో అపోహలు, అపార్థాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్షల కుట్రలను పటాపంచలు చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని రాంచందర్ రావు గారు పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా తిప్పికొట్టాలని రాష్ట్ర అధ్యక్షుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

● అందరికీ పర్యావరణ పరిరక్షణ గురించి తెలపాలి ● ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సిహెచ్ సాగర్ నేత ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆలోచన మేరకు మేడారంలో కాలుష్యరైత మేడారం జాతర జరగాలని నిర్మాణం కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గము ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు ఈనెల 28వ తారీకు నుంచి 31 వ తారీకు వరకు జరిగే ఆసియా ఖండంలోని అతిపెద్ద మేడారం మహా జాతర ఆదివాసి గిరిజన మహా జాతర సందర్భంగా దాదాపుగా రెండు కోట్ల యాభై లక్షల మంది ప్రజలు పాల్గొన్న పోతున్నారు కాబట్టి ఈ సందర్భంగా మేడారం మొత్తం కూడా కాలుష్యం బారిన పడబోతుంది గత 14 సంవత్సరాలుగా లక్షలాది క్యాట్ బ్యాగులు క్లాత్ బ్యాగులు పంచిపెట్టి ప్లాస్టిక్ రహితంగా కాలుష్య రహితంగా మేడారం నిర్మాణం కోసం ప్రజల్ని చైతన్యవంతులం చేయడం జరిగింది అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా తమ సంస్థ ఆధ్వర్యంలో వేలాది మందితో ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేయబోతుంది ఇప్పటికే వేలాదిమంది విద్యార్థులను ఇప్పటికే ప్రధాన నగరాలు నిర్వహించడం జరిగింది విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ గారిని కలిసి వారి చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ సంస్థ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా గవర్నర్ గారు మాట్లాడుతూ ఎవరూ చేయని పనిని ప్రపంచ పర్యావరణ సంస్థ వారు నిర్వహించడం అభినందనీయం ప్రతి ఒక్కరు ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వామ్యలై ప్రభుత్వం మీడియా ప్రజలందరూ కూడా కాలుష్యత్తు నిర్మాణం కోసం ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతమైన పౌరులుగా క్లీన్ మేడారం గ్రీన్ మేడారం సేవ్ మేడారం నినాదాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని అందుకు




తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతినిధి బృందం ఇవి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోశాధికారి రిజ్వాన్ జాతీయ యువజన కార్యదర్శి సుమీర్ తదితరులు మేడారంలో జరిగే భారీ ప్రదర్శనను ఇతర జిల్లాల్లో జరిగే ప్రపంచ పర్యావరణ సంస్థ మేడారం అవగాహన ర్యాలీలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .

## మేడారంకు వచ్చే భక్తులకు ఉత్తమ సేవలందించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర ఈనెల 25 నుంచి 31 వరకు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షతమైన రవాణా సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.సోలోమన్ అన్నారు. జాతర విధులకు నియమించబడే డ్రైవర్లు, కండక్టర్లు

కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.సోలోమన్

తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లను ఆయన ఆదేశించారు.

జాతర సమీపిస్తున్న తరుణంలో సోమవారం వరంగల్‌లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ జోన్ ఈడీ సోలోమన్, రీజనల్ మేనేజర్ దర్శనం విజయభాను ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్రంలోని అన్ని డిపోలకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లకు ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై కీలక దిశానిర్దేశం చేశారు. మేడారం జాతర సందర్భంగా భారీగా ప్రయాణికుల రద్దీ రానున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలోని అన్ని డిపోల సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లు సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా, క్రమశిక్షణతో వ్యవహరించేలా అవగాహన కల్పించాలన్నారు. మద్యం సేవించి విధులకు హాజరవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి అనుచిత ప్రవర్తనలకు చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలియజేయాలన్నారు.

ట్రాఫిక్ జామ్‌లు కాకుండా ఉండేందుకు, జిల్లా యంత్రాంగం, ట్రాఫిక్ పోలీస్ ఇతర శాఖలతో సమన్వయం కొనసాగించాలన్నారు. వీధుల్లో వాహనాలు నిలిచిపోవడం, ప్రమాదాలు లేదా ఇతర అసాధారణ సంఘటనలు జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. మేడారం జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్లు పి.మహేష్, కేశరాజు భానుకిరణ్, డిపో మేనేజర్లు పి.అర్పిత, రవిచంద్ర పాల్గొన్నారు.

## కుల వృత్తులను నాశనం చేసే కుట్రలపై సమిష్టిగా పోరాటం

రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తులను నాశనం చేసే కుట్రలపై అన్ని కులాలను కలుపుకొని సమిష్టిగా పోరాటానికి సన్నద్ధం అవుదామని బిఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గౌడ కులంపై ఎందుకు కక్ష ? అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎలికట్టి విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలగోని బాలరాజ్ గౌడ్, ఐలి వెంకన్న గౌడ్ తదితరులు హాజరై నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో కులవృత్తులను నాశనం చేసే చర్యకు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. బీసీలకు మేలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆ బీసీల కడుపులనే కొడుతుందని విమర్శించారు. గత ప్రభుత్వం చేప పిల్లలు గొర్రెలు గౌడ కులవృత్తిని గుర్తించి ఎన్నో పథకాలు స్వీకారం చుట్టారని చెప్పారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను పూర్తిగా ధ్వంసం చేసి ఆయా కులాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గౌడ కులాల పట్ల తీవ్రమైన కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని అన్నారు. నీరా సెంటర్లను, కళ్ళు దుకాణాలను ఎత్తివేయడంతో ఆ వ్యాపారంపై ఆధార పడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అక్రమ కేసుల తో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చిందితే ఇస్తామన్న పది లక్షల ఎక్స్రేషియా ఇప్పుడు వరకు అమలు చేయలేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలలో పై ఈ అంశాలపై ప్రత్యేక పట్లన రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని చెప్పారు. సమాజంలోని అన్ని బీసీ కులాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకుంటే బీసీ వర్గాలు తరిమి తరిమి కొడతాయని శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను ధ్వంసం చేసిందని మండిపడ్డారు. రెండేళ్లలో 751 మంది గీత కార్మికులు వృత్తిరీత్యా చెట్ల మీదిల్లి పడి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కానీ, వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదన్నారు. తూతూమంత్రంగా రూ.5లక్షలిచ్చి చేతులు దులుపు కొనే ప్రయత్నంలో ప్రభుత్వం ఉన్నదని, ఇచ్చిన మాట ప్రకారం రూ.10లక్షలు చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. రాజకీయంగా ఎదుర్కొలేక తమ వృత్తులపై ఆధారపడుతున్న వారిపై కేసులు, దాడులు చేయిస్తూ ఇంకా కులవృత్తులను ప్రభుత్వం బలహీనపరుస్తుందన్నారు. ఫుట్బాల్ , అందాల పోటీలకు వందల కోట్ల రూపాయలు వ్యయం చేసిన ప్రభుత్వం మరణించిన గీత కార్మికుల కుటుంబాలు రూ.10 కోట్లు ఇవ్వకపోవడంపై కల్లు గీత వృత్తిపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం బద్దంపడు తుందని ధ్వజమెత్తారు. అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలన్నారు. కల్లుగీత వృత్తి రక్షణే కాదు. అన్ని కులవృత్తులను కాపాడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బాలగోని బాల్రాజ్ గౌడ్



మాట్లాడుతూ కల్లుగీత వృత్తిమీద నార్కొటిక్, పోలీసుల దాడులు, కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అనేక ఉత్పత్తులు తయారుచేస్తూ అంతర్జాతీయంగా వ్యాపారం చేసేందుకు అవకాశమున్న నీరా భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కల్లుఅమ్మకాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తి పరిరక్షణ కు బలమైన ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉన్నదన్నారు. కుల వృత్తుల సమస్యలకు రాజ్యాధికారం పరిష్కారమని, ఆ దిశగా బిసిలంతా ఒక్కటై పోరాడాలన్నారు. సమావేశంలో గౌడ సంఘాల ప్రతినిధులు అంబాల నారాయణ గౌడ్, దుర్గయ్య గౌడ్, వీరస్వామి ప్రభాకర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గడ్డమీది విజయ కుమార్ గౌడ్, జిల్లాల నేతలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల అరెస్టులు సరికాదు : ఖండించిన టీపీటీఎఫ్

పెండింగు ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 2024 సంవత్సరం నుండి ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెన్షనరీ ప్రయోజనాల విడుదల కోసం నేడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ఉదయం నుండే ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఇంటివద్దనే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లలో నిర్బందించారు. పెండింగులో ఉన్న ఆర్థిక బిల్లులను విడుదల చేయకుండా ప్రజాస్వామ్య పద్దతిలో పోరాటాలకు పిలుపునిచ్చిన ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి లు



ఖండించారు. వారిని వెంటనే పోలీస్ స్టేషన్ ల నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగులో ఉన్న బిల్లులను, డీఏలను విడుదల చేయాలని కోరారు.

# బీసీల అభివృద్ధికి బాటలు వేయాలి

● బీసీ కుల కార్పొరేషన్లు పూర్తిస్థాయిలో ప్రకటించాలి ● బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశానికి స్వాతంత్య్రం వచ్చి 7దశాబ్దాలు గడిచి పోయినా..బీసీలు ఇంకా అన్ని రంగాల్లో అట్టడుగు స్థాయిలో ఉండటం మన దౌర్భాగ్యమని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.ఎన్ మారేష్ ఆవేధన వ్యక్తం చేశారు. పట్టుమని పదిశాతం లేని అగ్రకుల నేతల పాలనలో రాజ్యాధికారం వాటా అందని ద్రాక్షగా మిగిలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీసీ కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మారేష్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్లను పూర్తిస్థాయిలో ప్రకటించి వారి వారి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని కోరుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న పూర్తి స్థాయిలో బీసీ కార్పొరేషన్లు ప్రకటించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న 140 బీసీ కుల సంఘాలకు న్యాయం జరిగేలా ప్రతి కులం కూడా తమ ఆత్మ గౌరవానికి సమాజంలో గుర్తింపు లభించాలంటే తమ కులానికి ఒక చైర్మన్ కావాలని బలంగా విశ్వసిస్తున్నాయి ఇట్టి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం జాప్యం చేయకుండా అన్ని కులాలకు న్యాయం జరిగేలాగా కార్పొరేషన్లు వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం. వారి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించి బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా బీసీలకు రుణాల్లో అందజేయాలని కోరుతున్నాం నానాటికి కులవృత్తులు కుదేలైపోతున్న తరుణంలో బీసీలకు ఆర్థికంగా ప్రభుత్వం అండగా నిలబడాలని కోరుతున్నాం. ఇప్పటికే కొన్ని బీసీ కులాల కార్పొరేషన్లను ప్రకటించి మిగతా కులాలు ప్రకటించకపోవడం వలన ప్రకటించని బీసీ కులాలలో అసంతృప్తి తీవ్రస్థాయిలో వ్యక్తం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాం బీసీల ఆత్మ గౌరవాన్ని గౌరవిస్తూ బీసీలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా



నిలవాలని కోరుతున్నాం రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధి చెందిందే రాష్ట్రం అభివృద్ధి చెందదనే విషయాన్ని పాలకులు గుర్తించుకోవాలి రాష్ట్ర ఖజానాకు బీసీలు పన్నుల ద్వారా కడుతున్న ఆదాయమే ప్రధాన ఆదాయ వనరు అనే విషయాన్ని పాలకులు గుర్తించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ కార్పొరేషన్ ప్రకటించాలని లేకపోతే విజయవాడ వేదికగా నిరాహార దీక్షకు దిగుతామని తెలియజేస్తున్నామని మారేష్ తెలిపారు. ఈ సమావేశంలో 35 పైగా కుల సంఘాల నాయకులు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల తోపాటు జక్క శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, ఆకునూరు సుబ్బారావు, చక్రవర్తి, నాగేంద్ర, సూరిబాబు తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.





# ఢిల్లీతో పోటీ పడుతున్న భాగ్యనగరం

**హైదరాబాద్ గాలి పీల్చితే ప్రమాదమే! - - దారుణంగా పడిపోతున్న వాయు నాణ్యత**
**ఈ ఏడాది తొలి రోజున 300 దాటిన వాయు నాణ్యత సూచీ**
**- కాదంటున్న సీపీసీబీ - థర్డ్‌పార్టీ, గూగుల్ యాప్, సీపీసీబీ సూచీల్లో వ్యత్యాసాలతో అయోమయం**

**వాయు కాలుష్యం విషయంలో మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని ఢిల్లీతో పోటీ పడుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. వాయు కాలుష్యం గురించి టాపిక్ వస్తే అంతా ఢిల్లీ గురించి మాట్లాడుకుంటారు.. కానీ, అతి త్వరలోనే హైదరాబాద్ ఆ ప్లేస్‌కు చేరుకునేలా ఉంది. ఎందుకంటే నగరంలో ఎయిర్ క్వాలిటీ రోజు రోజుకు పడిపోతుంది. 2026 కొత్త ఏడాది తొలిరోజున పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 వరకు చేరుకున్నట్లు కొన్ని థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీలు వెల్లడించాయి. . ఇది థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీల లెక్క, కానీ సీపీసీబీ ఏర్పాటు చేసిన సూచీలలో కొత్త ఏడాది గరిష్ఠంగా 170 వరకే నమోదుకావడం గమనార్హం. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే. మరిన్ని వివరాలలోకి వెళితే...**

అసలు గాలి పీల్చితే ప్రమాదకరమంటున్న శాస్త్రవేత్తలు గాలిలో నాణ్యత పడిపోవడంలో హైదరాబాద్ నగరం దేశ రాజధాని దిల్లీతో పోటీ పడుతోంది. కొత్త ఏడాది తొలి రోజున పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 వరకు చేరుకుంది. ఇది థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీల ప్రకారం లెక్క. కానీ సీపీసీబీ ఏర్పాటు చేసిన సూచీలలో మాత్రం కొత్త ఏడాది గరిష్ఠంగా 170 వరకే నమోదు కావడం గమనార్హం. సీపీసీబీ సూచించే కొలతల్లో కచ్చితత్వం లేదని కొందరు విశ్రాంత ప్రొఫెసర్లు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని 14 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ పరికరాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా పీసీబీ గరిష్ఠ, కనిష్ఠ సూచీలను వెల్లడిస్తోంది. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే అని చెబుతోంది. డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే ఉంది. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉండటం గమనార్హం. ఇంత వ్యత్యాసం ఉండకూడదని ఒక పక్క శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి నాణ్యతను యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే మెషిన్ల ధర ఒక్కొక్కటి దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుంది. పీసీబీ వాడుతున్న పరికరాలు ఆ స్థాయిలో పని చేయలేవని పరిశోధకులు చెబుతున్నారు.

**మూడు రకాల గాలి కాలుష్యం :**

గాలిలో కాలుష్యాన్ని బయో, ఫిజికల్, కెమికల్ రియాక్టివ్‌లని మూడు రకాలుగా పరిగణనలోకి తీసుకుని నాణ్యతను కొలుస్తారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి వ్యర్థాల వాసనలన్నీ మొదటి రకంలోకే వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో రకంలోకి తీసుకుంటారు. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ డయాక్సైడ్, సల్ఫర్, మిథనాల్, నైట్రోజన్ ఆక్సైడ్, బెంజిన్ తదితరాలను కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి సోకే ప్రమాదం ఉంటుంది.


**కేపీహెచ్‌బీలో ఏక్యూఐ 302 :**

శనివారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ కూకట్పల్లి హౌజింగ్ బోర్డు కాలనీలోని గాలిలో వాయు నాణ్యత సూచీ 302 సూచించింది. ఇది దిల్లీలో ఏక్యూఐ(ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)తో సమానంగా ఉంది. కానీ, ఈ ప్రాంతంలో సీపీసీబీ (సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కు సంబంధించిన వాయు నాణ్యతను లెక్కించే సూచీలే లేవు. శనివారం సీపీసీబీ లెక్కల ప్రకారం హైదరాబాద్‌లోని బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో ఏక్యూఐ గరిష్ఠంగా 142, రామచంద్రాపురంలో కనిష్ఠంగా 73 నమోదవడం గమనార్హం.

**అమ్మో 35 సిగరెట్లు తాగినట్లే! :**

గాలి నాణ్యత 100 దాటితేనే చాలా ప్రమాదకరం. ఒకవేళ 300లకు చేరితే ఆ గాలి పీల్చిన వారికి పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశముంది. దాన్ని పీలిస్తే రోజుకు 30 నుంచి 35 సిగరెట్లు కాల్చిన దానితో సమానమని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. గాలి నాణ్యతను సీపీసీబీ నమోదు చేస్తున్నా, ఎక్కడా కచ్చితమైన లెక్కలు రావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. థర్డ్ పార్టీ, గూగుల్ యాప్, సీపీసీబీ ప్రకటిస్తున్న సూచీలకు చాలా వ్యత్యాసం ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.

నగరంలో స్వచ్ఛమైన గాలి దొరకడం కష్టంగానే మారుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు హైదరాబాద్ సరాసరి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) ఒక్క రోజు కూడా నాణ్యమైన గాలి (గుడ్ ఎయిర్) లేదని నివేదికలు చెబుతున్నాయి. గడచిన నాలుగేళ్లలో డిసెంబరు నెల వాయు కాలుష్యం (ఏక్యూఐ) పరిశీలిస్తే ఈ ఏడాది రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ఏక్యూఐ 50 లోపు ఉంటే స్వచ్ఛమైన గాలిగా పేర్కొంటారు. ఈ ఏడాది జనవరి నుంచి గడచిన 337 రోజుల్లో 203 రోజులు సాధారణ స్థాయిలో ఉండగా, 110 రోజులు పూర్ ఏక్యూఐ నమోదు కాగా.. 23 రోజులు అన్‌హెల్దీగా పేర్కొంటున్నారు. 2022 నుంచి డిసెంబరు నెల వాయు నాణ్యత సూచీ పరిశీలిస్తే ఈ ఏడాది 185గా ఉంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో వాయు కాలుష్యం నమోదు కాలేదు.




**14 ప్రాంతాలలో**

సీపీసీబీ సూచించే కొలతల్లో కచ్చితత్వం లేదని కొందరు నిపుణులు ఆరోపిస్తున్నారు. నగరంలోని 14 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ పరికరాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా గరిష్ఠ, కనిష్ఠ సూచీలను వెల్లడిస్తోంది. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే. డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉంది. అయితే ఇంత వ్యత్యాసం ఉండకూడదని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఎయిర్ క్వాలిటీని యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే యంత్రాల ధర ఒక్కొక్కటి రూ.30 లక్షల వరకు ఉంటుందని, పీసీబీ వాడుతున్న పరికరాలు అంత ఖరీదైనవి కాదని తెలుస్తోంది.

డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉంది. ఇంత వ్యత్యాసం ఉండకూడదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి నాణ్యతను యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే యంత్రాల ధర ఒక్కొక్కటి దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుంది. పీసీబీ వాడుతున్న పరికరాలు ఆ స్థాయిలో లేవని పరిశోధకులు చెబుతున్నారు.

**మూడు రకాల గాలి కాలుష్యం**

గాలిలో కాలుష్యాన్ని బయో, ఫిజికల్, కెమికల్ రియాక్టివ్‌లని మూడు రకాలుగా పరిగణనలోకి తీసుకుంటారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యర్థాల వాసనలన్నీ మొదటి రకంలోకి వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో రకంలోకి తీసుకుంటారు. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్, మిథనాల్, బెంజిన్ తదితరాలను కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి సోకుతాయి.

**అంతర్జాతీయ ప్రమాణాలే**

గాలిలో వివిధ అంశాల ఆధారంగా ఏక్యూఐని గణిస్తాం. జాతీయ స్థాయి గాలినాణ్యత ప్రమాణాల ప్రకారమే పీసీబీ లెక్కిస్తుంది. థర్డ్ పార్టీ యాప్‌లు యూఎస్‌ఈపీఏ ప్రమాణాల ప్రకారం లెక్కిస్తున్నాయి. దానివల్ల వ్యత్యాసం ఉంటుంది. కనిష్ఠాన్ని పరిగణనలోకి తీసుకోకుండా గరిష్ఠం మాత్రమే యాప్‌లు చూపిస్తున్నాయి. పీసీబీ మాత్రం సగటును తీసుకుంటుంది. మన జాతీయ ప్రమాణాలతో కాకుండా యూఎస్‌ఈపీఏ ప్రమాణాలతో పరిశీలిస్తే మన దగ్గర ఏక్యూఐ ఎక్కువగా ఉన్నట్లు వస్తోంది.



**కేపీహెచ్‌బీలో ఏక్యూఐ 302**

శనివారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీలో గాలిలో వాయు నాణ్యత సూచీ 302 సూచించింది. ఇది దిల్లీలో ఏక్యూఐ(ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)తో సమానం. కానీ, ఈ ప్రాంతంలో సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కు సంబంధించిన వాయు నాణ్యతను లెక్కించే సూచీలు లేవు. శనివారం సీపీసీబీ లెక్కల ప్రకారం హైదరాబాద్‌లోని బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో ఏక్యూఐ గరిష్ఠంగా 142, రామచంద్రాపురంలో కనిష్ఠంగా 73 నమోదైంది.

**అమ్మో... 35 సిగరెట్లు తాగినట్లే!**

గాలి నాణ్యత 100 దాటితేనే ప్రమాదకరం. ఒకవేళ 300లకు చేరితే.. ఆ గాలి పీల్చిన వారికి పలురకాల వ్యాధులు సంక్రమించే అవకాశముంది. దాన్ని పీలిస్తే రోజుకు 30–35 సిగరెట్లు కాల్చిన దానితో సమానమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. గాలి నాణ్యతను సీపీసీబీ నమోదు చేస్తున్నా.. ఎక్కడా కచ్చితమైన లెక్కలు రావడం లేదన్న విమర్శలున్నాయి. థర్డ్‌పార్టీ, గూగుల్ యా ప్, సీపీసీబీ ప్రకటిస్తున్న సూచీలకు చాలా వ్యత్యాసం ఉండటమే ఇందుకు కారణం.

**పుట్టబోయే బిడ్డ మెదడుకు దెబ్బ :**

ఈ వాయు కాలుష్యం వల్ల భూమిపైన జీవిస్తున్న మనకే కాకుండా.. భూమిపై అడుగు పెట్టబోయే పుట్టబోయే బిడ్డ మెదడును కూడా దెబ్బతీస్తుందని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి. గర్భంతో ఉన్న మహిళలు వాయు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, ఫైన్ పార్టీకులేట్ మేటర్ బ్లాక్ కార్బన్ వంటి కాలుష్యాలు గర్భంలో ఉన్న శిశువు మెదడుకు ప్రమాదంగా మారాయి. గర్భధారణ సమయంలో హెయిర్ పొల్యూషన్ బారిన మహిళలు పడడం వల్ల అభివృద్ధి చెందుతున్న శిశువు మెదడు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని లాండ్ సెట్ ప్లానిటరీ హెల్త్ జర్నల్ లో పబ్లిష్ అయిన ఒక అధ్యయనం పేర్కొంది. రెండు లేదా మూడు నెలల ప్రెగ్నెన్సీ సమయంలో ఈ ప్రభావం అధికంగా ఉండవచ్చని తెలిపింది.

బార్సిలోనా లైఫ్ స్టడీ కోహట్ ఆధారంగా 754 గర్భిణీలపై వాయు కాలుష్య ప్రభావాలను పరిశోధకులు స్టడీ చేయగా స్పెషలైజ్డ్ అల్ట్రాసౌండ్ ద్వారా ఫీటల్ బ్రెయిన్ స్ట్రక్చర్లను విశ్లేషించారు.

**బి వి రమణ 9440710015...**



## పర్యావరణ నిబంధనల ఉల్లంఘన




పర్యావరణ నిబంధనల అమలులో కట్టుదిట్టమైన వైఖరిని అవలంబిస్తూ..తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను బెంచ్‌మార్క్‌గా తీసుకుని వాటికంటే మెరుగైన ఫలితాలు సాధించాలని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పరిశ్రమలకు అనుమతులు, నిబంధనల అమలు, వైద్య సంస్థల పర్యవేక్షణ, ప్రయోగశాలల బలోపేతం, విధానపరమైన సంస్కరణలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,274 పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించగా.. నిబంధనలు ఉల్లంఘించిన 149 పరిశ్రమల మూసివేతకు ఆదేశాలు జారీ చేసినట్లు పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి సీఎస్‌కు వివరించారు. మరో 840 పరిశ్రమలకు కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన రెండు వైద్య సంస్థలపై చర్యలకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆదేశాలు జారీ చేసిందన్నారు. సమావేశంలో పీసీబీ పలు నిర్ణయాలు తీసుకుంది. జాతీయ గాలి నాణ్యత పర్యవేక్షణ కార్యక్రమం కింద లక్షకు మించి జనాభా ఉన్న పట్టణాల్లో కొత్తగా 40 గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నది అందులో ఒకటి. హైదరాబాద్‌లో రియల్‌టైమ్ సమాచారం కోసం కొత్తగా 13 నిరంతర గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నది మరో నిర్ణయం. సీఎఫ్‌ఈ, సీఎఫ్‌వో టాస్క్‌ఫోర్స్ నిపుణుల సలహా కమిటీల పదవీకాలాన్ని 2026 ఆగస్టు 31 వరకు పొడిగించారు.

## నిత్యం రోడ్డెక్కుతున్న 50 లక్షల వాహనాలు!



హైదరాబాద్‌లో దాదాపు 80 లక్షల వాహనాలుంటే రోజూ సగటున 50 లక్షల వరకు రోడ్డు మీదకు వస్తున్నాయి. వీటి నుంచి వెలువడే పొగ గాలి నాణ్యతను తీవ్ర ప్రభావితం చేస్తోంది. వీటితో పాటు భవన నిర్మాణాలు, చెత్తాచెదారం, మురుగు, పరిశ్రమల నుంచి వెలువడే ఘాటు వాసనలు వాయు నాణ్యతను మరింత క్షీణింపచేస్తున్నాయి.గాలిలోని వివిధ రకాలైన అంశాల ఆధారంగా ఏక్యూఐని గణిస్తాం. జాతీయ స్థాయి గాలి నాణ్యత ప్రమాణాల ప్రకారమే కాలుష్య నియంత్రణ మండలి లెక్కిస్తుంది. థర్డ్ పార్టీ యాప్‌లు యూఎస్‌ఈపీఏ ప్రమాణాల ప్రకారం కొలుస్తున్నాయి. దానివల్ల కొంత వ్యత్యాసం ఉంటుంది. కనిష్ఠాన్ని పరిగణనలోకి తీసుకోకుండా గరిష్ఠమైన దాన్ని మాత్రమే యాప్‌లు చూపిస్తున్నాయి. పీసీబీ సగటును మాత్రమే తీసుకుంటుంది. మన జాతీయ ప్రమాణాలతో కాకుండా యూఎస్‌ఈపీఏ ప్రమాణాలతో పరిశీలిస్తే మన దగ్గర గాలి నాణ్యత తక్కువగా ఉన్నట్లు వస్తోంది –

# రూట్ 41వ శతకం




ఆస్ట్రేలియా మరియు ఇంగ్లాండ్ మధ్య యాషెస్ 2025-26 సిరీస్లో ఐదవ టెస్ట్ జనవరి 4, ఆదివారం నుండి సిడ్నీ క్రికెట్ గ్రౌండ్లో జరుగుతోంది. టెస్టు రెండో రోజున, రూట్ 160 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్లో తన 41వ టెస్ట్ సెంచరీని పూర్తి చేశాడు. 242 బంతుల్లో, అతను 15 బౌండరీల సహాయంతో 160 పరుగులు చేసి, ఈ సంవత్సరంలో తన మొదటి సెంచరీని కూడా నమోదు చేశాడు. ఆస్ట్రేలియాలో రూట్ రెండవ సెంచరీ ఈ సిరీస్ ప్రారంభానికి ముందు, రూట్ ఆస్ట్రేలియాలో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. కానీ బ్రిస్బేన్లో జరిగిన డే-నైట్ టెస్టులో అజేయంగా 138 పరుగులు చేసి తన ఖాతా తెరిచాడు. ఇప్పుడు, ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ఆస్ట్రేలియా గడ్డపై తన రెండవ సెంచరీని సాధించాడు. 41వ టెస్ట్ సెంచరీతో రూట్ పాంటింగ్తో సమంగా నిలిచాడు 35 ఏళ్ల రూట్ టెస్ట్ సెంచరీల విషయంలో రికీ పాంటింగ్తో సమంగా నిలిచాడు. అంతేకాకుండా, మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్తో పోలిస్తే ఐదు మ్యాచ్లు తక్కువ ఆడినప్పటికీ, అత్యధిక టెస్ట్ సెంచరీలు సాధించిన బ్యాటర్ల జాబితాలో అతను ఇప్పుడు పాంటింగ్తో కలిసి సంయుక్తంగా మూడవ స్థానంలో ఉన్నాడు. పాంటింగ్ 168 మ్యాచ్లలో ఈ మైలురాయిని చేరుకోగా, రూట్ 163 మ్యాచ్లలోనే ఈ అరుదైన ఘనతను సాధించాడు. టెస్ట్ క్రికెట్లో అత్యధిక సెంచరీలు సాధించిన వారిలో రూట్ ఇప్పుడు సచిన్ టెండూల్కర్ మరియు జ్యాక్ కల్లిస్ తర్వాత మాత్రమే ఉన్నాడు.రూట్ ఇంగ్లాండ్ను పటిష్టమైన స్థితికి చేర్చాడు సిరీస్ ఓడిపోయిన తర్వాత, చివరి రెండు మ్యాచ్లలో తమ సర్వశక్తులు ఒడ్డి పోరాడటానికి ఇంగ్లాండ్ తమ ఆటను మెరుగుపరుచుకున్నట్లు కనిపిస్తోంది. మెల్బోర్న్లో జరిగిన నాల్గవ టెస్టులో విజయం సాధించిన తర్వాత, ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్లో 384 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ చేస్తూ 57/3 స్కోరుతో కష్టాల్లో పడినప్పుడు, హ్యారీ బ్రూక్ (84) మరియు రూట్ నాల్గవ వికెట్కు 169 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జేమీ స్మిత్ (46) కూడా రూట్తో కలిసి 94 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 166/2 స్కోరుతో బదులిచ్చింది, ట్రావిస్ హెడ్ తన సెంచరీ దిశగా పయనిస్తున్నాడు. ఐదవ టెస్ట్ కోసం ఆడే జట్టు ఇంగ్లాండ్: జాక్ క్రాలీ, బెన్ డకెట్, జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), విల్ జాక్స్, బ్రైడన్ కార్స్, మాథ్యూ పాట్స్, జోష్ టంగ్ ఆస్ట్రేలియా: ట్రావిస్ హెడ్, జేక్ వెదరాల్డ్, మార్నస్ లబుషేన్, స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, అలెక్స్ క్యారీ (వికెట్ కీపర్), కామెరాన్ గ్రీన్, బ్యూ వెబ్స్టర్, మైఖేల్ నెసర్, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్.




# టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ మార్పు..!




భారత్-బంగ్లాదేశ్ మధ్య చోటు చేసుకుంటున్న ఉద్రిక్త పరిస్థితులు టీ20 వరల్డ్ కప్ కు సమస్యగా మారాయి. ముఖ్యంగా ఈ మెగా టోర్నీకి ఆతిథ్యమిస్తున్న భారత్ కు ఇబ్బందికరంగా మారాయి. బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలను సాకుగా చూపుతూ ఆ దేశ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను ఐపీఎల్ నుంచి అర్ధాంతరంగా తప్పించిన బీసీసీఐకి.. మీ దేశంలో వరల్డ్ కప్ మ్యాచ్ లు ఆడబోమని చెప్పి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు షాకిచ్చింది. దీంతో ఐసీసీ కూడా ఇరుకునపడింది. బంగ్లాదేశ్ లో హిందువుల హత్యల వ్యవహారాన్ని ఐపీఎల్ లో కోల్ కతా నైట్ రైడర్స్ కొనుగోలు చేసిన బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహ్మాన్ కు ముడిపెట్టి దూకుడుగా వ్యవహరించిన బీసీసీఐకి.. ఆ దేశ క్రికెట్ బోర్డు షాకి?చ్చింది. వచ్చే నెలలో జరగాల్సిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ లను భద్రతా కారణాలను సాకుగా చూపుతూ భారత్ నుంచి మార్చాలని ఐసీసీని కోరింది. దీంతో ఇప్పుడు బంగ్లాదేశ్ విజ్ఞప్తిపై స్పందించిన తప్పని పరిస్థితి ఐసీసీకి ఎదురవుతోంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు విజ్ఞప్తిపై ఐసీసీ ఇంకా అధికారికంగా స్పందించలేదు. అయితే బంగ్లాదేశ్ లేకుండా భారత్ లో టీ20 వరల్డ్ కప్ నిర్వహించే పరిస్థితి కూడా లేకపోవడంతో ఈ మెగా టోర్నీ షెడ్యూల్ లో ఐసీసీ మార్పులు చేస్తోంది. బంగ్లాదేశ్ ఆడాల్సిన మ్యాచ్ లను భారత్ నుంచి శ్రీలంకకు మారుస్తూ కొత్త షెడ్యూల్ ను ఐసీసీ సిద్ధం చేసినట్లు సమాచారం. దీన్ని త్వరలోనే విడుదల చేయబోతోంది. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా షెడ్యూల్ మారుస్తున్న ఐసీసీ భారీ నష్టాలు ఎదుర్కోక తప్పేలా లేదు. ఫిబ్రవరి 7న టీ20 వరల్డ్ కప్ భారత్ లో ప్రారంభం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత్ లో వేదికల్ని కూడా భారీ ఎత్తున సిద్ధం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో షెడ్యూల్ మార్పు వల్ల ఇటు భారత్ లో, అటు శ్రీలంకలో రెండు చోట్లా ఐసీసీకి ఆర్థికంగా నష్టం తప్పదు. అయినా ఐసీసీ అలాగే ముందుకెళ్లక తప్పని పరిస్థితి ఎదురవుతోంది. లేకపోతే టీ20 వరల్డ్ కప్ ను సకాలంలో నిర్వహించలేకపోయారన్న అపప్రదను ఎదుర్కోక తప్పదు. దీంతో ఐసీసీ ఆర్థిక భారాన్ని కూడా భరించి షెడ్యూల్ లో మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొత్త షెడ్యూల్ ను ఇవాళ, రేపట్లో ప్రకటించే అవకాశం ఉంది.


# ఆస్ట్రేలియా స్కోర్ రహస్యం

యాషెస్లో మ్యాచ్ చూస్తున్నప్పుడు, ఆస్ట్రేలియాలో క్రికెట్ స్కోర్లను వేరే విధంగా ఎందుకు ప్రదర్శిస్తారో చాలామంది ఆశ్చర్యపోయేవారు. సాధారణంగా, వికెట్ల ముందు పరుగులు చూపించడం సాధారణ నియమం. అయితే, ఆస్ట్రేలియా పరుగుల ముందు వికెట్లు చూపించే వేరే సంప్రదాయాన్ని అనుసరిస్తుంది. 19వ శతాబ్దంలో అసోసియేషన్ గ్రౌండ్ మరియు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్కు మొదటి క్యూరేటర్గా మారిన మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ చేసిన ఉదాహరణ కారణంగా కొన్నిసార్లు ఆస్ట్రేలియాలో మొదటిసారి క్రికెట్ మ్యాచ్ చూస్తున్న కొత్త వ్యక్తికి ఇది గందరగోళం కలిగించవచ్చు. ఈ సంప్రదాయాన్ని మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ ప్రారంభించారు మరియు ఈ ఆలోచన సాధారణ ఇంగ్లీష్ స్కోర్కార్డ్ల పట్ల అయిష్టత నుండి పుట్టింది.

ఆస్ట్రేలియాలో క్రికెట్ స్కోర్కార్డ్లు ఎందుకు వెనుకకు పరుగెత్తుతాయి?

ఆస్ట్రేలియన్ టెలివిజన్లో, క్రికెట్ స్కోర్కార్డ్లు అసాధారణ రీతిలో చిత్రీకరించబడతాయి. సాధారణంగా, వికెట్ల ముందు పరుగులు చూపబడతాయి, కానీ ఆస్ట్రేలియా సాధారణ ట్రెండ్ నుండి కొంత భిన్నంగా వెళ్లడానికి ఇష్టపడుతుంది, పరుగుల ముందు వికెట్లు చూపిస్తుంది. ఉదాహరణకు, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో, మీరు స్కోర్కార్డ్ను 200/4 అని చదువుతారు, కానీ ఆస్ట్రేలియాలో, దీనిని 4/200 అని చూపుతారు. ఈ అసాధారణ దృగ్విషయం వెనుక కారణం 19వ శతాబ్దంలో ఒక సంప్రదాయం మరియు మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ నెడ్ గ్రెగొరీ రూపొందించిన స్కోరుబోర్డు.తన క్రికెట్ కెరీర్కు వీడ్కోలు పలికిన తర్వాత, నెడ్ మిలిటరీ మరియు సివిల్ గ్రౌండ్కు కేర్టేకర్ అయ్యాడు మరియు తరువాత అసోసియేషన్ గ్రౌండ్ మరియు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్కు మొదటి క్యూరేటర్ అయ్యాడు. అతను 1986లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (రాజ+)లో మొట్టమొదటి యాంత్రికంగా సర్దుబాటు చేయగల స్కోరుబోర్డును రూపొందించి నిర్మించాడు.కొత్త స్కోర్బోర్డ్పై పనిచేస్తున్నప్పుడు, నెడ్ ఇంగ్లీష్ స్కోర్కార్డ్ల పట్ల తనకున్న అయిష్టతను వ్యక్తం చేశాడు మరియు అది వేదిక వద్ద ఉన్న ప్రేక్షకులకు తగినంత సమాచారాన్ని అందించలేదని అభిప్రాయపడ్డాడు. అతను స్కోర్బోర్డులకు కొన్ని మార్పులు చేశాడు, అందులో స్కోర్కార్డ్ను వేరే విధంగా చూపించడం కూడా ఉంది. వికెట్లకు ముందు పరుగులు చూపించే ఆంగ్ల అభ్యాసానికి అతను సరిగ్గా విరుద్ధంగా వెళ్ళాడు - ఈ సంప్రదాయాన్ని ఇంగ్లాండ్ ప్రారంభించి, ఇతర దేశాలు క్రమంగా స్వీకరించాయి.గ్రెగొరీ చేసిన మార్పులు త్వరలోనే స్వీకరించబడ్డాయి మరియు ఆస్ట్రేలియాలోని ఇతర మైదానాలు కూడా తరువాత అదే సాధన చేయడం ప్రారంభించాయి. ముఖ్యంగా, అతను మూడు స్కోరుబోర్డులను తయారు చేశాడు. మొదటిది 1896 నుండి 1905 వరకు వాడుకలో ఉంది, మరొకటి 1905 నుండి 1924 వరకు ఉపయోగించబడింది, మరియు మూడవది 1923లో నిర్మించబడి 1983 వరకు వాడుకలో ఉంది. ఈ స్కోర్బోర్డులన్నీ తమ రూపకల్పనలో ఒక సాధారణ విషయాన్ని కలిగి ఉన్నాయి - పరుగుల కంటే ముందు వికెట్లను చూపడం. ఒక వ్యక్తి ఆలోచన ఆస్ట్రేలియా గడ్డపై స్కోర్కార్డ్ల రూపాన్ని మార్చివేసింది.

నెడ్ గ్రెగొరీ ఎవరు? ఆస్ట్రేలియా పద్ధతిలో స్కోర్కార్డులు రాసే విధానం వెనుక ఉన్న ఆ ఆవిష్కర్త, మార్చి 1877లో మెల్బోర్న్లో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు మరియు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మొట్టమొదటి టెస్ట్ మ్యాచ్లో భాగమయ్యాడు. చారిత్రాత్మకంగా ముఖ్యమైన సంఘటనలలో భాగమయ్యే నేర్పు గ్రెగొరీకి ఉన్నట్లు అనిపిస్తుంది, ఎందుకంటే అతను ఇంగ్లాండ్పై




ఒక్క పరుగు కూడా చేయకుండానే డకౌట్ అయిన మొదటి బ్యాట్స్మన్గా నిలిచాడు. మొత్తంగా, అతను రెండు ఇన్నింగ్స్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు.

# వ్యూహాత్మక రిటైర్మెంట్లు



ఒటాగో వోల్ట్స్ మరియు నార్తర్న్ డిస్ట్రిక్ట్స్ మధ్య జరిగిన సూపర్ స్మాష్ మ్యాచ్లో ఒకే ఇన్నింగ్స్లో ఇద్దరు బ్యాటర్లు రిటైర్ అవ్వడం అనే అపూర్వ సంఘటన చోటుచేసుకుంది. జనవరి 4న మౌంట్ మాంగనూయిలో జరిగిన ఈ మ్యాచ్లో, అవసరమైన వేగంతో పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్న ఇద్దరు బ్యాటర్లను రన్ ఛేజింగ్ సమయంలో నార్తర్న్ డిస్ట్రిక్ట్స్ జట్టు పెవిలియన్కు వెనక్కి పిలిచింది. అంతకుముందు, 2022 టీ20 బ్లాస్ట్ మ్యాచ్లో ఇద్దరు బ్యాటర్లు రిటైర్డ్ అవుట్ అయ్యారు, కానీ వారు వేర్వేరు ఇన్నింగ్స్లలో ఉన్నారు.నార్తర్న్ డిస్ట్రిక్ట్స్ యొక్క వ్యూహాత్మక రిటైర్మెంట్లు ఉత్కంఠభరితమైన ముగింపుకు దారితీశాయిమౌంట్ మాంగనూయిలో, వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా రిటైర్డ్ అయిన మొదటి ఆటగాడు రావల్. అతను వేగం పెంచడానికి ఇబ్బంది పడుతున్నాడు మరియు 28 బంతుల్లో 23 పరుగులు చేసి నాటౌట్గా ఉన్నాడు. దీంతో, 17వ ఓవర్ ప్రారంభానికి ముందే అతన్ని వెనక్కి పంపారు. అతని సహచరుడు బెల్, 13 బంతుల్లో కేవలం తొమ్మిది పరుగులు మాత్రమే చేసి క్రీజులో ఇబ్బంది పడుతున్నాడు. బెన్ పొమారే మరియు స్కాట్ కుగెలీజ్న్ ఈ ఇద్దరు బ్యాటర్ల స్థానంలో వచ్చి తమ ఇన్నింగ్స్ను సిక్సర్లతో ప్రారంభించారు.నాటకీయ చివరి ఓవర్ ఛేజింగ్ రావల్ స్థానంలో వచ్చిన కెప్టెన్ పొమారే, పేసర్ డ్రాను ఫెర్నెస్పై సిక్సర్తో తన ఇన్నింగ్స్ను ప్రారంభించాడు. అతను 10 బంతుల్లో 20 పరుగులు చేశాడు. కుగెలీజ్న్ కూడా స్ట్రైక్ తీసుకున్న వెంటనే జాక్ గిబ్సన్పై సిక్సర్తో తన ఇన్నింగ్స్ను ప్రారంభించాడు. చివరి ఓవర్లో నార్తర్న్ డిస్ట్రిక్ట్స్కు 19 పరుగులు అవసరమయ్యాయి.తొలి బంతికి టిమ్ ప్రింగిల్ సింగిల్ తీశాడు. అది బీమర్ కావడంతో నో-బాల్గా ప్రకటించారు. కుగెలీజ్న్ స్ట్రైక్ తీసుకుని, తర్వాతి ఐదు బంతుల్లో మూడు బౌండరీలు బాదగలిగాడు.చివరి బంతికి కేవలం మూడు పరుగులు అవసరమయ్యాయి. కానీ బ్యాటర్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేయగలిగాడు, దాంతో మ్యాచ్ టైగా ముగిసింది. కుగెలీజ్న్ 12 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 34 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు.బ్యాటర్లను రిటైర్డ్ అవుట్ చేయడం అనేది క్రికెట్ యొక్క ఈ పొట్టి ఫార్మాట్లో ఒక కొత్త ట్రెండ్గా మారింది.

# పారిస్ డెర్బీలో పిఎస్జి గెలుపు




డెజైర్ డూయే మరియు ఉస్మాన్ డెంబెలే పారిస్ సెయింట్-జర్మైన్ స్టార్టింగ్ ఎలెవన్లోకి తిరిగి వచ్చి, ఆదివారం పారిస్ ఎఫ్సిపై 2-1 తేడాతో విజయాన్ని అందించారు. దీనితో ఫ్రెంచ్ రాజధాని నగరం 1990 తర్వాత తన మొదటి అగ్రశ్రేణి డెర్బీని ఆస్వాదించింది. లూయిస్ ఎన్రిక్ నేతృత్వంలోని రెండో స్థానంలో ఉన్న పిఎస్జికి, డూయే మరియు డెంబెలే అర్ధభాగం ముందు మరియు తర్వాత చేసిన గోల్స్ కారణంగా ఈ విజయం లభించింది. ఈ విజయంతో వారు అనూహ్యంగా లీగ్ అగ్రస్థానంలో ఉన్న లెన్స్ జట్టుకు ఒక పాయింట్ దూరంలోకి చేరుకున్నారు. cఈ రాత్రి ఉస్మాన్ ఆడిన ఆట (ఈ సీజన్లో) అతని అత్యుత్తమ ఆట అని నేను భావిస్తున్నాను, అతను తన అత్యుత్తమ ఫామ్లోకి తిరిగి వచ్చాడు,c అని గాయాలతో సతమతమైన తన స్టార్ అటాకర్ గురించి లూయిస్ ఎన్రిక్ అన్నారు. పిఎస్జి చివరిసారిగా తమ సొంత మైదానంలో కొత్తగా ప్రమోట్ అయిన జట్టు చేతిలో ఓడిపోయింది మే 2010లో, అప్పుడు వారు మాంట్పెల్లియర్ చేతిలో 3-1 తేడాతో ఓడిపోయారు.కానీ ఫిబ్రవరి 25, 1990 తర్వాత జరిగిన మొదటి అగ్రశ్రేణి పారిస్ డెర్బీలో ఆ పరంపర తెగిపోయే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ రోజు రేసింగ్ పారిస్ 1 జట్టు, వారు పంచుకునే పార్క్ డెస్ ప్రిన్సెస్ మైదానంలో పిఎస్జిని 2-1 తేడాతో ఓడించింది.ఆదివారం పార్క్ మైదానంలో ఆడిన ఇరు జట్ల స్టార్టింగ్ ఆటగాళ్లలో ఎవరూ ఆ మ్యాచ్ జరిగినప్పుడు పుట్టలేదు, మరియు రెండు క్లబ్లు దాదాపు 36 సంవత్సరాల క్రితం ఉన్న స్థితికి ఇప్పుడు చాలా దూరంలో ఉన్నాయి.2011 నుండి ఖతార్ మద్దతుతో ఉన్న పిఎస్జి, అప్పటి నుండి తమ 13 ఫ్రెంచ్ దేశీయ టైటిల్స్లో 12 గెలుచుకుంది, అలాగే గత సీజన్లో ఛాంపియన్స్ లీగ్ను కూడా గెలుచుకుంది.వారు ః సిటీ ఆఫ్ లైట్ఃలో అగ్రశ్రేణి జట్టు అయితే, పిఎఫ్సి యొక్క పటిష్టమైన ప్రదర్శన పారిస్లో రెండవ బలమైన జట్టుగా వారి స్థానాన్ని సుస్థిరం చేసింది. గత సీజన్లో ఎల్విఎంహెచ్ యజమానులైన ఆర్నాల్ట్ కుటుంబం వారిలో పెట్టుబడి పెట్టిన తర్వాత వారు వెంటనే లిగ్ 1కి ప్రమోషన్ పొందారు.ఆధిపత్యం చెలాయిస్తున్న పిఎస్జి, ఆట ప్రారంభంలో డూయే బాక్స్లోకి దూసుకెళ్లి ఒటావియో చేతిలో పడిపోయినప్పుడు తమకు పెనాల్టీ లభించిందని భావించింది, కానీ విఎఆర్ సమీక్షలో ప్రారంభ స్పర్శ బాక్స్ వెలుపల జరిగినట్లు తేలింది.కానీ 20 ఏళ్ల ఆ ఆటగాడు తదుపరిసారి పిఎఫ్సి ఏరియాలోకి దూసుకెళ్లినప్పుడు విఎఆర్పై ఆధారపడలేదు. 45వ నిమిషంలో ఫాబియన్ రూయిజ్ ఇచ్చిన పాస్కు అతను తన పరుగును సరిగ్గా సమయానికి అనుగుణంగా మలచుకుని, బంతిని కెవిన్ ట్రాప్ పక్క నుండి గోల్లోకి కొట్టాడు. రెండవ పీరియడ్ గందరగోళంగా ప్రారంభమైంది, బాక్స్లో ఇలియా జబర్నీ అలిమామి గోరీని ఓడించగా, 51 నిమిషాల్లో విల్లెం గెబ్బెల్స్ ప్రత్యర్థి జట్టుకు సమం చేశాడు.పారిటీ కేవలం రెండు నిమిషాలు మాత్రమే కొనసాగింది, అయితే, బ్యాలన్ డిఃఓర్ హోల్డర్ డెంబెలే కట్ చేసి ఎడమ పాదంతో చేసిన ప్రయత్నం నిస్సహాయ ట్రాప్ను దాటే మార్గంలో భారీ విక్షేపం చెందింది.మ్యాచ్లోని మిగిలిన రెండు సందర్భాలలో రాజా+ గోల్ కీపర్ లూకాస్ చెవాలియర్ను ఆటలోకి ఆహ్వానించారు, కానీ ప్రస్తుత ఛాంపియన్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఎన్కౌంటర్ను గెలవడానికి రాఖీజని ఆసన్నమైన దూరంలో ఉంచగలిగారు.cనేను మరిన్ని పారిసియన్ డెర్బీలు ఆడాలని ఆశిస్తున్నాను. లీగ్ 1లో పారిస్ ఖీజని కలిగి ఉండటం మాకు ఇష్టంc అని లూయిస్ ఎన్రిక్ జోడించారు.క్రమశిక్షణ లేని మార్సెయిల్ విరామ సమయంలో రెండు వైపులా ఆర్థర్ వెర్మీరెన్ మరియు బిలాల్ నాదిర్లకు రెడ్ కార్డులు రావడం, ఫాబియన్ సెంటోన్జ్ స్ట్రైక్ మరియు చివరిలో రెమీ కాబెల్లా పెనాల్టీ రావడంతో, మార్సెయిల్ నాంటెస్ చేతిలో 2-0 తేడాతో ఓటమి పాలైంది, రాబర్టో డి జెర్బీ జట్టు ఎనిమిది పాయింట్లు వెనుకబడి ఉంది.కీలకంగా, ఈ ఓటమి మూడవ స్థానంలో ఉన్న మార్సెయిల్కు చివరి ఆటోమేటిక్ ఛాంపియన్స్ లీగ్ అర్హత స్థానానికి ఛేజింగ్ ప్యాక్తో అంతరాన్ని తెరవడానికి ఒక అవకాశాన్ని కూడా కోల్పోయింది, ఎందుకంటే శనివారం రెన్నెస్తో నాల్గవ స్థానంలో ఉన్న లిల్లే 2-0 తేడాతో ఓడిపోయిన జట్టును వారు సద్వినియోగం చేసుకోలేకపోయారు.సీజన్లో వారి మూడవ విజయంతో, ఆక్సెర్రే తర్వాత రోజు బ్రెస్ట్లో 2-0 తేడాతో ఓడిపోయాడు, నాంటెస్ బహిష్కరణ జోన్ నుండి నిష్క్రమించింది.cఇది మాకు ప్రోత్సాహాన్ని ఇస్తుందిc అని నాంటెస్ కోచ్ అహ్మద్ కాంటారి అన్నారు. cమూడు పాయింట్లు సాధించడంలో సంతృప్తి ఉంది. మేము పాయింట్ల కోసం దెబ్బతీసేందుకు ప్రయత్నించినప్పుడుసాధించేఉండగా 12 గజాల దూరం నుండి దానిని సరిగ్గా చేశాడు.

# పిటిపిఎ నుంచి జొకోవిచ్ నిష్క్రమణ



నోవాక్ జొకోవిచ్ తాను సహ-స్థాపించిన ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ (పిటిపిఎ) నుండి అనూహ్యంగా నిష్క్రమించారు. ముఖ్యంగా, అతను ఆరు సంవత్సరాల క్రితం ఆటగాళ్లకు సహాయం చేసే సంస్థను స్థాపించాడు, కానీ ఇప్పుడు దానితో సంబంధాలను తెంచుకున్నాడు, ఇది ఒక ఆశ్చర్యకరమైన పరిణామం. దాని పాలన, పారదర్శకత మరియు అతని వాయిస్ మరియు ఇమేజ్ ఎలా నిర్వహించబడ్డాయనే దాని గురించి లోతైన ఆందోళనలను ఆటగాళ్ళు ఉదహరించారు. ఈ నిర్ణయం సంస్థకు ఒక ప్రధాన మలుపును చిత్రీకరిస్తుంది మరియు ఇది టెన్నిస్లో ఆటగాళ్ల ప్రాతినిధ్యం యొక్క భవిష్యత్తు గురించి ప్రశ్నలను లేవనెత్తుతుంది.సోషల్ మీడియాలో విడుదల చేసిన ఒక ప్రకటనలో, జొకోవిచ్ జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు."జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, నేను ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ నుండి పూర్తిగా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. పారదర్శకత, పాలన మరియు నా వాయిస్ మరియు ఇమేజ్ ప్రాతినిధ్యం వహించిన విధానం గురించి కొనసాగుతున్న ఆందోళనల తర్వాత ఈ నిర్ణయం వచ్చింది,c అని అతను తన ఃశః హ్యాండిల్లో రాశాడు. నా విలువలు మరియు విధానం ఇకపై సంస్థ యొక్క ప్రస్తుత దిశతో ఏకీభవించలేదని స్పష్టమైంది."24 సార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన ఈయన ఇప్పుడు క్రీడపై మరియు తన కుటుంబంపై కూడా దృష్టి సారిస్తానని అన్నారు.

పిటిపిఎ అంటే ఏమిటి?

ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ను జొకోవిచ్ మరియు తోటి ఆటగాడు వాసెక్ పోస్పిసిల్ 2019/20లో సహ-స్థాపించారు, ప్రొఫెషనల్ టెన్నిస్ నిర్వహణపై ఆటగాళ్లలో పెరుగుతున్న నిరాశతో. నుండి స్వతంత్రంగా సమిష్టి స్వరాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

సూర్య www.suryaa.com

# సినిమా

## మెగా రైడ్ లా మన శంకరవరప్రసాద్ గారు



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వర ప్రసాద్ గారుతో పండుగ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఉత్సాహాన్ని మరింత పెంచుతూ విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. ఇది అత్యంత క్రేజీ కాంబినేషన్‌లలో ఒకటిగా నిలిచింది. సినిమా ప్రమోషన్‌లు ఇప్పటికే అద్భుతంగా జరుగుతున్నాయి. ప్రతి గ్లింప్స్, పాటలు, పోస్టర్ అంచనాలను పెంచాయి. ఈరోజు, మేకర్స్ తిరుపతిలో సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఒకప్పుడు దేశ భద్రతా సంస్థల్లో కీలకంగా సేవలందించిన శంకర వర ప్రసాద్, శశిరేఖను ప్రేమించి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కి మారుతాడు. ఫ్యామిలీ మ్యాన్ గా ప్రశాంతంగా కనిపించినా, అతనిలోని వింటేజ్ ఫైర్, నేచురల్ ఇన్‌స్టింక్ట్ మాత్రం ఎక్కడా తగ్గదు. ఆనందంగా సాగుతున్న అతని జీవితంలో అకస్మాత్తుగా సమస్యలు వచ్చినప్పుడు, వాటిని శంకర వర ప్రసాద్ తనదైన స్టైల్‌లో ఎలా ఎదుర్కొన్నాడన్నదే కథ యొక్క ప్రధానాంశం. చాలా రోజుల తర్వాత మెగాస్టార్ చిరంజీవిని హిలేరియస్ రోల్‌లో చూడటం ప్రేక్షకులకు మెగా ట్రీట్‌గా నిలిచింది. ఆయన గ్రేస్, స్వాగ్, కామెడీ టైమింగ్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ.. అన్నీ కలిసి ఎందుకు ఆయన 'మెగా స్టార్' అని పించుకుంటారో మరోసారి గుర్తు చేస్తాయి. వెంకటేష్ పవర్‌ఫుల్ మాస్ ఎంట్రీ ప్రేక్షకులను ఎక్సయిట్మెంట్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసు కెళ్ళింది. ఈ ఇద్దరు స్టార్స్ మధ్య వచ్చే కెమిస్ట్రీ, సరదా పంచ్ డైలాగ్స్ అభిమానులకు విజువల్ ఫీస్ట్‌గా నిలుస్తాయి. అనిల్‌రావి పూడి మాట్లాడుతూ.. తిరు పతి అంటే నాకు చాలా సెంటిమెంటు. ప్రతి సినిమా రిలీజ్‌కి ఇక్కడికి వస్తాను. స్వామివారి ఆశీస్సులు తీసుకుంటాను. ఆయన దయవలన కెరీర్ చాలా హ్యాపీగా ఉంది. అలాంటి తిరుపతిలోనే ఈ ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి గారిని నేను ఎలా చూపించాలి అనుకుంటున్నానో, ఆయన నాకు ఎలా ఇష్టమో, ఆయనలో నాకు ఏం నచ్చుతాయి అనే ఆలోచనతో ఈ కథని రాసుకున్నాను. దానికి తగ్గ అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి. ఈ ట్రైలర్‌లో చూసింది జస్ట్ గ్లింప్స్ మాత్రమే. సినిమా చూసిన తర్వాత ఒక టైం మిషన్ ఎక్కి ఒక రౌండ్ వేసి వస్తారు. అది మాత్రం గ్యారెంటీ. చిరంజీవిగారు లీడర్ రాజు, ఆటో జానీ.. ఇలాంటి క్యారెక్టర్స్‌లో ఆయన మనకు విపరీతంగా నచ్చుతారు. నేను ఆ అలాంటి బేసిస్‌లోనే ఈ శంకర వరప్రసాద్ క్యారెక్టర్ రాసుకోవడం జరిగింది. చిరంజీవి గారిలో ఉన్న ఫన్ టైమింగ్ నేచురల్ ఎక్స్ప్రెషన్స్ ఈ సినిమాలో అద్భుతంగా ఎక్స్ ఫ్లోర్ చేశాం. నేను రాసిన దాని కంటే చిరంజీవిగారు దాన్ని వంద రెట్లు అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో ప్రజెంట్ చేశారు. ఆయన ఎంటర్టైన్మెంట్లో దిగితే ఎలా ఉంటుందో మీ అందరికి తెలుసు.మీసాల పిల్ల 100 మిలియన్స్ పైగా వ్యూస్ సాధించింది. ఇంకా అద్భుతంగా వెళుతుంది. అలాగే శశిరేఖ సాంగ్, వెంకటేష్‌తో చిత్రీకరించిన పాట అన్ని పాటలు కూడా మాస్‌కి యూత్‌కి ఫ్యామిలీకి అందరికి నచ్చుతున్నాయి. సంక్రాంతికి వస్తు న్నాం నా కెరీర్‌లో స్పెషల్ ఫిలిం. ఆ సినిమాని మీరందరూ థియేటర్స్‌లో అద్భుతంగా సెలబ్రేట్ చేశారు.

## పండుగ సినిమా 'నారీ నారీ నడుమ మురారి'

శర్వానంద్ హీరోగా త్వరలో రాబోతోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'. ఈ మూవీలో సంయుక్త, సాక్షి వైద్య లు హీరోయిన్లుగా నటించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన సంగతులివే..



**సంక్రాంతికి గట్టి పోటీ ఉంది కదా? ముందు నుంచే సంక్రాంతి సినిమాగానే రూపొందించారా?**

సంక్రాంతికి సరిపడే మూవీగానే 'నారీ నారీ నడుమ మురారి'ని రూపొందించాం. ఇదొక పండుగ మూవీ. సినిమాలకు సంక్రాంతి సీజన్ అనేది వర్కౌట్ అవుతుంది. మేం అనుకున్నట్టుగానే సినిమా వచ్చింది. సంక్రాంతి సీజన్‌లో నాలుగైదు సినిమాలు అనేవి కామన్. సంక్రాంతి సీజన్‌లో రిలీజైన అన్ని చిత్రాలు హిట్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**'నారీ నారీ నడుమ మురారి' ఎలా ఉండబోతోంది?**

ఆద్యంతం వినోదభరితంగా సాగే చిత్రమిది. థియేటర్లో కూర్చున్నంత సేపు ఆడియెన్స్‌ని నవ్విస్తాం. బాలయ్యగారితోనే మా టైటిల్‌ను ఓపెన్ చేయించాం. మేం పాటని పూర్తిగా వాడలేదు. కేవలం కొన్ని పదాలనే వాడుకున్నాం.

**రిలీజ్ గురించి, డిస్ట్రిబ్యూషన్ గురించి చెప్పండి?**

మా మూవీని నైజాం, వైజాగ్‌లో దిల్ రాజుగారు రిలీజ్ చేస్తున్నారు. ఈస్ట్‌లో సొంతంగా చేస్తున్నాం. వెస్ట్, కృష్ణా, గుంటూరులో రాజా, సీడెడ్‌లో శోభన్ రిలీజ్ చేస్తున్నారు. సంక్రాంతి సీజన్‌లో మా సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. ఎన్ని థియేటర్లు అన్నది ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ నిర్మాత కూడా చెప్పలేరు.

**'సామజవరగమన' టైంలోనే డైరెక్టర్‌తో ఈ మూవీని కమిట్ అయ్యారా?**

'సామజవరగమన' చేసే టైంలోనే రామ్ అబ్బరాజుతో కమిట్ అయ్యాం. రామ్ అబ్బరాజు నెక్స్ట్ మూవీ కోసం మైత్రి వద్దకు పంపించాను.

**ప్రస్తుతం మీరు ఎలాంటి చిత్రాల్ని నిర్మించాలని అనుకుంటున్నారు?**

మేం ఎక్కువగా మహేష్ బాబు గారితో సినిమాలు చేశాం. నేను ప్రస్తుతం చిన్న, పెద్ద చిత్రాలు చేస్తున్నాం. సాయి ధరమ్ తేజ్ గారి తోనూ ఓ ప్రాజెక్ట్ గురించి చర్చిస్తున్నాం. ప్రయోగాలు ఎందుకు?.. ఎంటర్టైన్మెంట్ జానర్‌లోనే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను.

**సంక్రాంతి బరిలోకి చివరగా మీరే వస్తున్నారు కదా?**

మేం సంక్రాంతికి వస్తాం అని రెండు నెలల క్రితమే ప్రకటించాం. కానీ చాలా మంది నమ్మలేదు. చాలా మంది ఫోన్స్ చేసి అడిగారు. కానీ మేం చెప్పినట్టుగానే సంక్రాంతికి వస్తున్నాం. ప్రమోషన్స్‌లో పోటీ అని కాదు.. మన కంటెంట్ బాగుంటే ఆడియెన్స్ ఆదరిస్తారు.

**సినిమాలో శర్వానంద్ కాకుండా శ్రీ విష్ణు పాత్ర ఎలా ఉండబోతోందో చెప్పండి?**

సినిమాలో ఓ మంచి పాత్ర పడింది. ఆ కారెక్టర్‌కి మాకు అందుబాటులో ఉండే హీరో శ్రీ విష్ణు కాబట్టి ఆయన్ను అడిగాం. ఆ పాత్ర వచ్చినప్పుడు థియేటర్లో అందరూ ఎంజాయ్ చేస్తారు. ఆ కారెక్టర్ ఆద్యంతం నవ్విస్తుంది. వారి కాంబినేషన్ సీన్స్ చాలా ఫన్నీగా ఉంటాయి. ఓ పెద్ద హీరో వచ్చి హడా విడి చేసినట్టుగా కాకుండా.. మనలోంచి ఓ సాధారణ మనిషి వచ్చి ఎంటర్టైన్ చేసినట్టుగా అనిపిస్తుంది.

**ఓటీటీ డీల్ గురించి చెప్పండి?**

'సామజవరగమన' సినిమా రిలీజ్‌కు ముందు ఏ డీల్స్ జరగలేదు. మీడియాకి వేసిన షో నుంచి పాజిటివ్ టాక్ బయటకు వెళ్లింది.

## అంగరంగ వైభవంగా భావ రస నాట్యోత్సవం – సీజన్ 1




మదాలస – స్పేస్ ఫర్ డివైన్ ఆర్ట్ ఆధ్వర్యంలో భావ రస నాట్యోత్సవం – సీజన్ 1 అంగరంగ వైభవంగా జరిగింది. జనవరి 4న, ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఫీనిక్స్ అరేనాలో కన్నులపండువగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత కళాకారులచే శాస్త్రీయ నృత్య రూపాలైన భరతనాట్యం, మోహినియాట్టం ప్రత్యేకంగా ప్రదర్శించబడినవి. ఈ కార్యక్రమంలో కేరళకు చెందిన విద్వాన్ మంజు వి. నాయర్ గారు భరతనాట్యం ప్రదర్శన చేయగా, బెంగళూరుకు చెందిన విద్వాన్ స్వప్న రాజేంద్రకుమార్ గారు మోహినియాట్టం ప్రదర్శన చేశారు. ఇక హైదరాబాద్ కు చెందిన విద్వాన్ సౌజన్య శ్రీనివాస్ గారు భరతనాట్య ప్రదర్శన చేశారు. ఈ ముగ్గురు ప్రఖ్యాత కళాకారులు తమ అసాధారణ నృత్య ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఫీనిక్స్ గ్రూప్ కి చెందిన ఎమెరిటస్ చైర్మన్ శ్రీ సురేష్ చుక్కపల్లి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊతుకాడు వెంకట సుబ్బయ్యర్ గారు ఘంభీరనట్టై రాగంలో స్వరపరిచిన శ్రీ విఘ్నరాజం భజే అనే గణేశ కృతితో సౌజన్య శ్రీనివాస్ గారు నృత్య ప్రదర్శనను గొప్పగా ఆరంభించారు. అనంతరం ఒక్కొక్కరిగా వేదికపై నర్తించి ఆ నటరాజే మురిసిపోయేలా చేశారు. శ్రీ త్రిశూర్ మోహన్ కుమార్ గారు సరమతి రాగంలో స్వరపరిచిన మోహినీయాట్టం వర్ణం శ్రీమతి స్వర్ణ రాజేంద్ర గారిచే ప్రదర్శించబడినది. రాగమాలిక రాగంలో శ్రీ ఆదిశంకరాచార్య స్వరపరిచిన అర్ధనారీశ్వర స్తోత్రంకు సౌజన్య శ్రీనివాస్ గారు భరతనాట్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. రాగమాలిక రాగంలో శివప్రసాద పంచకంకు శ్రీమతి మంజు నాయర్ గారు భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు.

## 'దిల్ దియా - ఏ నేక్డ్ ట్రూత్' టైటిల్ అండ్ ఫస్ట్ లుక్



వైవిధ్యమైన పాత్రలతో విలక్షణ నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న చైతన్యరావు మాదాడి కథానాయకుడిగా వెర్సటైల్ డైరెక్టర్ కె.క్రాంతి మాధవ్ దర్శకత్వంలో రూపొందుతోన్న రా అండ్ రూటెడ్ ఫిల్మ్ 'దిల్ దియా–ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. శ్రీయాస్ చిత్రాస్, ఎ పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేసి చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ సినిమా భావోద్వేగాలు, వ్యక్తిగత సంబంధాల మధ్య వచ్చే సంఘర్షణలను చూపించే ట్రెండింగ్ డ్రామాగా ఉండబోతుంది. కె. క్రాంతి మాధవ్‌కి 'దిల్ దియా ..ఏ నేక్డ్ ట్రూత్' ఆయన ఇప్పటివరకు చేసిన భావోద్వేగాత్మక సినిమాల ప్రయాణానికి కొనసాగింపులానే ఉంటుంది. ఆయన తన సినిమాల్లో ఎమోషన్స్‌లో డెప్త్‌తో పాటు బలమైన కథలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. ఆయన తెరకెక్కించిన ఓనమాలు, మళ్లీ మళ్లీ ఇది రాని రోజు, వరల్డ్ ఫేమస్ లవర్ వంటి సినిమాలను గమనిస్తే.. ప్రేమ, మనసుల్లోని భావాలు, అంతర్గత సంఘర్షణలు పాత్రల రూపంలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇప్పుడు మరోసారి క్రాంతి మాధవ్ వైవిధ్యమైన మూవీ 'దిల్ దియా ఏ నేక్డ్ ట్రూత్' సినిమాలో నేటి ట్రెండ్‌కు తగినట్లు ప్రేమ, మోహం, వైఫల్యం, వ్యక్తులు లేదా మనసుల మధ్య ఉండే సాన్నిహిత్యం, ఆత్మ గౌరవం వంటి ఎలిమెంట్స్‌పై ఫోకస్ చేస్తూ వంటి ఎమోషనల్ వరల్డ్‌తో ప్రేక్షకులను మెప్పించటానికి సన్నద్ధమవుతున్నారు. చైతన్యరావు మాదాడి, ఇరా, సఖి, జెస్సీ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంలో మణి చందన, ప్రమోదిని, వీర శంకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా నేచురల్‌గా ఉండాలనే ఆలోచనతో డైరెక్టర్ అండ్ టీమ్ నటీనటులను ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీని వల్ల సినిమాలో ఓవర్ డ్రామా లేకుండా నేచురాలిటీ కనిపిస్తుంది. ఎమోషన్స్ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతాయి.



## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్

మాస్ మహారాజా రవితేజ నుంచి వస్తోన్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిశోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీని సుధాకర్ చెరుకూరి ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం సినిమాపై మరింత హైప్ పెంచింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను జనవరి 7వ తేదీన గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. రవితేజ మార్క్ ఎనర్జీకి, కిశోర్ తిరుమల క్లాస్ టచ్ తోడైతే ఎలా ఉంటుందో ఈ సినిమా అలా ఉండబోతోందని ఇండస్ట్రీ టాక్. సంక్రాంతి బరిలో వస్తున్న ఈ చిత్రం పక్కా ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ రూపొందింది. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో విపరీతమైన క్యూరియాసిటీని పెంచింది. ముఖ్యంగా రవితేజ ఇద్దరు భామల (ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి) మధ్య నలిగిపోయే లవ్ ట్రయాంగిల్ సన్నివేశాలు నవ్వులు పూయించాయి. జనవరి 7న రాబోయే ట్రైలర్‌లో కథలోని అసలు ట్విస్టులేంటో, రవితేజ పండించే కామెడీ ఏ రేంజ్‌లో ఉండబోతోందో పూర్తి క్లారిటీ రానుంది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఈ సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్. ముఖ్యంగా వామ్మో వాయ్యో అనే సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. రవితేజ మేనరిజమ్స్, స్టెప్పులు ఈ పాటను ఇన్స్టంట్ హిట్‌గా మార్చేశాయి. ఎస్‌ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం భోగి పండుగ కానుకగా జనవరి 13న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమాలో సునీల్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ సినిమాకు మరింత గ్రాండ్‌నెస్‌ను జోడించాయి. ఇది కేవలం మాస్ సినిమా మాత్రమే కాదు, ప్రతి ఫ్యామిలీ ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్‌టైనర్ అని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## 'టైసన్ నాయుడు' బెల్లంకొండ సాయి శ్రీనివాస్



యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా సాగర్ కె చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు'. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తుపాకీని పట్టుకొని, శత్రువుల వైపు గురిపెట్టి నిల్చున్న ఈ పోస్టర్ అదిరిపోయింది. అతని ఇంటెన్సిటీ, మజల్డ్ ఫిజిక్, నెక్స్ట్ లెవల్ యాక్షన్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఈ పోస్టర్ కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ను మునుపెన్నడూ చూడని యాక్షన్ ప్యాక్ క్యారెక్టర్ లో ప్రెజెంట్ చేస్తున్నారు డైరెక్టర్ సాగర్ కె చంద్ర. టాప్ టెక్నీషియన్లు ఈ సినిమాకు పని చేస్తున్నారు. ముఖేష్ జ్ఞానేష్/అనిత్ డీవోపీ వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రానికి కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్‌లుగా వ్యవహరిస్తున్నారు. స్టన్ శివ, విజయ్, వెంకట్, రియల్ సతీష్ సినిమా యాక్షన్ కోరియోగ్రఫీ చేస్తున్నారు.

## త్రికాల నుంచి అనురాగ్ కులకర్ణి పాట



అర్జున్ రెడ్డి, యానిమల్ పాన్ ఇండియా హిట్స్ తో పాటు నేషనల్ అవార్డ్ అందుకున్న హర్షవర్ధన్ రామేశ్వర్ ... ఇప్పుడు మైథలాజికల్ జానర్ లో రూపొందుతున్న త్రికాల' సినిమా మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధిక శ్రీనివాస్ నిర్మిస్తున్న చిత్రం నుంచి తాజాగా యాలో ఈ గుబులే ఎలో పాటని రిలీజ్ చేశారు. ఈ పాటలో హర్షవర్ధన్ రామేశ్వర్ స్టైల్‌తో పాటు మెలడీకి ఉన్న డెప్త్ అద్భుతంగా బ్యాలెన్స్ చేశాడు. ఆయన మ్యూజిక్ ట్రీట్ ఈ పాటకి ప్రధాన బలం. ప్రతి బీట్‌లోనూ ఆయన ట్రేడ్‌మార్క్ ఇంటెన్సిటీ స్పష్టంగా వినిపిస్తూ, పాటకి ఒక ప్రత్యేక ఐడెంటిటీ ఇచ్చింది. ఇక అనురాగ్ కులకర్ణి వాయిస్ ఈ పాటకి ప్రాణం పోసింది అని చెప్పాలి. భావోద్వేగాల్ని సూటిగా హృదయానికి చేరేలా చెప్పగల ఆయన వాయిస్, పాటలోని లవ్ ఫీలింగ్‌ని మరింతగా ఎలివేట్ చేసింది. సాఫ్ట్ టచ్‌తో పాటు పవర్ ఉన్న వాయిస్ మాడ్యులేషన్‌తో అనురాగ్ మరోసారి తన వెర్సటిలిటీని నిరూపించాడు. రాకేందు మౌళి లిరిక్స్ క్యాచీగా వున్నాయి. మొత్తానికి 'యాలో ఈ గుబులే ఎలో' పాట హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ బ్రిలియన్స్‌కి, అనురాగ్ కులకర్ణి ఎమోషనల్ సింగింగ్‌కి పర్ఫెక్ట్ కాంబినేషన్‌గా నిలుస్తోంది. 'త్రికాల' సినిమా ఆల్బమ్‌పై అంచనాలను మరింత పెంచేలా ఈ పాట ప్రత్యేకంగా నిలిచింది.

## జెట్లీతో మార్నింగ్ షోనే ఫుల్ మీల్స్ పెడతాం

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా జెట్లీతో అలరించబోతున్నారు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మించిన ఈ చిత్రంతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా తెలుగులో పరిచయం కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్ పోస్టర్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈరోజు సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. సత్య వాయిస్‌లో వేమన శతకంతో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. అకస్మాత్తుగా



అల్లకల్లోలం ప్రయాణికులను భయాందోళనకు గురికావడం, తుపాకీ కాల్పులు, హైజాక్ గురించి సూచిస్తూ, సత్య పరిచయం కావడం ఆకట్టుకుంది. సత్య పాత్రను పూర్తిగా హ్యూమర్ టచ్‌తో డిజైన్ చేశారు. మేకోవర్ తో అతని స్క్రీన్ ప్రెజెన్స్ మరింత హైలైట్ అవుతూ, సత్య ట్రేడ్‌మార్క్ కామిక్ టైమింగ్ అదిరిపోయింది. సత్యవెన్నెల కిషోర్ మధ్య వచ్చే డైలాగ్స్ గ్లింప్స్‌కు మరింత చార్మ్‌ని యాడ్ చేశాయి. నివ్వు ఏ టైర్ హీరో అని అడిగినప్పుడు, "జనరల్ కంపార్ట్ మెంట్" అంటూ సత్య అన్సర్ ఇవ్వడం ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయ్యింది. ఈ గ్లింప్స్‌లో లీడ్ హీరోయిన్ రియా సింఘా, అజయ్, హర్షతో పాటు ఇతర ముఖ్య పాత్రలన్నింటినీ కూడా ఎఫెక్టివ్‌గా పరిచయం చేశారు. మత్తు వలదరా వెనుక ఉన్న మెయిన్ టీం ఈ సినిమా క్రియేటివ్ ఇంజిన్‌గా పని చేస్తున్నారు. మ్యూజిక్ కాల భైరవ, సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్ నార్ని శ్రీనివాస్‌తో కలిసి రితేష్ రానా మరోసారి యూనిక్ సినిమాటిక్ యూని వర్స్ క్రియేట్ చేశారు. ఈ గ్లింప్స్ రితేష్ రాణా స్టైల్‌కు సిగ్నేచర్‌గా నిలిచే హ్యూమర్‌తో పాటు హై-ఎనర్జీ యాక్షన్ మేళవించిన ఒక ఫన్-ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ ని ప్రామిస్ చేస్తోంది.

## మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చాలా ఎంటర్‌టైనింగ్ గా ఉంటుంది

త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ, అనీష్ కురువిల్లా ప్రధాన పాత్రల్లో చేస్తున్న హైలీ ఎంటర్టైనర్ మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్ మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. సిహెచ్.వి.ఎన్.ఎస్ బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అరవింద్ మండెం నిర్మించారు. అరుణ్ చిలువేరు, ప్రకాష్ చెరుకూరి సంగీతం సమకూర్చారు. ఈ సినిమా టీజర్ గ్రాండ్ గా లాంచ్ చేశారు. హీరో త్రిగుణ్ మాట్లాడుతూ.. ఈ వేడుకకి విచ్చేసిన అతిథులు అందరికీ నమస్కారం. గత కొన్ని రోజులుగా చిన్న సినిమాలన్నీ అద్భుతంగా ఆడుతున్నాయి .అందరికి ఒక హోప్ వచ్చింది. సినిమాలు చూడడం థియేటర్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. బాబ్జి గారికి థాంక్యూ తక్కువ టికెట్ ధరల్లో పెడితే ఆడియన్స్ అందరూ వచ్చి చూస్తారని భావిస్తున్నాను. మోడరన్ లైఫ్, పాత పద్ధతిలో ఉన్న వ్యవసాయాన్ని ఎలా కలపొచ్చు అనేది ఈ సినిమాల్లో చాలా ఇంట్రెస్టింగ్ గా చూపించారు. చాలా ముఖ్యమైన విషయాలు ఇందులో చెప్పాం. మనమందరం కూడా వ్యవసాయం నుంచే వచ్చాము. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే అన్ని తరాలు కూడా వ్యవసాయం నుంచే వచ్చాయి. వ్యవసాయం గురించి ఇంపార్టెంట్ విషయాలు మాట్లాడుతూనే సినిమా చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ.



త్వరలోనే రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తాం. తప్పకుండా ఈ సినిమాని మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. డైరెక్టర్ మధుదీప్ మాట్లాడుతూ... నేను ఈ ఇండస్ట్రీలో ఉండడానికి కారణం చంటి గారు. ఆయన లేకపోతే ఈ జర్నీ ఇంత స్మూత్ గా జరిగేది కాదు. ఈ వేడుకకు విచ్చేసిన అతిథులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. చినప్పుడు విన్న ఒక మాట నా మనసులో బలంగా ముద్రపడిపోయింది. వ్యవసాయ భూమి ఎందుకు అమ్ముకోవాల్సి వస్తుందంటే.. వ్యవసాయం చేసే విధానంలో మార్పు రావాలి.. ఈ ఆలోచనతో చేసిన కథ. ఇది చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పనిచేశారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ హత్తుకునేలా వుంటుంది. హీరో త్రిగుణ్ గారితో వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది మాది. 5 ఏళ్ల జర్నీ. మొదటి రోజు ఎలా ఉన్నామో ఇప్పుడు అలానే ఉన్నాము.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044